అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 16-08-2024
సంపుటి : 10 | సంచిక : 228 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

కుండపోత



351 ప్రాంతాల్లో వర్షపాతం
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో
పలుచోట్ల భారీ వర్షం
వచ్చే రెండ్రోజులు తేలికపాటి
నుంచి మోస్తరు వానలు

వివరాలు 15లో



గోల్కొండ కోటలో సీఎం రేవంత్‌రెడ్డి

అధిక వడ్డీలకు అప్పులు తేం
భారాలేయం

తక్కువ వడ్డీకే రుణాలకు ప్రపంచ బ్యాంకు సానుకూలం

రాష్ట్ర ప్రయోజనాల కోసం పొరుగు రాష్ట్రాలు, కేంద్రంతో సఖ్యత

స్వేచ్ఛను పునరుద్ధరిస్తాం..ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం
చెప్పుడు మాటల్ని యువత వినొద్దు..భవిష్యత్తును చెడగొట్టుకోవద్దు :
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తక్కువ వడ్డీకే రుణాలు పొందే విషయంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థకు పునర్జీవనం కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తేబోమనీ, రాష్ట్ర ప్రజలపై అధిక భారాలు మోపబోమని భరోసానిచ్చారు. రాష్ట్రంలో పదేండ్లుగా కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తొలి ప్రాధాన్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తమ ఏడో గ్యారంటీ అని మరోమారు నొక్కిచెప్పారు. ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నదనే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. సికింద్రాబాద్‌లోని సైనిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడ సైన్‌బుక్కులో సంతకం చేశారు. గోల్కొండ కోట నుంచి ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకున్నారు. నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాల్లో పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా ఎదగడానికి వేసిన బలమైన పునాదులు, ప్రాజెక్టుల నిర్మాణం వల్లనే మన దేశం నేడు మెరుగైన స్థితిలో ఉందని కొనియాడారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఆర్థిక విప్లవాన్ని తీసుకువచ్చి భారత దేశ ముఖచిత్రాన్నే మార్చేశారని ప్రశంసించారు.

సోనియమ్మ మాటిచ్చింది..నిలబెట్టుకున్నది..

ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ఇస్తామన్న హామీని సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని సీఎం చెప్పారు. మహాత్మా గాంధీ దృష్టిలో స్వాతంత్ర్యం అంటే రాజకీయ విమోచనమే కాదనీ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనం సాధించడమేనని గుర్తుచేశారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందినప్పుడే మనం సాధించిన స్వాతంత్ర్యానికి, మహనీయుల త్యాగాలకి అర్థం ఉంటుందనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో డిసెంబర్ 3,2023 నుంచి స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ప్రజలు పొందారని చెప్పారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా...3లో

దేశానికి లౌకిక పౌరస్మృతి
అవసరం

ఇప్పుడున్న మతతత్వ పౌరస్మృతి వివక్షను ప్రదర్శిస్తోంది

జమిలీ ఎన్నికలకు రాజకీయ సమాజం మద్దతివ్వాలి
అవినీతిపై యుద్ధం చేస్తున్నా
బంగ్లాదేశ్ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి
స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ
కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు



ఎర్రకోటపై ప్రధాని మోడీ

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు వంటి వివాదాస్పద అంశాలను ప్రస్తావించారు. చాలాసార్లు పౌరస్మృతి గురించి సుప్రీంకోర్టు ప్రస్తావించిందని చెప్పిన మోడీ ప్రస్తుతం ఉన్న సివిల్ కోడ్ మతపరమైనదని, అది వివక్ష ప్రదర్శిస్తోందని చెప్పారు. దేశంలో విస్తృత చర్చ జరగడం ద్వారా మతం ఆధారంగా మన సమాజాన్ని చీల్చే సివిల్‌కోడ్‌ను వ్యతిరేకించాలని మోడీ చెప్పుకొచ్చారు. అయితే యూసీసీని 21వ లా కమిషన్ వ్యతిరేకించిందన్న వాస్తవాన్ని విస్మరించారు. తరచూ ఎన్నికలు వస్తే దేశంలో స్తబ్దత ఏర్పడుతుందని అంటూ జమిలి ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల రక్షణపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని, మన దేశంలో ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న దాష్టీకాలను మాత్రం ప్రస్తావించలేదు. మోడీ తన ప్రసంగంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గతంలో ప్రజలు తమ అవసరాల కోసం పాలకుల ముందు సాగిలపడాల్సి వచ్చేదని గుర్తు చేశారు. రాచరికపు కబంధ హస్తాల నుండి రాజకీయాలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యమని చెప్పారు. అవినీతిపై నిజాయితీతో పోరాటం చేస్తానని ప్రకటించారు.

ప్రతిపక్షనేత రాహుల్‌కు 7లో..
అవమానం
ప్రొటోకాల్ ప్రకారం దక్కని చోటు
క్యాబినెట్‌మంత్రికి సమానమైన
ర్యాంక్ ఉన్నా బేఖాతర్





ఖమ్మం సభలో ముఖ్యమంత్రి అభివాదం

రాష్ట్రంలో బీజేపీకి 8 సీట్లిస్తే..
6లో.. బడ్జెట్‌లో మనకిచ్చింది గాడిద గుడ్డే :
వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



మత విభజనతో మళ్లీ చీకటి యుగం
అప్రమత్తంగా లేకుంటే అంధకారమే

ప్రకృతి విపత్తులపై కచ్చితమైన అంచనాకు బలమైన యంత్రాంగం అవసరం :కేరళ సీఎం విజయన్

తిరువనంతపురం : ప్రకృతి విపత్తులపై ఖచ్చితమైన అంచనాకు దేశంలో బలమైన యంత్రంగా అవసరమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. గురువారం ఇక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విజయన్ ప్రసంగిస్తూ ప్రకృత్తి విపత్తులను కచ్చితంగా అంచనా వేయడంలో దేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. శాస్త్రీయ పరిజ్ఞానం, ఆవిష్కరణల్లో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ మానవ జీవితాలు, ఆస్తులను రక్షించడంలో కీలకమైన ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా అంచనా వేయడానికి భారత్ కష్టపడుతుందని విజయన్ అన్నారు. 21వ శతాబ్దంలో కూడా ప్రకృతి విపత్తుల గురించి కచ్చితమైన హెచ్చరికలు అందించే పటిష్టమైన యంత్రాంగం దేశంలో లేదని పినరయి విజయన్ తెలిపారు. సాధారణ హెచ్చరికల కంటే కచ్చితమైన అంచనాలతో మాత్రమే విపత్తులను సమర్థవంతంగా నిరోధించవచ్చునని ప్రపంచ అనుభవం తెలిపిందని చెప్పారు. కొండచరియలు విరిపడ్డంతో వయనాడ్‌లో జరిగిన కనీవీని ఎరుగని విధ్వంసం నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే, మత విభజన అనే ఆయుధంతో దేశాన్ని మళ్లీ చీకటి యుగంలోకి దేశాన్ని నెట్టడానికి కొన్ని వర్గాలు ప్రయత్నం చేస్తున్నాయని విజయన్ విమర్శించారు. ఇలాంటి యత్నాలతో లౌకికవాదానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.'అక్షరాస్యత, విద్య, ఆరోగ్యం, తయారీ, పరిశ్రమలు వంటి రంగాల్లో రాణిస్తూ దేశం కొత్త యుగంలోకి మారుతున్న సమయంలోనూ కుల, మత విభజనతో దేశాన్ని తిరిగి చీకటి కాలంలోకి నెట్టడానికి వివిధ వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. వీటితో మన లౌకికవాదానికి ప్రమాదం, కాబట్టి జాగ్రత్తగా స్పందించాల్సిన అవసరం...15లో



గౌరవవందనం స్వీకరిస్తున్న కేరళ సీఎం పి.విజయన్

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ నయవంచన
రూ.లక్ష మాఫీకే రూ.17 వేల కోట్లు ఖర్చు

రూ.17,900 కోట్లతో రూ.2 లక్షల మాఫీ ఎలా సాధ్యం :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ దగా, నయవంచనకు పాల్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో రూ.లక్ష రుణమాఫీకే రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ రూ.17,900 కోట్లతోనే ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం రెట్టింపు అయినప్పుడు లబ్దిదారుల సంఖ్య పెరగాల్సిందిపోయి తగ్గడం కాంగ్రెస్ మోసపూరిత విధానానికి నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. ముమ్మాటికి రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపించారు. వరికి...15లో

గాజాలో 40వేలు దాటిన
మృతులు
లెక్కకు రాని మరణాలెన్నో



గాజా : గాజాలో గత పది మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య 40వేలు దాటిందని పాలస్తీనా ఆరోగ్య శాఖాధికారులు గురువారం వెల్లడించారు. గత 24గంటల్లో ఇజ్రాయిల్ మిలటరీ 40మంది పాలస్తీనియన్లను హతమార్చిందని, మరో 107మంది గాయపడ్డారని, దీనితో మృతుల సంఖ్య 40,005కి చేరిందని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్య 92,401కి చేరిందన్నారు. గతేడాది అక్టోబరు 7న మొదలైన ఈ మారణహోమంలో ఇంకా అనేకమంది బాధితులు శిధిలాల గుట్టల్లో చిక్కుకుపోయారని, అంబులెన్సులు, పౌర రక్షణ బలగాలు అక్కడకు వెళ్లే వీలు కూడా లేకుండా పోయిందని, అటువంటి మరణాల సంఖ్య లెక్కల్లోనే లేదని ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. గత ఐదున్నర మాసాల్లోనే మృతుల సంఖ్య 30వేల నుండి 40వేలకు పెరిగిందన్నారు. గత నెల రోజులుగా ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున ముమ్మర దాడులు కొనసాగిస్తోంది.

స్కిల్ యూనివర్సిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా
ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్...15లో

కోల్‌కతాలో నిరసనల హోరు
ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో
ఆగంతకుల విధ్వంసం
దేశవ్యాప్తంగా పలు నగరాల్లో
ప్రదర్శనలు 15లో

ప్రజాస్వామ్యమా..నీవెక్కడ?

స్వేచ్ఛ లేని సంబురాల వల్ల ప్రయోజనం ఏముంది?



గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారాన్ని తీవ్రంగా చేపడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజుకు ముందు ఇంటింటా జాతీయ పతాకాన్ని రెపరెపలాడించాలని ఆయన దేశ పౌరులను కోరుతున్నారు. స్వాతంత్రోద్యమం గురించి నేటి తరానికి సరిగా తెలవకపోవడంతో వారిలో జాతీయతాభావాన్ని కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రధాని చెబుతారు. స్వాతంత్రోద్యమం నుండి ఆవిర్భవించిన స్వేచ్ఛ, సోదరాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలకు జాతీయ పతాకం చిహ్నంగా నిలుస్తుంది.

న్యూఢిల్లీ : దేశభక్తి అనేది రాజ్యాంగ నైతికతలోనే ఇమిడి ఉంది. ఈ విలువలు లేనప్పుడు త్రివర్ణ పతాకానికి గుర్తింపే ఉండదు. వాటికి కట్టుబడకుండా జాతీయ పతాకంతో వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటే అవుతుంది. ఓ ఉద్దేశం కానీ, చట్టబద్ధత కానీ లేని రాజకీయ తమాషాగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రతీక మన త్రివర్ణ పతాకం .. పౌరులకు అవసరమైన స్వేచ్ఛ ఇవ్వాలన్న కృతనిశ్చయం లేకుండా ఆ పతాకంపై ప్రేమ కురిపించడంలో అర్థమేముంది? జాతీయ జెండా అనేది ప్రభుత్వ అధికారానికి చిహ్నం కాదు.అది ...15లో



ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే
దుష్ప్రచారంతో హిందూ సమాజంలో భయాన్ని నింపారు
దేశంలో మైనారిటీలపై దాడులు జరిగితే ఆందోళన లేదా?
మోడీ హయాంలో ముస్లింలపై దాష్టీకాలు పెరిగాయి :
ఎండగట్టిన హ్యూమన్ రైట్స్ వాచ్ 15లో

ఎంపాక్స్ పంజా

అంతర్జాతీయ ఆరోగ్య ముప్పుగా ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

జెనీవా : ఎంపాక్స్‌ను ప్రజారోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి (పీహెచ్ఈఐసీ)గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) బుధవారం ప్రకటించింది. ఈ కేసులు ఎక్కువగా వున్న ఆఫ్రికా నుంచి ఇతర దేశాలకు ఈ వ్యాధి విస్తరించే అవకాశం వుందని హెచ్చరించింది. గతేడాది కన్నా ఈ ఏడాది ఎంపాక్స్ కేసులు ఎక్కువయ్యాయని, ఇప్పటికే 14వేలకు పైగా కేసులు నమోదు కాగా, 524మంది మరణించారని డబ్ల్యూహెచ్ఓ డేటా తెలిపింది.

త్వరలోనే హైకోర్టు నూతన భవనాల నిర్మాణం

- సీజే వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేలులో కొత్త హైకోర్టు భవనాలను త్వరలోనే ప్రారంభిస్తామని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే చెప్పారు. హైకోర్టులో 78వ స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణ సందర్భంగా గురువారం ఆయన జాతీయ జెండాను ఎగురేశారు. లాయర్లపై దాడుల కట్టడికి ప్రత్యేక చట్టం కావాలని బార్ కౌన్సిల్ కోరిన మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసినట్టు చెప్పారు. నాలుగేండ్లలో నాలుగు లోక్ అదాలత్‌ల్లో 73,786 కేసులు పరిష్కరమయ్యాయనీ, రూ.4.94 కోట్లు బాధితులకు చేరిందని తెలిపారు. ఏడాదిలో 9,810 పెండింగు కేసులు పరిష్కరించామమన్నారు. కోర్ట్ రికార్డుల డిజిటలైజేషన్ చర్యలు హనుమకొండ, నల్గొండ కోర్టుల్లో చేపట్టామన్నారు. ఎలక్ట్రానిక్ తెలంగాణ హైకోర్టు రిపోర్ట్స్(ఈ-టీహెచ్‌సీఆర్), డిజిటల్ తెలంగాణ హైకోర్టు రిపోర్ట్స్(డిజి టీహెచ్‌సీఆర్) పోర్టళ్లను ఆయన ప్రారంభించారు. .ఇందులో తీర్పులు తెలుగు, ఇంగ్లిషులో ఉంటాయన్నారు. డిజిటలైజేషన్‌కు కూడా చర్యలు తీసుకుంటున్నామనీ, రెండు హైకోర్టు డివిజన్‌బెంచ్‌లు పేపర్లు లేకుండా రోజు వారీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ చైర్మెన్ ఏ. రవీందర్‌రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ.నరసింహారెడ్డి, అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, కోర్టు సిబ్బంది, లాయర్లు పాల్గొన్నారు.

గోల్నాకలో పెయింట్ కంపెనీలో అగ్నిప్రమాదం

- మహిళకు గాయాలు



నవతెలంగాణ-అంబర్‌పేట

కలర్స్ తయారు చేసే ఓ కంపెనీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఓ మహిళకు గాయాలయ్యాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయారు. ఈ ఘటన హైదరాబాద్ అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి. అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక వడ్డెరబస్తీ సమీపంలోని శ్రీకృష్ణ పెయింట్స్ కంపెనీలో గురువారం ఉదయం 11.30 సమయంలో వేడి చేసిన డాంబరుతో టర్పెంటైన్ ఆయిల్ కలుపుతుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో అక్కడ పనిచేస్తున్న అన్నపూర్ణ కాలనీకి చెందిన పి.లత గాయాలయ్యాయి. అప్రమత్తమైన కంపెనీ సిబ్బంది పోలీసులకు, ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడి చేరుకున్న పోలీసులు మహిళను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు.

విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, డీసీ మారుతీ దివాకర్, స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా, కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నెంబర్1రాష్ట్రంగా ఏపీ

- స్వాతంత్ర్య వేడుకల్లో ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక దీక్షలా రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం రాష్ట్రంలో ఘనంగా జరిగింది. విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖులకు, ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ పదాతిదళాల గౌరవవందన స్వీకరణ కార్యక్రమం అయ్యాక ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

మందకృష్ణ పోరు... చంద్రబాబు నాంది...వైఎస్ఆర్ తీర్మానం

ఎస్సీ వర్గీకరణపై గజ్జలకాంతం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల పోరాటం...చంద్రబాబు నాంది పలికారనీ, వైఎస్ హయాంలోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేశారని కాంగ్రెస్ నేత గజ్జలకాంతం గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానం చేసినప్పటికీ, ఆపార్టీకి చిత్త శుద్ధి లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరగాలనే లక్ష్యంతోనే పోరాటం చేశామనీ, ఆ పోరాటంలో అనేక మంది యువకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణను సాధించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి న్యాయవాదిని పెట్టారని చెప్పారు. మోడీ, అమిత్ షాతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందంటూ మందకష్ణ అనడాన్ని ఆయన ఖండించారు. 2014 నుంచి 2024 వరకు ఎస్సీ వర్గీకరణపై మోడీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి మంత్రులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నల్లగొండలోని పరేడ్‌గ్రౌండ్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



భువనగిరిలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



ఖమ్మం పరేడ్ గ్రౌండ్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంత్రి పొన్నం ప్రభాకర్



సంగారెడ్డి పోలీస్ మైదానంలో మంత్రి దామోదర్ రాజనర్సింహాలు



మహబూబ్ నగర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి



హన్మకొండ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి కొండా సురేఖ



ములుగు జిల్లా కేంద్రం తంగేడు మైదానంలో మంత్రి సీతక్క



కరీంనగర్ జిల్లా కేంద్రం పోలీసు కవాతు మైదానంలో మంత్రి శ్రీధర్‌బాబు



మానేర్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

మత్స్యకారుల సంబరాలు

నవతెలంగాణ-వేములవాడ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మత్స్యకారులు వినూత్నంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి గ్రామ మత్స్య కారులు సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి (మిడ్ మానేర్) జలాశయంలో పాత అనుపురం గ్రామం వద్ద నీటిలో జెండాను ఎగురవేశారు. అక్కడే జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆ వీడియోను సోషల్ మీడియా లో పోస్ట్ చేయగా.. వైరల్ అవుతోంది.





బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



అరణ్య భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్

పంద్రాగస్టు వేడుకల్లో నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్

గద్దెమీదున్నది స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం లేని పార్టీ

అది దేశభక్తి గురించి చెప్పటం విడ్డూరం

- నాటి స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం : బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి
- జాతీయ పతాకాన్ని ఎగరేసిన సీజీఎం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ స్వాతంత్ర్యోద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ ఇప్పుడు మూడోసారి గద్దెనెక్కి కూర్చున్నదని నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ వ్యాఖ్యానించారు. అలాంటి పార్టీ దేశభక్తి గురించి చెప్పటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సీజీఎం పి.ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుధాభాస్కర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యోద్యమ కాలంలో బ్రిటీష్ దొరలకు సాగిలబడిన ఆర్‌ఎస్‌ఎస్ వారసులు ఇప్పుడు... 'హర్ ఘర్ తిరంగా జెండా...' అంటూ దేశ ప్రజలకు పిలుపునిస్తున్నారని విమర్శించారు. చరిత్రను వక్రీకరించటం వారికే చెల్లుతుందని దుయ్యబట్టారు. జాతీయ జెండా అయిన త్రివర్ణ పతాకాన్ని సైతం మార్చాలన్న ఆలోచన కూడా వారికుందని అన్నారు. ఇలాంటి అంశాలన్నింటినీ మేధావులు, అభ్యుదయవాదులు నిశితంగా పరిశీలించాలని కోరారు. తద్వారా ప్రజల దైనిందిన జీవిత సమస్యలనుంచి దృష్టిమరల్చే పాలకుల ఎత్తుగడలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఆనందాచారి మాట్లాడుతూ... ప్రజలను రకరకాల భ్రమలకు గురి చేసి, అనేక మాయోపాయాలతో బీజేపీ మూడోసారి అధికారం లోకి వచ్చిందని చెప్పారు. అయితే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు దాన్ని తిరస్కరించారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతున్న ప్రస్తుత తరుణంలో నాటి స్వాతంత్ర్య స్ఫూర్తితో వాటిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నవతెలంగాణ మేనేజర్లు, బోర్డు సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిఖార్సైన ప్రజల పత్రిక

'నవతెలంగాణ'ను సందర్శించిన సీఎం సీపీఆర్వో అయోధ్యరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య ప్రజాసంబంధాల అధికారి (సీపీఆర్వో) బోరెడ్డి అయోధ్యరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు, జర్నలిస్టులు 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ, రాజకీయ, సమాకాలీన అంశాలపై చర్చించారు. పత్రికారంగంలో వస్తున్న మార్పులను అందరితో పరస్పరం పంచుకున్నారు. నవతెలంగాణ నిఖార్సయిన ప్రజల పత్రిక అని వ్యాఖ్యానించారు. అయోధ్యరెడ్డి ప్రభుత్వ ప్రాధమ్యాలను వివరించారు. రుణమాఫీతోపాటు ఇతర సర్కారు పథకాలు, సీఎం రేవంత్‌రెడ్డి విజన్‌పై కీలకంగా మాట్లాడారు. ప్రభుత్వ గ్యారంటీలు అన్నీ దశలవారీగా అమలవుతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యాలయంలోని అన్ని సెక్షన్లను కలియతిరిగారు. ఇందులో పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ పి. ప్రభాకర్, ఫీచర్స్ ఎడిటర్ కె.ఆనందాచారి, జనరల్ మేనేజర్లు ఎం. వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు జి.వేణు మాధవరావు, కెఎన్ హరి, బి.బసవపున్నయ్య ఎస్‌కె సలీమ, మోహనకృష్ణ, బ్యూరో చీఫ్ బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. అయోధ్యరెడ్డిని శాలువా, బొకేతో వారు సన్మానించారు.

బీజేపీ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- మఖ్దూంభవన్‌లో జాతీయ జెండావిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. దాన్ని రూపుమాపేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను సమీక్షిస్తామంటూ ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నారని గుర్తు చేశారు. దాని ద్వారా న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్‌లో ప్రభుత్వ జోక్యం ఉండేలా మార్పులు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఫలితంగా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రమాదం వస్తే ఏమౌతుందనే విషయాన్ని పొరుగున బంగ్లాదేశ్‌ను చూశామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాలను లెక్క చేయకుండా ఏక పక్షంగా పరిపాలన జరిగిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర లేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదనీ, అనేక మంది పోరాటయోధులను కోల్పోయిందని వివరించారు.

ప్రజల బతుకులు మారడం లేదు : చాడ

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల బతుకులు మారడం లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఆ ఫలాలు ప్రజలకు అందలేదన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపడుతున్న పాలకులు రాజ్యాంగ విలువలను పాతరేస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయనీ, ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని, రాజద్రోహం కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను, సమైక్యతను, రాజ్యాంగాన్ని, కులాలు, మతాలకు అతీతంగా ఉన్న లౌకిక వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, పశ్య పద్మ, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, కలకొండ కాంతయ్య, పల్లె నరసింహ, కె శ్రీనివాస్, కన్నం లక్ష్మీనారాయణ, ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీలకు అప్పులు తేం.. భారాలేయం



(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించుకున్నామనీ, రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చుకున్నామని తెలిపారు.

ఆర్థిక అవరోధాలున్నా 'అభయహస్తం' మాట తప్పం

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చేనాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమైందని సీఎం చెప్పారు. పదేండ్లలో రాష్ట్ర అప్పు రూ.75,577 కోట్ల నుంచి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరిందనీ, దీనిపై అసెంబ్లీలో శ్వేతపత్రం కూడా విడుదల చేశామని సీఎం గుర్తుచేశారు. రాష్ట్ర అప్పులను రీ స్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నామని చెప్పారు. ఆర్థిక అవరోధాలున్నా అభయహస్తం హామీలన్నింటినీ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే ఆరింటిలో రెండు గ్యారెంటీలను ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.2,619 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో మరో 163 చికిత్సలను చేర్చామని చెప్పారు. వైద్యచికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని గుర్తుచేశారు. అవయవ మార్పిడి సహా ఆధునిక చికిత్సలను దాని పరిధిలోకి తీసుకొచ్చామని చెప్పారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వాస్పత్రులను ఆధునీకరించి, విస్తృత వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. త్వరలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు గల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీ చేసే విధానాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు రూ.500కే సబ్సిడీ కింద 85 లక్షల 17 వేల 407 సిలిండర్లకు గాను 242 కోట్ల రూపాయలు చెల్లించి లబ్దిదారులకు మేలు చేశామని చెప్పారు. అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లులు తగ్గించామనీ, ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని వివరించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4,50,000 ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మరోమారు చెప్పారు.

అన్నదాతలను రుణ విముక్తులను చేస్తాం.. త్వరలోనే రైతు భరోసా ప్రారంభిస్తాం

తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికే తొలి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం మరోమారు స్పష్టం చేశారు. అందులో భాగంగానే బడ్జెట్‌లో రూ.72,659 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. వానాకాలం పటలకు 11.85 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేశామనీ, మరో 10.65 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు రంధ్రాన్వేషణ చేయడాన్ని తప్పుబట్టారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా ఇబ్బందులొచ్చి మాఫీ కాని రైతులకు న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రూ.31 వేల కోట్లు వెచ్చించి అన్నదాతలకు రుణ విముక్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన రైతులకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అయితే, గత ప్రభుత్వం అనర్హులకు, సాగులో లేని భూమి యజమానులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కూడా లబ్ధి చేసిందని విమర్శించారు. రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలను తమ ప్రభుత్వం రూపొందిస్తోందనీ, త్వరలో ఆ పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ.500 రూపాయల బోనస్ ఇస్తున్నామనీ, 33 రకాల వరిధాన్యాలను గుర్తించామని తెలిపారు. ఫసల్‌బీమా యోజన పథకంలో చేరుతామన్నారు.

ధరణి సమస్యలకు పరిష్కారం...

రైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందని సీఎం చెప్పారు. దానివల్ల రైతులకు ఎంతో నష్టం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త సమగ్ర చట్టం తీసుకు రావాలని భావిస్తున్నామని చెప్పారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

సమాజాన్ని పట్టిపీడిస్తున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారి పట్ల సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాట వినపడకూడదని, కనపడకూడదని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామనీ, డ్రగ్స్ నియంత్రణ, నివారణకు జీరో టాలరెన్స్ పద్ధతిని అనుసరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ మాదక ద్రవ్య నిరోధక సంస్థ (టీ-న్యాబ్)ను బలోపేతం చేశామన్నారు. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సత్వర సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా 1930 నెంబర్‌తో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామన్నారు. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్‌లో చేయాలని సంకల్పించి ముందుకెళ్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామనీ, 65 ప్రభుత్వ ఐటీఐలను టాటా సంస్థ సహకారంతో నైపుణ్య కేంద్రాలుగా మారుస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని మరోమారు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక మార్పు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ యూనివర్సిటీకి మహీంద్రా గ్రూప్ అధినేత ఆనంద్ మహీంద్రాను చైర్మెన్‌గా నియమించామని తెలిపారు.

జీవితాలను బలి చేసుకోవద్దు..పెద్దన్నలా అండగా ఉంటా..

చెప్పుడు మాటలు విని జీవితాలను బలి చేసుకోవద్దనీ, భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని తెలంగాణ యువతకు సీఎం హితబోధ చేశారు. ఇప్పటికే పదేండ్లుగా ఎంతో విలువైన సమయాన్ని నష్టపోయిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ నియామక వయోపరిమితిని కూడా 44 ఏండ్ల నుంచి 46 ఏండ్లకు పెంచామని చెప్పారు. రాష్ట్రంలోని యువతకు పెద్దన్నగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 30 వేలమందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి గ్రూప్-1 నిర్వహించామనీ, గ్రూప్స్ నియామకాలకు సంబంధించిన చిక్కుముళ్లను పరిష్కరించామని వివరించారు. డీఎస్సీని విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేశామన్నారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన తెలంగాణ యువతకు లక్ష రూపాయల వంతున ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించామని ప్రకటించారు.

ఇందిరా జీవిత బీమా పథకం అమలు

ఇందిరా జీవిత బీమా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది మహిళా సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తున్నామనీ, స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు 10 లక్షల ప్రమాద జీవిత బీమా వర్తింపజేస్తున్నామని సీఎం వివరించారు. వారిని వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇందిరా మహిళా శక్తి పథకానికి రూపకల్పన చేశామన్నారు. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం ద్వారా మహిళలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రుణబీమా పథకం కింద సభ్యురాలు ఎవరైనా మరణించినప్పుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్ఠంగా రెండు లక్షల రూపాయల వరకు మాఫీచేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

విభజన సమస్యలు పరిష్కారం దిశగా..

రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆస్తుల విభజనకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు గత దశాబ్దకాలంగా ఏవిధమైన ప్రయత్నాలూ జరగక పోవడం పట్ల సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా లెక్కలు కూడా తేలాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమనీ, ఈ నేపథ్యంలోనే ఇరుగుపొరుగు రాష్ట్రాలతో, కేంద్రంతో స్నేహపూర్వకంగా, సఖ్యతతో ఉంటామని చెప్పారు. ఏపీ సీఎం జరిపిన చర్చలు త్వరలో సానుకూల ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణ

తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా, తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటేందుకు కృషి చేస్తున్నామని సీఎం చెప్పారు. అమెరికా పర్యటనలో తాను, శ్రీధర్‌బాబు అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యామనీ, తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించామని తెలిపారు. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశామన్నారు. బేగరి కంచె వద్ద శంకుస్థాపన చేసుకున్న ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ, తదితర ఆలోచనలను వారితో పంచుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.40 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో 19 అగ్రశ్రేణి కంపెనీలతో రూ.31,532 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని వివరించారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు భవిష్యత్‌లో తెలంగాణ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ విస్తరించిన పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించామనీ, దాని పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులు కబ్జాలకు గురికాకుండా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పని చేస్తుందని వివరించారు. సర్కారు ఆస్తుల పరిరక్షణతోపాటు విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సేవలను కూడా అందించే బాధ్యత హైడ్రాపై పెట్టామన్నారు.

సంపాదకీయం

వెనెజులా ప్రభుత్వ కూల్చివేత కుట్ర!



గత నెలలో జరిగిన వెనెజులా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నికల నిపుణుల పేరుతో ఇచ్చిన నివేదికను మదురో సర్కార్ తిరస్కరించింది. అమెరికా కనుసన్నల్లో తమ ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చేసిన కుట్రగా విదేశాంగశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. తమ ఎన్నికల కమిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినట్లు విమర్శించింది. ఐరాస బృందం పర్యటన సమయంలో నివేదిక ఎలా తయారు చేయాలి, దానిలో ఏం రాయాలో కూడా అమెరికా అధికారులతో నిరంతరం సంప్రదించినట్లు స్పష్టం చేసింది. మదురో మీద పోటీ చేసి గెలిచినట్లు ప్రకటించుకున్న ఎడ్మండ్ గోన్‌సాలెజ్‌ను దేశ అధ్యక్షుడిగా గుర్తించినట్లు అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఉన్నాయి. అమెరికా ఆదీనంలో నడిచే దేశాలు అది పాడిన పాటనే పాడుతున్నాయి.పాడిందే పాడరా అన్నట్టుగా వెనెజులాలో మానవ హక్కులు లేవన్నది వాటిలో ఒకటి.ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ ముందు హాజరై తమ ప్రకటనలను నమోదు చేయ టంతో పాటు తమ దగ్గర ఉన్న రికార్డుల్ని అందజేశారు.కేవలం ఒక్క గోన్‌సాలెజ్ మాత్రమే సుప్రీంకోర్టు ఆదేశా లను ఖాతరు చేయ కుండా తన ఆరోపణ లను రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలను సమర్పించటంలో విఫలమయ్యాడు.

దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా, ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం, తరువాత ఫలితాలు భిన్నంగా రావడంతో అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.

మంగళవారం నాడు ప్రారంభమైన వెనెజులా పార్లమెంటు సమావేశాల్లో ఫాసిస్టు వ్యతిరేక జాతీయ కమిషన్ ఏర్పాటుతో పాటు సైబర్ ఫాసిజం గురించి కూడా చర్చించనుంది. సామాజిక సంస్థల నెట్‌వర్క్ పేరుతో ఉన్నవారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కుట్రలు పన్నుతున్నారు. వీటి నియంత్రణ గురించి కూడా పార్లమెంటు చట్టాలను రూపొందించేందుకు తలపెట్టింది. ఈ నెలాఖరులో ప్రభుత్వ కూల్చివేత కుట్రలో భాగంగా హింసాత్మక ఘటనలను సృష్టిం చేందుకు విదేశీ సంస్థలతో కలసి దేశం లోని మిత వాద శక్తులు కుట్ర పన్నినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆ కుట్రలో భాగస్వాములైన వారిని పట్టుకునేందుకు దేశమంతటా గాలింపు చర్యలను చేపట్టింది. స్వచ్ఛంద సంస్థల ముసుగులో ఉన్నవారిని అదుపు చేసేందుకు కూడా పార్లమెంటులో చట్టసవరణకు సిద్ధమైంది. దేశంలో తలెత్తిన పరిస్థితి కారణంగా గతంలో పార్లమెంటు సమావేశాలకు ప్రకటించిన విరామాన్ని కూడా రద్దు చేసి అనేక చట్టాలను ఆమోదించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రకటించగా, ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లు పోటీ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అను గుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం, తరువాత ఫలితాలు భిన్నంగా రావడంతో అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో మీడియా సంస్థలు వామపక్షాలను వ్యతిరేకించే కార్పొరేట్, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.

జనం ఎక్కడికక్కడ జాగరూకులై ప్రభుత్వ వ్యతిరేకులు పన్నుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని మదురో కోరాడు. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు ఒక సాధనంగా ఉన్న 'ఎక్స్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, వాట్సాప్ సేవల నుంచి వైదొల గాలని దేశ పౌరులను కోరాడు. సైబర్ ఫాసిస్టు శక్తులు జూలై 28 నుంచి కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు 25 సంస్థల కార్యకలాపాలను దెబ్బతీసే దాడులు జరిపాయని, అనేక సేవలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వం ప్రకటించింది.

అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షల కారణంగా ఎగుమతి చేసేందుకు పెద్ద మొత్తంలో చమురు నిల్వలు ఉన్నప్పటికీ వెనెజులా వాటిని విక్రయించలేకపోతున్నది. దీంతో ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులను ఆదుకొనేందుకు సంక్షేమ చర్యలతో ముందుకు పోతున్నది. అన్ని విధాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే అభిప్రాయాన్ని జనంలో కలిగించేందుకు అమెరికా చేస్తున్న కుట్రలను మదురో ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నాడు. ఇప్పుడు కూడా అన్ని అవాంతరాలను ఎదుర్కొంటారని భావిస్తున్నారు.

పెట్టుబడులు

ఇద్దరు మిత్రులు ఒక వ్యాపారాన్ని ప్రారంభిద్దామనుకున్నారు. అయితే అందులో ఒకరు ధనవంతుడు, కాగా ఇంకో మిత్రుడు పెద్దగా లేనివాడు. అయితే తెలివిమంతుడు. అందుకే 'నీ డబ్బే నువ్వు పెట్టుబడిగా పెట్టు, నా తెలివి, నా శ్రమ నేను పెట్టుబడిగా పెడతాను మన వ్యాపారానికి' అనడంతో ఇద్దరూ వ్యాపారం మొదలు పెట్టారు. కొన్ని సంవత్సరాలు గడిచేసరికి వ్యాపారం బాగా జరిగి ఇద్దరూ బాగా సంపాదించారు. అయినా కలిసే వ్యాపారం చేస్తున్నారు. మీరు పెట్టింది డబ్బు, శ్రమ కాదు, మీ స్నేహమే మిమ్మల్ని ఉన్నతంగా చేసిందని దగ్గరి మిత్రులు అన్నారు. ఇంతవరకూ కథ బాగుంది కాని ఇద్దరి మధ్య అంటే డబ్బు విషయంలో ఆ తేడా ఎందుకు అన్న ప్రశ్న మీకొచ్చిందా?

మా పేరు చెబితే చాలు ఇబ్బడిముబ్బడిగా



పెట్టుబడులు వస్తాయి. ఈసారి వర్షాలు ఎలా కురిశాయో, అలాగే పెట్టుబడుల వరద మేమొస్తే. పెట్టుబడులకు మరోపేరు మేమే, ఇలాంటి డైలాగులు ఈమధ్య సామాన్యమైపోయాయి అన్ని రాష్ట్రాల్లో. 'ఇంతకుముందున్నవారి వల్ల అభివృద్ధి కుంటుబడింది..మేమొచ్చాక పరుగులే పరుగులు' అంటున్నారు. 'నేను పరుగులు తీయడమే కాదు అందరినీ పరుగులు పెట్టిస్తా' అనేవాళ్లూ ఉన్నారు.

సురుకు

అంతగా పరుగులు పెట్టే పనైతే ప్యారిస్ ఒలింపిక్స్‌కన్నా పోయిఉండొచ్చు కదా అన్నామనుకొండి అక్కడి పోటీల్లో "రాజకీయ క్రీడ" లేదుగా అనొచ్చు. అందుకే ఆ ఒలంపిక్ క్రీడల నిర్వాహకులకు తెలుసు ఏయే క్రీడలు ఉండాలో. మూడు వారాలకు ఇంచుమించుగా ఉండే ఆ సంబరాలు మీ రాజకీయ క్రీడలు పెడితే సంవత్సరమన్నా జరపాల్సి ఉంటుంది అనొచ్చు.

అసలు పెట్టుబడులెందుకు వస్తాయి అన్న ప్రశ్న వేసుకునే ముందు మనదగ్గర లేని ఆ పెట్టుబడి సొమ్ము కొందరిదగ్గర మాత్రమే ఎందుకుంది? అన్న ప్రశ్న వస్తే ఇక లోకం సగం అర్థమైనట్లే. మార్క్స్ మహనీయుడు రాసిన దాస్ క్యాపిటల్ పుస్తకం కాని, అందులోని విషయాలను తెలిపే ఇంకొన్ని పుస్తకాలు కాని చదివితే ఆ పెట్టుబడిలో అందరి శ్రమ ఉందని, కాని అది కొందరి దగ్గర మాత్రమే నిలువ ఉంటుందని, ప్రపంచమంతా దాని చుట్టే తిరుగుతుందని తెలుస్తుంది. ఫలానా సందర్భంలో వెనక్కు పోయిన కంపెనీల యజమానులు మళ్లీ మనవైపే చూస్తున్నారు. వాళ్లకు ఏమేం కావాలో అన్నీ కల్పిస్తాం, ఎన్నో ఉద్యోగాలు తెప్పిస్తాం ఈ రాష్ట్రాన్ని సు"భిక్షం" చేస్తాం చూసుకొండి అనే డైలాగులూ వింటున్నాము. ఈ కాలం పెట్టుబడులు కావాలంటే మొదట మనం పెట్టుబడి పెట్టాలి. ఎందరినో కలవాలి, దేశాలు తిరగాలి, పెద్దోళ్లతో అంటే డబ్బున్నోళ్లతో మీటింగులు జరపాలి, వాళ్లతో ఫొటోలు దిగాలి. ఎందుకంటే ఒకవేళ అవి రాకున్నా ప్రయత్నం చేశామని తరువాత చెప్పుకోవచ్చన్నమాట.


యుద్ధాలు జరగడం కొత్తేమీ కాదు. ఆ యుద్ధ సామగ్రి తయారు చేసే దేశాల పెట్టుబడి ఎప్పటికప్పుడు గుడ్లుపెట్టాలి కదా. అందుకే ప్రపంచంలో ఏదో ఒక మూల యుద్ధాలు జరుగుతూనే ఉండాలి వారికి. అలాగే జరుగుతున్నాయి కూడా. ఇప్పుడు ప్రపంచంలోని దేశాలు రెండుగా విడిపోయి మూడో ప్రపంచ సంగ్రామంగా మారే యుద్ధఛాయలు కనిపిస్తున్నాయని కొందరంటున్నారు. ప్రపంచంలో శాంతి కాముకుల సంఖ్య తక్కువేమీ కాదు. కాబట్టి పెద్దగా భయపడాల్సిన పని లేదు. అయితే ఇంతకు ముందు జరిగిన యుద్ధాలెందుకు జరిగాయి అన్న ప్రశ్నకు ప్రపంచ మార్కెట్లను పంచుకోవడంలో వచ్చిన తేడాలవల్లే ఆ యుద్ధాలు జరిగాయని కొందరు చరిత్రకారులు చెబుతున్నారు. మార్కెట్లంటే పెట్టుబడే కదా! దాని చుట్టే ప్రపం చం, ప్రపంచ దేశాలు, ప్రపంచ యుద్ధాలూ ఉప గ్రహాల్లా తిరుగుతుంటాయని అర్థం చేసుకోవాలి.

క్రీడాకారులు కావాలంటే కఠోర శ్రమ, క్రమశిక్షణ, రోజూ శిక్షణ అవసరం. అవే క్రీడలకు పెట్టుబడి. అలాంటి క్రీడల్లో రాజకీయం పెరిగిపోయింది. ఆ క్రీడలు కూడా తమ రాజకీయాలకు పెట్టుబడిగా తయారు చేశారు మరి.

నిజమైన పెట్టుబడి అంటే ప్రజల మనసుల్లో ఉండాలి. ప్రజాసేవలో నిత్యం మునిగి తేలేవాళ్లకు అందులోనే సమయం చాలక తమ కాలమంతా పెట్టుబడిగా పెడతారు. దానికి పెట్టుబడిపైన వచ్చే వడ్డీలాగ ప్రతిఫలం ఆశించరు. అయితే తరువాత వచ్చేవాళ్లు ఆ మంచిపేరుకు మరింత జోడించాలి. అంతలా పనిచేయాలి. ఇక్కడ ప్రజల పాత్రకూడా చాలా ముఖ్యం. నిజమైన త్యాగం చేసే నాయకులను విశ్వసించాలి. గుర్తించడమే కాదు త్యాగమే నిజమైన పెట్టుబడిగా గుర్తించాలి.

- జంధ్యాల రఘుబాబు, 9849753298

బౌద్ధ విగ్రహాల్నే కాదు, బోధి వృక్షాన్ని కూడా కొట్టేశారు!




డాక్టర్ దేవరాజు మహారాజు

బోధి-అంటే జ్ఞానం. బుద్ధుడికి ఏ చెట్టు కింద జ్ఞానోదయమైందో ఆ చెట్టును బోధి వృక్షం-అని అంటున్నాం. బీహార్‌లో గయా జిల్లాలోని బుద్ధగయలో మహాబోధి మందిర పరిసరాల్లో ఒక రావిచెట్టు ఉంది. దాని కింద సాధా రణ శకానికి ముందు 531లో గౌతముడికి జ్ఞానోదయమై బుద్ధుడయ్యాడు. ఈ చెట్టుకు ఆసక్తికరమైన కథ ఉంది. దాన్ని పెళ్లగించి, నాశనం చేయాలని ఎందరు ఎన్నిసార్లు ప్రయత్నించినా అది మళ్లీ మళ్లీ చిగురిస్తూనే వచ్చింది. బౌద్ధాన్ని నాశనం చేయాలని ఎందరు ప్రయత్నించినా, అది ఎలాగైతే విశ్వవ్యాప్తమవుతూ వచ్చిందో...బుద్ధగయలోని బోధివృక్షం కూడా అలాగే పునరుజ్జీవనం పొందుతూ వచ్చింది.ఈ విషయం చాలా విచిత్రంగా కూడా తోస్తుంది, అయితే అది నిజం!

ఈ బోధి వృక్షాన్ని నాశనం చేయాలన్న తొలి ప్రయత్నం సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దంలో జరిగింది. అశోక చక్రవర్తి బౌద్ధమతావలంబి అని అందరికీ తెలుసు. కానీ, అతని రాణులలో చివరిదైన త్రిశ్యరక్షిత దొంగచాటుగా ఆ వృక్షాన్ని నరికేయించింది. అప్పుడు అశోకుడు ఎక్కడో సుదూర ప్రాంతం పర్యటనలో ఉన్నాడు. హడావుడిగా కంగారులో చేసిన ఆ ప్రయత్నం వల్ల చెట్టు మొత్తానికి మొత్తంగా నాశనం కాలేదు. కొద్ది కాలానికే ఆ చెట్టు మొలకలు పైకి లేచి పెరగడం ప్రారంభిం చాయి. ఒక రకంగా అది రెండోతరం వృక్షం- అయ్యింది. సుమారు 800 ఏండ్లు బతికింది. గాంధార ప్రాంతానికి చెందిన త్రిశ్యరక్షితకు అసూయ ఎక్కువ. అశోకుడు బౌద్ధంపట్ల ఎక్కువ ధ్యాస పెట్టడం ఆమెకు ఇష్టం ఉండేది కాదు. ఓర్వలేనితనంతో కుట్రలు చేయడం ఆమె నైజం. అశోకుడి కుమారుడు గుడ్డివాడు కావడానికి ఈమే కారణం. కుట్రలన్నీ బయటపడి, మొహం చెల్లక, చివరకు ఆత్మహత్య చేసుకుని జీవితం ముగించుకుంది. ఒక రకంగా తన ఆకృత్యాలకు తనే శిక్ష వేసుకుంది.

ఇక రెండోసారి ఆ వృక్ష్యాన్ని నాశనం చేయాలన్న దురాలోచన ఏడవ శతాబ్దం (జ.జు)లో బెంగాల్ రాజు శశాంకకు వచ్చింది. ఇతను బౌద్ధానికి బద్ధ విరోధి. ఆ చెట్టు ప్రాశస్త్యాన్ని భరించలేక పోయాడు. అందుకే అది మళ్లీ పెరగకుండా వ్రేళ్లతో సహా నాశనం చేయాలని ప్రయత్నించాడు. చెట్టు మొదటికే నరికేయించి, వ్రేళ్లను కూడా తగులబెట్టించాడు. అయినా ఈసారి మరో అద్భుతం జరిగింది. కొన్నేళ్ల తర్వాత కాలకుండా ఉండిపోయిన భూమి లోలోపలి పొరల్లోని వ్రేళ్లు మళ్లీ ప్రాణం పోసుకుని మొలకెత్తాయి, మొక్క పైకి లేచింది. దీన్నే మూడవ తరం వృక్షం అని అన్నారు. ఇది సుమారు 1250 ఏండ్లు బతికింది. సాధారణ శకం 1876లో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆ చెట్టు విరిగిపోయి, బాగా నాశనమై పోయింది. భారత దేశ ఆర్కియాలజీ విభాగపు డైరెక్టర్ జనరల్‌గా ఉన్న నాటి బ్రిటీషు అధికారి లార్డ్ అలెగ్జాండర్ కన్నింగ్హామ్ 1880లో శ్రీలంక అనురాధపురం నుంచి బోధి వృక్షపు శాఖను తెప్పించి మళ్లీ అక్కడే బుద్ధగయలో నాటించాడు. ఒక రకంగా ఇప్పుడున్నది నాలుగవ తరం వృక్షం అని చెప్పుకోవచ్చు-బ్రిటీష్ కాలంలో దేశంలోని బుద్ధ స్థావరాలన్నింటినీ తవ్వించి గత చరిత్రను వెలుగులోకి తెచ్చినవాడు కన్నింగ్హామ్.

ఒకప్పుడు బుద్ధ గయాలోని బోధివృక్షం నుండి చిన్న మొలకను తీసుకుపోయి, అక్కడ శ్రీలంకలోని అనురాధ పురంలో నాటించింది అశోక చక్రవర్తి కూతురు- సంఘమిత్రే. ఏండ్లకేండ్లు గడిచిన తర్వాత-మళ్లీ శ్రీలంక-అనురాధపురం నుండే కన్నింగ్హామ్, అదే బోధి వృక్షాన్నుండి మొలక తెప్పించి మళ్లీ ఇక్కడ బుద్ధగయలో నాటించడం విశేషం! ఆ విధంగా ఆ బోధి వృక్షం తనను తాను సంరక్షించుకున్నట్టయ్యింది. సాధారణ శకానికి ముందే శ్రీలంక ఒక బౌద్ధ దేశంగా ప్రసిద్ధి పొందింది. ఇప్పటికీ ప్రపంచస్థాయి బౌద్ధ క్షేత్రాలలో ఇది ముఖ్యమైంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు విదీశాకు మధ్య గల సలామత్‌పూర్ కొండమీద 2012 జ.జులో అప్పటి శ్రీలంక అధ్యక్షుడు మహేంద్ర రాజపక్సే తన వెంటతెచ్చిన బోధి మొక్కను స్వయంగా నాటాడు. ఇప్పుడు అది ఒక వివిఐపి వృక్షం.రాష్ట్ర వ్యవసాయ శాఖ నుండి ఒక వృక్ష శాస్త్రవేత్త వచ్చి చెట్టు ఆరోగ్యం పరీక్షించి వెళతాడు. వృక్ష రక్షణ కోసం ఎల్లప్పుడూ అక్కడ పోలీసు నిఘా ఉంటుంది. ఇది యునెస్కో గుర్తించిన సాంచీ బుద్ధిస్ట్ కాంప్లెక్స్‌కు ఐదు కి.మీ. దూరంలో ఉంటుంది. బౌద్ధ దేశం గనక, శీలానికి ప్రాధాన్యత ఇచ్చే దేశం గనక-మొదట శ్రీలంక పేరు శీలాన-శిలోన్ అని ఉండేది. అదే వాడుకలో సిలోన్ అయ్యింది! బౌద్ధానికి 'పంచశీల' రూపొందింది.



1. ప్రాణుల్ని హత్య చేయకుండా ఉండే శీలాన్ని (గుణాన్ని) నేను స్వీకరిస్తున్నాను.
2. దొంగతనం చేయకుండా ఉండే శీలాన్ని స్వీకరిస్తున్నాను.
3. వ్యభిచారం చేయకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.
4. అసత్యమాడకుండా ఉండే శీలాన్ని నేను స్వీకరిస్తున్నాను.
5. మత్తు కలిగించే మదిర, ఇతర మాదక ద్రవ్యాలు సేవించకుండా ఉండగలిగే శీలాన్ని స్వీకరిస్తున్నాను - అని బౌద్ధం స్వీకరించేవారు. ప్రతినబూనుతారు. బుద్ధం శరణం గచ్ఛామి- నేను బుద్ధుడి శరణులోకి వెళుతున్నాను. ధ్ధమ్మం శరణం గచ్ఛామి- నేను ధర్మం శరణులోకి వెళుతున్నాను. సంఘం శరణం గచ్ఛామి-నేను సంఘం శరణులోకి వెళుతున్నాను-అంటూ తథాగత భగవాన్ అర్హంత్ సమ్యక్ సంబుద్ధకు నమస్కరించు కుంటారు.

వైదిక మతస్థులు తమ ధర్మాన్ని తాము ప్రచారం చేసుకోవచ్చు. కానీ, అది అంత సులభమైన పనిగా అనిపించ లేదు. అప్పటికే ఆసియా దేశాలన్నింటా బౌద్ధం బలంగా నాటుకుపోయింది. దాన్ని నాశనం చేసి, ఆ స్థానాన్ని ఆక్రమించాలన్న కుట్రలో భాగంగానే బౌద్ధ విగ్రహాల్ని, బౌద్ధారామాల్ని పూర్తిగా స్వాధీనం చేసుకుని వాటి రూపు రేఖలు మార్చి, వారి ఇష్ట ప్రకారం కల్పిత దేవీ దేవతల దేవాలయాలుగా ప్రచారం చేశారు. వారి జీవనాధారం వారు చూసుకున్నారు. పాలి, ప్రాకృత భాషల్ని మరుగుపరిచి, సంస్కరించబడ్డ తమ సంస్కృతానికి ప్రాధాన్యమిచ్చుకున్నారు. పైగా ఆ భాష తమ పురోహిత వర్గంలో మాత్రమే ఉండే విధంగా కట్టుదిట్టం చేసుకున్నారు. బౌద్ధంలోని పదాలు వేరు, వైదిక మతస్థులు మార్చుకున్న అర్థాలు వేరు. ఆ రెండూ ఒకటేనేమో అని చాలామంది పొరబడుతున్నారు. ఉదాహరణకు ధమ్మపదంలోని ధమ్మం వేరు. మూలకాల కలయికతో ఏర్పడే రసాయనిక ధర్మం వేరు. 'ధర్మం చెయ్యి బాబూ!' అని అర్థించడంలోని ధర్మం వేరు. ఆలోచించగల వారికే ఆ తేడా తెలుస్తుంది. బౌద్ధంలో జ్ఞానోదయం పొందిన దివ్యుల్నే-'దేవతలు' అంటారు. వైదికులు ఊహించుకున్న వారిని దేవతలు-అని అంటారు. అక్కడ జ్ఞానంతో పని లేదు. వారి దేవతలకు మహిమలుంటాయని భావిస్తారు.

వైదిక మత విరోధి అయిన బుద్ధుణ్ణి, సాధారణ శకం ఏడవ శతాబ్దం తర్వాత మెల్లెగా వైదికులు తమ దశా వతారాల్లో కలుపుకున్నారు. సా.శ:. 8వ శతాబ్దంలో శంకరాచార్య తన 'దశావతార స్తోత్రం'లో బుద్ధుణ్ణి యజ్ఞ విరోధిగా వర్ణించారు. విష్ణు సహస్ర నామాల్లో 782-806 మధ్య 24 పేర్లు బుద్ధుడికి సంబం ధించినవే. వీటిలో బుద్ధుణ్ణి అహింసావాదిగా యజ్ఞాల్ని నిరసించిన వాడిగానే చెప్పారు. శ్రీనాథుడి శృంగార నైషధంలో, ముద్దు పళని - రాధికా స్వాంత నంలో; జయదేవుడి అష్టపదుల్లో బుద్ధుడు జీవకారుణ్య మూర్తిగా - యజ్ఞ విరోధిగానే వర్ణించబడ్డాడు. ఇక బ్రాహ్మణుడికి వైదికులు ఇచ్చుకున్న అర్థం వేరు. బౌద్ధం చెప్పిన అర్థం వేరు. జన్మ వల్లనో, గోత్రం వల్లనో, లేక వివిధ రకాల జడలు, పిలకలు ధరించినందువల్లనో ఎవరూ బ్రాహ్మణులు కాదు. సత్యం పలికేవారు, ధర్మాన్ని ఆచరించేవారు, మనో వాక్కాయ కర్మలందు శుచీ, శుభ్రత గలవారు మాత్రమే బ్రాహ్మణులు - అని ధమ్మపథంలోని ఒక గాథ చెపు తుంది. బౌద్ధం ప్రకారం శీల సంపదగలవాడే బ్రాహ్మణుడు, బ్రాహ్మణ 'కులం'లో పుట్టినవారు కాదు. మనుశాస్త్రం లోని-కుల వ్యత్యాసాల్ని-పురుషాధిపత్యాన్ని, శూద్ర కులాల బానిసత్వాన్ని, అస్పృశ్యతను బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించారు.

వజ్రయాన కాలంలో రాజులు బుద్ధుణ్ణి బౌద్ధ భిక్షువుగా కాకుండా, ఆయన యువరాజుగా ఉన్నప్పటి శిల్పాలను చెక్కించారు. ఆయనకు 'అవలోకేతేశ్వర' అని నామకరణం చేశారు. ఆ అవలోకేతేశ్వర విగ్రహాలే చాలా హిందూ దేవీదేవతలుగా మార్పుచెందాయి. బుద్ధుని నైతిక ధర్మాన్ని నాశనం చేయడం కోసం బ్రాహ్మణార్యులు ఉద్దేశ పూర్వకంగా శివుడు, కృష్ణుడు వంటి పాత్రలు సృష్టించి, విటితో అసభ్యకరమైన కథలల్లి బుద్ధుణ్ణి అవమాన పరిచారు విషయం లోతుగా అర్థం చేసుకోవాలంటే, ఎవరికైనా సరే సహనం, సంయమనం అవసరమౌతాయి. ల-రలతో తమిళంలో అసలు మాటలు లేవు. లంక-రావణ వంటి పదాలు ద్రావిడ సంస్కృతిలో లేవు. అవి ఉత్తర భారతదేశం నుండి వచ్చినవి. పుష్యమిత్రుని దృష్టిలో ఉంచుకుని రాముడి పాత్రను సృష్టించారు. అశోకుడి రాజ భవనాన్ని దృష్టిలో ఉంచుకుని రావణుడి భవనానికి రూపకల్పన చేశారు. మౌర్యుల రాజమందిరం అగ్నికి ఆహుతి కావడం, అందుకు సంబంధించి ఆధారాలు దొరకడం వల్ల ఆంజనేయుడి లంకా దహనాన్ని సృష్టించారు. ఇక ఆంజనేయుడు తన తోకతో లంకను తగులబెట్టాడని చెపుతున్నవన్నీ 'బౌద్ధ చైత్యాలు'! మరి ఆంజనేయుడనే కల్పిత పాత్ర బౌద్ధ చైత్యాన్ని తగుల బెట్టడం రామాయణంలో ఎందుకుందీ?- అన్న ప్రశ్నవేసి తీగలాగితే డొంకంతా కదులుతుంది. ఏది ముందూ? ఏది తర్వాత కాలానిదో అక్కడే దొరికిపోతోంది. ఇక తమ మనోభావాలకు దెబ్బలు తగిలించుకుని బొబ్బలు పెట్టేవారిని చూసి మనం జాలిపడాలి. "భగవద్గీతను సాధారణ శకం 150-350 జ.జు మధ్యకాలంలో రచించి ఉంటారు! దీన్ని భారతంలో జొప్పించి కృష్ణునితో చెప్పించారు"-అవి ప్రసిద్ధ చరిత్రకారుడు, పరిశోధకుడు డి.డి.కోశాంబి నిర్ధారించారు.

ఈ దేశం బౌద్ధ దేశంగా ఉన్నందు వల్ల, అహింసా సిద్ధాంతం పాటించడం వల్ల, యుద్ధాలకు వెనకాడి, ఈ దేశ ప్రజలు దేశాన్ని విదేశీ పాలకులకు అప్పగించారని వైదికులు ఒక పుకారు పుట్టించారు. అసలు కారణం అది కాదు ఈదేశంలో మనువాదులు ప్రవేశపెట్టిన వర్ణవ్యవస్థ వల్ల యుద్ధం చేసే అర్హత అందరికీ ఉండేది కాదు.కేవలం క్షతి యులకు మాత్రమే ఉండేది. ఒక్కోసారి తగినంత మంది క్షతియులు లేక, సైన్యం బలహీనపడేది. అదీగాక, స్వీయ రక్షణ కోసం చేసే యుద్ధాన్ని బుద్ధుడు కాదనలేక, అందువల్ల ఈ విషయంలో తప్పు బుద్ధుడిది బౌద్ధానిదీ కాదు. అంద రికీ సమానమైన అవకాశాలివ్వని వర్ణవ్యవస్థదే- తప్పు- పరిస్థితులు మారి, తర్వాత కాలంలో సైన్యంలో చేరే అవకాశం అందరికీ రావడంతో భారత సైన్యాలు బలపడ్డాయి. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తన రచనల్లో చర్చించారు.

ఈ దేశం బౌద్ధ దేశంగా ఉన్నందు వల్ల, అహింసా సిద్ధాంతం పాటించడం వల్ల, యుద్ధాలకు వెనకాడి, ఈ దేశ ప్రజలు దేశాన్ని విదేశీ పాలకులకు అప్పగించారని వైదికులు ఒక పుకారు పుట్టించారు. అసలు కారణం అది కాదు ఈదేశంలో మనువాదులు ప్రవేశపెట్టిన వర్ణవ్యవస్థ వల్ల యుద్ధం చేసే అర్హత అందరికీ ఉండేది కాదు.కేవలం క్షత్రి యులకు మాత్రమే ఉండేది. ఒక్కోసారి తగినంత మంది క్షత్రియులు లేక, సైన్యం బలహీనపడేది. అదీగాక, స్వీయ రక్షణ కోసం చేసే యుద్ధాన్ని బుద్ధుడు కాదనలేక, అందువల్ల ఈ విషయంలో తప్పు బుద్ధుడిది బౌద్ధానిదీ కాదు. అంద రికీ సమానమైన అవకాశాలివ్వని వర్ణవ్యవస్థదే- తప్పు-పరిస్థితులు మారి, తర్వాత కాలంలో సైన్యంలో చేరే అవకాశం అందరికీ రావడంతో భారత సైన్యాలు బలపడ్డాయి. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తన రచనల్లో చర్చించారు.

-సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త-మెల్బోర్న్ నుంచి

మరో నూతన స్వాతంత్ర్య పోరాటం రావాలి...

"తీరని ప్రాథమిక అవసరాలు, పేదరికం, అసమానతల మధ్య
ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనలేదు" - నెహ్రూ



ఎల్ అరుణ
9705450705

మనం ప్రతినిత్యం ఒక మాట వింటూంటాం "మనది ఘనత వహించిన ప్రజాస్వామ్యం" అని. పాలకవర్గాల అనుకూల కుహనా మేధావులు అలసిపోకుండా ఈ ప్రజాస్వామ్యాన్ని పొగుడుతూనే ఉంటారు. ఇది నిజంగా ప్రజాస్వామ్యమేనా?అని నిశితంగా పరిశీలిస్తే ఇది ధనవంతులు, పెద్దపెద్ద కార్పోరేట్లకే ప్రజాస్వామ్యమని తేలిపోతుంది. ఒక కఠినమైన వాస్తవం ఏమిటంటే, ఎవరి సేద్యంతో ఈ భూమి తడిసి దేశ నిర్మాణమైందో ఆ ప్రజల్నే దోచుకుంటూ, పాలకవర్గాలు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారు. దశాబ్దాలుగా వ్యవస్థీకృతం చేస్తూ వచ్చిన హింసను అహింసగా చెలామణి చేస్తున్నారు. చిన్న పాటి ప్రశ్నను ధిక్కారాన్ని, సంఘాన్ని, సమరాన్ని అసలు అడగటానికి ఒక చోట కలుసుకోవటాన్ని కూడా సహించలేని స్వాతంత్ర్యం మనది. ఉఛ్వాస నిశ్వాసలకు పరిమితులు విధించి భయకంపితం చేసి మానవసారాన్ని నిస్సారం చేసే స్వాతంత్ర్యం మనది. అందుకే మహాశ్వేతాదేవి ఈ ప్రజా స్వామ్యాన్ని 'విధ్వంసస్వామ్యం' అన్నారు. పాలకుల విధ్వంసక విధానాలను ప్రశ్నించేవారికి దేశంలో రక్షణ లేకుండా పోయింది. గోవుకు ఉన్న రక్షణ మనిషి బతుక్కి లేదు. గోవు, జాతీయత, దేశభక్తి, సంస్కృతి పేరుతో రాజకీయాలు నడుస్తున్నాయి. కులం, మతం ఓట్లు రాల్చే సాధనాలుగా మారిపోయాయి. స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలు స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి కోల్పోయాయి. దేశంలో సైన్స్‌పై దాడి జరుగుతోంది.డార్విన్ సిద్ధాంతాన్ని తప్పు పడుతున్నారు. కల్బుర్గీ, గోవింద్ పన్సారే, దబోల్కర్, గౌరి లంకేష్‌లాంటి హేతువాదులు, మేధావులు, జర్నలిస్టులు హత్యలకు గుర య్యారు. ప్రశ్నించటమే నేరమైంది. ఎవరైనా మాట్లాడితే వారు దేశ ద్రోహులు, ఉగ్రవాదులని ముద్రవేస్తూ ఏండ్లకొద్దీ జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ఇలాంటి ఉదంతాల పట్ల దర్యాప్తుల్లో పురోగతి లేకపోవటాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ముంబాయి హైకోర్టు ఘాటుగా స్పందించింది. "ఎవరు మాట్లాడ లేని, ఎవరూ స్వేచ్ఛగా సంచరించలేని ఒక విషాదకర దశను దేశం చూస్తున్నదని' న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు, లాకప్‌డెత్‌లు తెంపులేకుండా మహిళలు, చిన్నపిల్లలపై జరుగు తున్న లైంగికదాడులు మనదేశ ప్రతిష్ఠను మసకబారుస్తున్నాయి.

మోడీ ప్రభుత్వం శివాజీ విగ్రహానికి పెడుతున్న ఖర్చు రూ.3600 కోట్లు కాగా, పిల్లల పోషకాహారం కోసం పెడుతున్న ఖర్చు రూ.126 కోట్లు. అంటే విగ్రహాలకిస్తున్న ప్రాధాన్యత ఈ దేశ భావిపౌరులకు లేదన్నమాట. దేశంలో పట్టణ పేదల బతుకులు నానాటికి దుర్భరమౌతున్నాయి. ప్రభుత్వాలు విద్య, ప్రజారోగ్యం, ఉపాధి రంగాలకు తగిన కేటాయింపులు చేయనందున సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందటం లేదు. ప్రపంచ క్షయవ్యాధి మృతుల్లో భారతదేశం మొదట స్థానంలో ఉంది. ఇవన్నీ చూస్తే 77 ఏండ్ల స్వాతంత్ర్యం భారతదేశం వాస్తవిక చిత్రం ఆవిష్కృతమౌతుంది. వాస్తవం ఇది కాగా ప్రపంచంలో ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందని గొప్పగా చెప్పుకోవటం చూస్తుంటే "ఇంట్లో ఈగల మోత..బయట పల్లకీల మోత" సామెత చందంగా ఉంది.

స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేండ్లయినా, ప్రతియేటా మువ్వన్నెల జెండా లెగరేస్తున్న సామాన్యులకు కనీసావసరాలు దక్కని స్థితి. రాజకీయ పార్టీలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు. కాని ప్రజల జీవితాలు మాత్రం మారటం లేదు. సామాన్యుడు బతుకుపోరులో నిత్యం ఓడిపోతూనే ఉన్నాడు. ఇందిరాగాంధీ కాలం నుండి నరేంద్రమోడీ కాలం వరకు ఇదే పరిస్థితి. "గరీబీ హఠావో" అన్నా, "సబ్‌కాసాత్..సబ్‌కా వికాస్" అన్నా అవి ఆకర్షణీయ నినాదాలే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ప్రపంచంలోనే పోషకాహారం లభించని జనాభా భారతదేశం లోనే అధికంగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి తేల్చి చెప్పింది. మన జనాభాలో 14.5శాతం జనాభాకు పోషకాహారం అందడం లేదని, 19కోట్ల మంది ప్రతి రోజూ ఆకలితో నిద్రిస్తున్నారని, ఐదేండ్లలోపు వయస్సున్న మన పిల్లలు 21శాతం మంది తక్కువ బరువుతో,పోషకాహార లోపంతో వ్యాధుల బారిన పడుతున్నారని, కొందరు మరణిస్తున్నారని వ్యవసాయ, ఆహార సంస్థల గణాంకాలు చెబుతున్నాయి.

మోడీ ప్రభుత్వం శివాజీ విగ్రహానికి పెడుతున్న ఖర్చు రూ.3600 కోట్లు కాగా, పిల్లల పోషకాహారం కోసం పెడుతున్న ఖర్చు రూ.126 కోట్లు. అంటే విగ్రహాలకిస్తున్న ప్రాధాన్యత ఈ దేశ భావిపౌరులకు లేదన్నమాట. దేశంలో పట్టణ పేదల బతుకులు నానాటికి దుర్భరమౌతున్నాయి. ప్రభుత్వాలు విద్య, ప్రజారోగ్యం, ఉపాధి రంగాలకు తగిన కేటాయింపులు చేయనందున సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందటం లేదు. ప్రపంచ క్షయవ్యాధి మృతుల్లో భారతదేశం మొదట స్థానంలో ఉంది. ఇవన్నీ చూస్తే 77 ఏండ్ల స్వాతంత్ర్యం భారతదేశం వాస్తవిక చిత్రం ఆవిష్కృతమౌతుంది. వాస్తవం ఇది కాగా ప్రపంచంలో ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందని గొప్పగా చెప్పుకోవటం చూస్తుంటే "ఇంట్లో ఈగల మోత..బయట పల్లకీల మోత" సామెత చందంగా



ఉంది. నిప్పులు చిమ్ము తూ నింగికి దూసుకెళుతున్న రాకెట్లు వాయువేగంతో పరుగులుపెడుతున్న బుల్లెట్ రైళ్లు, వైఫై హంగులతో మిరు మిట్లు గొలుపుతున్న ఆకాశహర్మ్యాలు ప్రధాని మోడీ, ఆయన పరివారం పలుకుతున్న అభివృద్ధి ప్రగల్భాలు ఉత్తర కుమార ప్రగల్భాలేనని గణాంకాలు, సర్వేలు చూస్తే తెలుస్తోంది.

దేశ వాస్తవ ఆర్థికస్థితి సంక్షోభంలో ఉందని అంతులేని అరాచకం...తిరోగమనంలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థి నేరస్తులకే 'అచ్ఛేదిన్' అని దేశంలో మెజారిటీ ప్రజానీకం మనోగతం కూడా ఇదేనని రిజర్వుబ్యాంకు ఇటీవల నిర్వ హించిన వినియోగదారుల విశ్వాస సర్వే (కాన్ఫిడెన్స్ ఇండెక్స్) లెక్క తేల్చిచెప్పింది. భారతదేశంలో 69శాతం ప్రజానీకం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు 60శాతానికి పైగా ప్రజలు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. 1991నుంచి అమలులోకి వచ్చిన ప్రపంచీకరణ (సరళీకరణ) విధానల వలన వ్యవసాయరంగం క్రమేపి సంక్షోభంలోనికి నెట్టబడు తోంది. లక్షల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశం క్రమంగా ప్రపంచ బ్యాంకు ఐఎంఎఫ్‌ల కబంధ హస్తాలలోకి కూరుకుపోయింది. ఫలితంగా విదేశీ బహుళజాతి సంస్థలు, మరోవైపు దేశీయ కార్పోరేట్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. కౌలుదారులు, వ్యవసాయ కూలీలకు పనులు లేక పస్తులతో పొట్ట చేతపట్టుకొని సొంతూర్లు వదిలి, పట్టణాలకు వలసపోయి అడ్డకూలీలుగా మారి అర్థాకలితో పట్టణ మురికి వాడల్లో కునారిల్లుతు న్నారు. వాస్తవం ఇలా ఉంటే పాలకులు వృద్ధి అంకెల మాయాజాలంతో గారడీ చేస్తున్నారు. ఇప్పుడు ప్రపంచ కుబేరులు, ఆదానీ, అంబానీ సేవల్లో మునిగిపోయారు.ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆకర్షణీయమైన నినాదాలు రాజేసి ప్రజలదృష్టిని పక్కదారి పట్టిస్తున్నారు.

హిందూ, ముస్లింల మధ్య విద్వేషాల్ని రాజేయటం ద్వారా మోడీ సర్కార్ ఈ ఆర్థిక సంక్షోభ సవాళ్లను పక్కదారి పట్టించాలని చూస్తోంది. కాబట్టి ఈ విద్వేష రాజకీయ కుట్రలను ప్రజలు సమగ్రంగా అర్థం చేసుకోవాలి. ఈ విషయాలన్ని తెరచిచూస్తే ఈ దేశ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు రాలేదనేది వాస్తవం. నిజానికి భారతదేశం పేదదేశం కాదు, కానీ తీరని దారిద్ర్యం అనుభవిస్తున్న పేద ప్రజల దేశం. అపారమైన వనరులు, జీవ నదులు, కష్టించి పనిచేసే ప్రజలు ఉండి కూడా ఈ దేశం ఇంత వెనకబడటానికి ప్రధాన కారణం ప్రజలకు కావలసిన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు ఇక్కడ మొదటి నుండి లేకపోవటం. ప్రజలకు కావలసిన ప్రజా ప్రత్యామ్నాయ రాజకీయాలు అభివృద్ధి కాకపోవడం. ఇప్పటికైనా లౌకికవాదులు, ప్రగతిశీల శక్తులు రైతాంగం, కార్మిక, విద్యార్థి శక్తులను ఒక్కతాటి మీదకు తెచ్చి ప్రజల్ని చైతన్యం చేయాలి. వ్యక్తిగత ఆస్తికి తావులేని నవభారత్‌ను నిర్మించాలి. మనిషిని మనిషి దోచుకోని మరో నూతన స్వాతంత్ర్య పోరాటం వస్తేనే ఇది సాధ్యం.



టీజీవో కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఇతర నాయకులు.



ఉన్నత విద్యా మండలిలో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మెన్ ఆర్.లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కె. మహమూద్ , కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ తదితరులు.



టీజీపీఎస్సీ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న చైర్మెన్ మహేందర్‌రెడ్డి , పాలకమండలి సభ్యులు , ఉద్యోగులు

ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బట్టే దేశ స్వాతంత్ర్య ఫలాలు

- చరిత్రను కమ్యూనిస్టులే అనుసంధానించగలరు :కవితా గోష్టిలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

దేశ స్వాతంత్ర్య ఫలాలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బట్టే ఉంటాయని ప్రముఖ కవి నంది సిద్ధారెడ్డి చెప్పారు. దేశ సమగ్రాభివృద్ధి కోసం ఐదేండ్ల పంచవర్ష ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేశారు. చరిత్రతో మనకు అనుసంధానం తెగిపోయిందనీ, దాన్ని అనుసంధానించేది మాత్రం కమ్యూనిస్టులేనని చెప్పారు. చరిత్ర తెలియక చీకటిమయమవుతున్నదనీ, యువత వెలుగునిచ్చే కాగడ కావాలని పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్యహాల్‌లో ఎస్వీకే, తెలంగాణ సాహితి, టీపీఎస్‌కే సంయుక్తంగా 'ప్రజాస్వామ్య విలువలు ' అనే అంశంపై పంద్రాగస్టు సందర్భంగా కవితా గోష్టి నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

పలువురు కవులు తమ కవితలను వినిపించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నందిని సిధారెడ్డి మాట్లాడుతూ సమాజం అనేక సమస్యలతో ఇబ్బంది అనే భావన కంటే అంతా బాగుంది అనే భావం పై చేయి సాధించిందన్నారు. ఇది ఆందోళనకరమైన విషయమన్నారు. ఆనాడు శ్రీ.శ్రీ మాటల్లో ఉన్న చైతన్యం నాటి పాలకుల్లో కొరవడిందని తెలిపారు. రాజకీయ నాయకులు సభలు చేసి సంబరపడే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం గొప్పతనాన్ని ప్రభాత భేరి వేసి ప్రజల్లోనే చైతన్యం కల్పించేవారనీ, ప్రస్తుతం అటువంటి జాడలు కనిపించడం లేదన్నారు. నెహ్రూ కాలం నుంచి లౌకికవాదం, మత స్వేచ్ఛ పరిఢవిల్లితే, పదేండ్లుగా ఆ మాటలు పనికి రానివిగా మారాయని చెప్పారు. మెజార్టీ మత అనుసరించిన విధానాలను మిగతా వారంతా అనుసరించాలనే ఒత్తిడి పెరుగుతున్నదన్నారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయనే నెపంతో లౌకికవాదమని అంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారనీ, ప్రస్తుతం అది ఏకవ్యక్తి అభిప్రాయంగా మారిందన్నారు. అటువంటి పరిస్థితులను ఆర్‌ఎస్‌ఎస్ కూడా ఆమోదించడం లేదన్నారు. తప్పును తప్పుగా, ఒప్పును ఒప్పుగా చెప్పడమే మంచి బాలుడి లక్షణంగా ఉండాలన్నారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతిని చంపేసే ప్రయత్నం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సంస్కృతిపై బ్రాహ్మణాధిక్యత పెరిగిపోతున్నదన్నారు. కట్టమైసమ్మ, జోగులాంబ దేవాలయాల్లో వైదిక మతం ఆవహిస్తున్నదన్నారు.

తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి ఆనందాచారి మాట్లాడుతూ స్వాతంత్ర్య వారసత్వం కొనసాగింపు పరంపర యువతలో కొరవడుతున్నదని చెప్పారు. దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజుతోపాటు చరిత్రలో ఎంతో మంది ఉన్నారనీ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితీ ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కవితా గోష్టిలో కవులు సలీమ, కవిసుధా, విజయ్, కోటి, పోలయ్య, ఇనుగుర్తి లక్ష్మణాచారి, రాజయ్యగౌడ్, అశోక్, శీను, సమత, జగ్గారావు, రజనీకులకర్ణి తదితరులు తమ కవితలను వినిపించారు.

జాతీయ మహిళా కమిషన్‌సభ్యత్వానికి ఖుష్బూ రాజీనామా

చెన్నై : జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యత్వానికి నటి, రాజకీయ నాయకులు ఖుష్బూ రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఖుష్బూ స్వయంగా వెల్లడించారు. గత నెలలో తన రాజీనామా లేఖను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖకు సమర్పించానని, ఇటీవలే రాజీనామాను ఆమోదించినట్లు తెలిపారు. తాను రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తినని, ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతున్న తాను ఈ పదవి కారణంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేక పోతున్నానని, అందుకే రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే బీజేపీ అధ్యక్షులు జెపి నడ్డాకు తెలియజేసినట్లు చెప్పారు. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి థౌజండ్ లైట్స్ స్థానం నుంచి పోటీ చేసిన ఖుష్బూ డిఎంకె అభ్యర్థి చేతిలో పరాజయం చెందారు.

ఎందరో మహనీయుల

త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహేష్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం సంబంధం లేని కూడా దేశాన్ని పాలిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ మంత్రి శంకర్‌రావు, కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, పీసీసీ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ అహంకారానికి నిదర్శనం

మహిళా సహకారాభివృద్ధి సంస్థ చైర్మెన్ బంద్రు శోభారాణి

ఉచిత బస్సు ప్రయాణంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని తెలంగాణ మహిళా సహకారాభివృద్ధి సంస్థ చైర్మెన్ బంద్రు శోభారాణి అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చంటూ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడారని విమర్శించారు. మహిళలు తమ జీవనోపాధి కోసం చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు మహిళలకు వరప్రదాయిని ఉచిత బస్సు అని చెప్పారు. పబ్బులు, క్లబ్బుల్లో తిరుగుతూ డ్యాన్సులు చేసే దురంహంకారి కేటీఆర్‌కు పేదింటి ఆడబిడ్డల కష్టాలేం తెలుస్తాయని ప్రశ్నించారు.

కేటీఆర్ వ్యాఖ్యలపై

మహిళా కమిషన్ సుమోటో కేసు

మహిళల పట్ల కేటీఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకమనీ, సుమోటోగా స్వీకరిస్తున్నట్టు మహిళా కమిషన్ చైర్మెన్ నెరేళ్ల శారద ప్రకటించారు. ఈమేరకు గురువారం ఆమె ట్వీట్ చేశారు. పలు పత్రికల్లో వచ్చిన క్లిప్పింగులను ఆధారంగా చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అభ్యంతరకర వ్యాఖ్యలను ఆమె తప్పుపట్టారు.



అసెంబ్లీలో జాతీయ జెండావిష్కరించిన స్పీకర్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులు, చీఫ్ మార్షల్ కర్ణాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎస్‌బీఐలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్‌ : ప్రభుత్వ రంగంలోని స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్‌ సర్కిల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కోటిలోని లోకల్‌ హెడ్‌ ఆఫీసులో హైదరాబాద్‌ సర్కిల్‌ చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ రాజేష్‌ కుమార్‌ జెండావిష్కరణ చేశారు. అనంతరం బ్యాంక్‌ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఎంతో మంది త్యాగమూర్తులు తమ జీవితాలను అంకితం చేసి మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారన్నారు. ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమంలో ఎస్‌బిఐ కీలక పాత్ర పోశిస్తోందన్నారు. తాము ఆర్థిక సేవలను మాత్రమే కాకుండా కోట్లాది మంది జీవితాల్లో సాధికారతను తీసుకువస్తున్నామని.. దేశ నిర్మాణంలో సామాజిక బాధ్యతలను నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎస్‌బిఐ రూ.61,077 కోట్ల నికర లాభాలను సాధించిందన్నారు. క్రితం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనూ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించిందన్నారు. ఈ వేడుకల్లో ఎస్‌బిఐ ఉన్నతాధికారులు ప్రకాష్‌ చంద్ర, రవి కుమార్‌ వర్మ, ఎస్‌బిఐ లేడిస్‌ క్లబ్‌ రష్మీ సిన్హా ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్‌ బ్యాంక్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్‌ : ప్రభుత్వ రంగంలోని సెంట్రల్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. బ్యాంక్‌ జోనల్‌ ఆఫీసులో నిర్వహించిన ఈ వేడుకల్లో జోనల్‌ హెడ్‌ దారాసింగ్‌ నాయక్‌ జెండా ఆవిష్కరణ చేశారు. దేశానికి, ప్రజలకు సేవలందించడంలో సిబ్బంది అంకితభావంతో పని చేయాలని దారాసింగ్‌ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా తాజా, మాజీ అధికారులు జి రామక్రిష్ణన్‌, డి బాపన్న, ఆర్‌ గోవింద్‌, డిఎస్‌ రాజేంద్ర కుమార్‌, ఎస్‌ లక్ష్మన్‌ రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గోళ్ల ఝూన్సీ అంత్యక్రియలు

- నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్‌ నివాళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

కమ్యూనిస్టు నాయకులు, ప్రజాశక్తి మాజీ జనరల్‌ మేనేజర్‌ గోళ్ల రాధాకృష్ణమూర్తి (జీఆర్‌కే) సతీమణి గోళ్ల ఝూన్సీ (91) అంత్యక్రియలు గురువారం హైదరాబాద్‌లోని పంజాగుట్ట శ్మశాన వాటికలో ముగిశాయి. సోమాజీగూడలో ఉండే వారి కుమారుడు భాస్కర్‌ ఇంటి వద్ద ఆమె భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్‌, జనరల్‌ మేనేజర్‌ నరేందర్‌రెడ్డి, ప్రజాశక్తి సీజీఎం ఎం అచ్యుతరావు తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. మంగళవారం ఆమె మరణించిన సంగతి తెలిసిందే.

నీటిపారుదల శాఖలో 273 మంది ఏఈలకు పదోన్నతి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్‌

రాష్ట్ర నీటిపారుదల,ఆయకట్టు అభివృద్ధి శాఖలో 273 అసిస్టెంట్‌ ఇంజినీర్ల(ఏఈ)కు అసిస్టెంట్‌ ఎగ్జిక్యూటివ్‌ ఇంజినీర్లు(ఏఈఈ)లుగా పదోన్నతి కల్పిస్తూ సర్కారు ఆదేశాలు ఇచ్చింది. ఈమేరకు ఆ శాఖ ఇంజినీర్‌ ఇన్‌ చీఫ్‌ జి అనిల్‌కుమార్‌ ఉత్తర్వులు జారీచేశారు. ఆరేండ్లు సర్వీసు పూర్తయిన ఏఈలకు కోర్టు ఆదేశాల మేరకు పదోన్నతి కల్పించారు. కోర్టు తుదితీర్పు వచ్చేవరకు ఈ పదోన్నతులు అమల్లో ఉంటాయి. తీర్పు భిన్నంగా వస్తే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పదోన్నతులను రద్దు చేస్తామని ఈఎన్సీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్త్రీ స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటాలు

- మల్లు లక్ష్మి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో స్త్రీ, స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఐద్వా ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్లు లక్ష్మి మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలకు తెగించి కెప్టెన్‌ లక్ష్మీ సెహగల్‌ , ఝాన్సీ రాణి, దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ ,కిట్టూరు చెన్నమ్మ, బేగం హజరత్‌ మహల్‌, అనే బిసెంట్‌, సావిత్రిబాయి పూలే ,బేగం రోహిజా లాంటి ఎందరో వీరనారీమణులు స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యమొచ్చి 77 ఏండ్లు పూర్తయినా స్త్రీలు స్వేచ్ఛ ,స్వాతంత్ర ఫలాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నప్పటికీ అడుగడుగునా లైంగిక దాడులు, వేధింపులు ,హత్యలు ,హింసను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అరుణ జ్యోతి మాట్లాడుతూ కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌ను అత్యంత దారుణంగా లైంగిక దాడి చేసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులెవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్‌ చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లకే రక్షణ లేకపోతే సాధారణ మహిళలు, పిల్లల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

మాది ప్రజలు మెచ్చే పాలన : జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్‌

కాంగ్రెస్‌ పాలన ప్రజలు మెచ్చే విధంగా ఉందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ప్రశంసించారు. మాజీ సీఎం కేసీఆర్‌ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలను సవరిస్తామనీ, అందుకు కారకులైన వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు. ప్రజాపాలన కొనసాగుతుంటే, కేసీఆర్‌, కేటీఆర్‌, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో.. బీజేపీకి 8 సీట్లిస్తే..

బడ్జెట్‌లో మనకిచ్చింది గాడిద గుడ్డే

- తెలంగాణలో ఆ పార్టీకి జాగాలేదు.. బీఆర్‌ఎస్‌ బతుకు బస్టాండే..!

- ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేశాం..
- హరీశ్‌రావ్‌.. రాజీనామా చేయ్‌.. లేదంటే ముక్కునేలకు రాయ్‌
- 2026 ఆగస్టు 15 నాటికి 'సీతారామ ఎత్తిపోతల పథకం' పూర్తి : వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మొన్నటి పార్లమెంట్‌ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఎనిమిది సీట్లు ఇస్తే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఆ పార్టీకి జాగా లేదన్నారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుండు సున్నా ఇచ్చినా అయ్యా కొడుకులు (కేసీఆర్‌, కేటీఆర్‌), బావ బామ్మర్దులకు (హరీశ్‌రావు, కేటీఆర్‌) బుద్ధి రాలేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, హరీశ్‌రావు రాజీనామా చేయాలని, లేదంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాయ్‌ అని సవాల్‌ విసిరారు. రెండేండ్లలో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు వేల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. రూ.2లక్షల పంట రుణమాఫీ సందర్భంగా వైరాలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.200 యూనిట్లలోపు ఉచిత కరెంట్‌, రూ.500కే గ్యాస్‌ సిలిండర్‌, రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకం, నిరుద్యోగ యువతకు 30వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు జాబ్‌ క్యాలెండర్‌ కూడా ప్రకటించామన్నారు.

సోనియమ్మ, రాహుల్‌గాంధీల మాట నిలుపుతున్నాం...

కాంగ్రెస్‌ పోరాట ఫలితంగానే ఈరోజు స్వేచ్ఛావాయువులు పీల్చుతున్నామని సీఎం చెప్పారు. వరంగల్‌ గడ్డమీదుగా కాంగ్రెస్‌ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది నెలల్లోనే రూ.2లక్షల రుణమాఫీ కింద 45 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. పార్లమెంట్‌ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో మహబూబాబాద్‌, ఖమ్మం పార్లమెంట్‌ అభ్యర్థులు బలరాంనాయక్‌, రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చామని, అన్నట్టుగానే ఇక్కడి నుంచే రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎంతమంది అడ్డుపడ్డా, కాళ్లల్లో కట్టెబెట్టాలని చూసినా ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క పట్టు వదలని విక్రమార్కునిలా జులై 18 నుంచి ఆగస్టు 15 మధ్య కేవలం 27 రోజుల వ్యవధిలో ఈ పని పూర్తి చేశారని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ మాట నిలుపుతూ ఆరు గ్యారంటీలను అమలు చేసే పూచీ తనదన్నారు. ఇప్పటికే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఏడాదిలోపు 65 లక్షల పోస్టులు భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు.

హరీశ్‌రావు రాజీనామా చేయ్‌..!

"ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే సిద్ధిపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానన్నావ్‌.. ఇక మీదట పోటీ చేయనన్న హరీశ్‌రావు రాజీనామా చేయ్‌.." అని ముఖ్యమంత్రి సవాల్‌ విసిరారు. మామలాగా సిగ్గులేనోడివైతే ఏట్లె దూకి చావ్‌.. లేదంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కునేలకు రాయమన్నారు. రాజీనామా చేస్తే సిద్ధిపేటలో ఎట్ల గెలుస్తావో చూస్తామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బావబామ్మర్దులకు ఏమీ తెలియలేదని, ఆనాడు మిర్చి రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్‌దని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించినట్టుగానే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పున:ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు.

బీఆర్‌ఎస్‌ బతుకు బస్టాండేనని, పార్లమెంట్‌ ఎన్నికల్లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు గుండుసున్నా చుట్టారని, 17 చోట్ల డిపాజిట్‌ కోల్పోయిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోనూ బీఆర్‌ఎస్‌కు గుండుసున్నాేనని అన్నారు. బీజేపీని బొందపెట్టేది సమస్య కాదని, బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో విసిరేసే బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం రూ.2 లక్షల రుణమాఫీ చెక్కును ఆవిష్కరించి, బ్యాంకు ఖాతాల్లో నిధుల జమకు గ్రీన్‌సిగ్నల్‌ ఇచ్చారు.

కృష్ణా రాకపోతే గోదావరి జలాల కోసం ప్రయత్నం

కృష్ణా నది నుంచి సాగర్‌కు నీరు రాకపోతే గోదావరి జలాల ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ప్రయత్నంతోనే సీతారామ ఎత్తిపోతల పథకం చేపట్టామన్నారు. రూ.8వేల కోట్లు ఖర్చుపెట్టి బీఆర్‌ఎస్‌ ఈ పథకాన్ని పూర్తి చేయలేకపోయిందని తెలిపారు. 2026 ఆగస్టు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. మున్నేరు నదిపై గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరు వృథాగా పోతున్న దృష్ట్యా సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు 15 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో కొరవి వీరభద్రుని పేరుతో రిజర్వాయర్‌ నిర్మించే అంశమై పరిశీలిస్తున్నామన్నారు. దీని ద్వారా పాలేరు, వైరా, డోర్నకల్‌ నియోజకవర్గాలకు నీళ్లందుతాయని తెలిపారు.

సీతారామపై చర్చిద్దామా..?: ఉపముఖ్యమంత్రి భట్టి సవాల్‌

సీతారామ ప్రాజెక్టుపై కేసీఆర్‌, హరీశ్‌రావు చర్చకు సిద్ధమా? అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్‌ విసిరారు. వైఎస్‌ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఇందిరా, రాజీవ్‌సాగర్‌ పేర్లతో ఈ ప్రాజెక్టుకు బీజం పడిందన్నారు. అప్పట్లోనే ఈ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్ల వరకు ఖర్చు చేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్‌ ఈ ప్రాజెక్టు పేరు మార్చి రూ.23వేల కోట్లు కేటాయించి.. రూ.8వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటరీ, మెయిన్‌ కెనాల్స్‌ తీయలేదని, సుమారు రూ.22 వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. రాజీవ్‌ లింక్‌ కెనాల్‌ ద్వారా నీళ్లను ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మీ మానసపుత్రికలైన ప్రాజెక్టులు అవినీతిమయమని, తమవి నీళ్లిచ్చే ప్రాజెక్టులని బీఆర్‌ఎస్‌ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఈ సభలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌ కుమార్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఎమ్మెల్యేలు రాగమయి, జారే ఆదినారాయణ, రామచంద్రనాయక్‌, పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌ రాయల నాగేశ్వరరావు, చేనేత, హస్తకళల చైర్మెన్‌ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్‌ ముజమ్మిల్‌ఖాన్‌, సీపీ సునీల్‌దత్‌, కాంగ్రెస్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పేరుతో ఆర్థిక విధ్వంసం

- దోపిడీ బయటపడుతుందనే డీపీఆర్‌లను బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వెల్లడించలేదు
- డీపీఆర్‌లు ఇవ్వకపోవడం వల్లే కేంద్రం ప్రాజెక్టులకు అనుమతివ్వలేదు..
- రాజీవ్‌, ఇందిరాసాగర్‌ ఎలా మారాయి.. అంచనాలు ఎలా పెరిగాయి?
- చిల్లర మాటలు మాట్లాడే కేసీఆర్‌, హరీశ్‌రావును పట్టించుకోం..
- సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌-2 ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- పంప్‌ హౌస్‌ ఫేస్‌ 1, 3లను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ములకలపల్లి/ అశ్వాపురం

ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్‌ కుటుంబం ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంపుహౌస్‌-2ను సీఎం రేవంత్‌రెడ్డి, అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు సమీపంలో నిర్మించిన పంప్‌ హౌస్‌ ఫేస్‌ 1ను మంత్రి కోమటిరెడ్డి, పంపు హౌస్‌ 3ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం ప్రారంభించారు. అనంతరం పంప్‌ హౌస్‌ మోటార్లు స్విచ్‌ ఆన్‌ చేసి నీళ్లు వదిలారు. కాలువలో ఉరకలేస్తున్న గోదారికి పూజలు నిర్వహించారు. అనంతరం పూసుగూడెర్ల సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌-2 వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పదేండ్ల పాటు సాగునీటి ప్రాజెక్టులపై రూ.1.81 లక్షలు ఖర్చు చేసి ఇప్పుడు బీఆర్‌ఎస్‌ మాజీ ఎమ్మెల్యేలు దీక్షలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌, ఆయన అల్లుడు హరీశ్‌రావు బోగస్‌ మాటలు చెబుతున్నారన్నారు. ప్రాజెక్టుల రీ డిజైనింగ్‌ పేరుతో రూ.వేల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. రాజీవ్‌, ఇందిరాసాగర్‌లు సీతారామ ప్రాజెక్టుగా ఎలా మారి, అంచనాలు పెరిగాయని ప్రశ్నించారు. సంపాదనే తప్ప సాగునీళ్లివ్వాలనే ఆలోచన కేసీఆర్‌, హరీశ్‌కు ఏనాడూ లేదన్నారు. సాగునీటి విషయంలో కేసీఆర్‌ అసమర్థతను ప్రధాని మోడీకి వివరించామని తెలిపారు. డీపీఆర్‌ (డిటెయిల్డ్‌ ప్రాజెక్టు రిపోర్టు)లు ఇవ్వకపోవడం వల్లనే కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అనుమతి నిరాకరించినట్టు చెప్పారు. దోపిడీ బయటపడుతుందనే కేసీఆర్‌ ప్రభుత్వం పదేండ్లపాటు డీపీఆర్‌లు ఇవ్వలేదన్నారు. కృష్ణా జలాలు రాకపోయినా గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయొచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పబట్టే సీతారామ పనులు చేపట్టామన్నారు.

రూ.4వేల కోట్లతో అప్పటి కాంగ్రెస్‌ ప్రభుత్వం రాజీవ్‌సాగర్‌ను చేపట్టిందని తెలిపారు. ముంపు మండలాలు ఏడు ఆంధ్రాకు పోవడంతో ఇందిరాసాగర్‌ కూడా ఆ రాష్ట్రానికి బదలాయించబడిందన్నారు. సీతారామ ప్రాజెక్టులోని 90శాతం పనులు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పూర్తి చేసిందంటున్న హరీశ్‌రావు ఇందుకోసం ఎంత ఖర్చు చేశారో కూడా చెప్పాలని ప్రశ్నించారు. రూ.1500 కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును రూ.18వేల కోట్లకు పెంచారని, ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు ఖర్చు చేసి 90శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. నాటి ప్రభుత్వం క్రమపద్ధతిలో పనులు పూర్తి చేయలేదన్నారు. పంపులు, మోటార్లు తెప్పించి కమీషన్లు మెక్కారని ఆరోపించారు. నాలుగేండ్లుగా మోటార్లు ఇక్కడే పడి ఉన్నాయన్నారు. సమీక్ష చేసి, కరెంట్‌ కనెక్షన్‌ ఇప్పించి మోటార్లు ఆన్‌ చేశామన్నారు. ఆరు నెలలు కష్టపడి పంపులు పనిచేసేలా కృషి చేశామన్నారు.

మా శ్రమను తక్కువ చేసేందుకే హరీశ్‌రావు స్వార్థపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతి రెండువారాలకు ఒకసారి రివ్యూ చేసి ప్రాజెక్టు నిర్మాణంలో శ్రద్ధ చూపారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నేతల అరెస్టు

- సీతారామ నీరు భద్రాద్రి జిల్లాకూ ఇవ్వాలని డిమాండ్‌
- ఇక్కడి నుంచి నీరు తీసుకెళ్తూ విస్మరించడంపై నిరసన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీతారామ ఎత్తిపోతల పథకం సాగునీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇచ్చిన తర్వాతే మిగిలిన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్‌ చేస్తూ సీపీఐ(ఎం) నేతలు గురువారం నిరసన తెలిపారు. ములకలపల్లి మండలం పూసుగూడెం పంపుహౌస్‌ వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎదుట నిరసన తెలపడంతో సీపీఐ(ఎం) నేతలతో పాటు తెలంగాణ రైతుసంఘం, సీపీఐ(ఎంఎల్‌) మాస్‌లైన్‌, న్యూడెమోక్రసీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. జూలూరుపాడు మండలం నుంచి గోదావరి నీరు తరలిస్తూ ఇక్కడి రైతాంగాన్ని విస్మరించడంపై ఆ మండల రైతులు సైతం నిరసన తెలిపారు. మండలంలో భూ నిర్వాసిత రైతులకు కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని పాల్వంచ, జూలూరుపాడు తదితర పోలీసుస్టేషన్‌లకు తరలించారు. అరెస్టయిన వారిలో తెలంగాణ రైతుసంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ప్రగతిశీల రైతుసంఘం నాయకులు రాంబాబు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావు, కిశోర్‌, యాసా నరేష్‌, జగదీశ్‌, కనకరత్నం తదితరులు ఉన్నారు.

తమిళనాట 'సీఎం ఫార్మసీలు'

- చౌక ధరలకే మందులు : స్టాలిన్‌ ప్రకటన
- సంక్రాంతి నుంచి ప్రారంభం
- మిలిటరీ సిబ్బందికి వ్యాపారం కోసం రుణాలు



చెన్నై : తమిళనాడులో ప్రజలకు రాయితీ ధరలకు జనరిక్‌ మందులను అందించే లక్ష్యంతో 'ముధల్వర్‌ మరుంధగం' (సీఎం ఫార్మసీ) పథకాన్ని ప్రారంభించ నున్నారు. ఈ విషయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ ప్రకటించారు. పంటల పండుగ అయిన పొంగల్‌ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,000 ఫార్మసీలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చెన్నైలోని ఫోర్ట్‌ సెయింట్‌ జార్జ్‌ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన స్టాలిన్‌ అనంతరం ప్రసగించారు. అలాగే, 'ముధల్వారిన్‌ కాక్కుమ్‌ కరంగల్‌' పథకాన్ని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా మిలిటరీ సిబ్బందికి వ్యాపారం కోసం కోటి రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ రుణంలో 30 శాతం మూలధన రాయితీ, 30 శాతం వడ్డీ రాయితీ ఉంటుందని ఆయన చెప్పారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీ విపత్తు సంభవించిన నేపథ్యంలో రాష్ట్రంలోని నీలగిరి, కొడైకెనాల్‌ వంటి కొండ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల కలిగే ప్రభావాలను అన్వేషించడానికి తమ ప్రభుత్వం ఒక వివరణాత్మక అధ్యయనం చేపడుతుందని స్టాలిన్‌ వెల్లడించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు కుమారి అనంతన్‌కి 'తగైసల్‌ తమిజర్‌' అవార్డును సీఎం అందజేశారు. ఇస్రో శాస్త్రవేత్త పి. వీరముత్తువేల్‌కు డాక్టర్‌ ఎ.పి.జె. అబ్దుల్‌ కలాం అవార్డును బహుకరించారు. వయనాడ్‌లో ప్రజలను రక్షించిన నర్సు ఎ. సబీనాకు కరేజ్‌ అండ్‌ డేరింగ్‌ విభాగానికి చెందిన కల్పనా చావ్లా అవార్డును అందచేశారు.

తెలంగాణ మహిళలపై కేటీఆర్‌ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- నీ సంస్కారం ఇదేనా? అంటూ మంత్రి సీతక్క ఫైర్‌
- క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్‌

నవతెలంగాణ-వరంగల్‌

తెలంగాణ మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కల్వకుంట్ల తారకరామారావుపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మహిళలకు కేటీఆర్‌ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్‌ చేశారు. మహిళల పట్ల మీ సంస్కారం ఇదేనా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కాంగ్రెస్‌ ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే బస్సుల్లో మహిళలు కుట్లు, అల్లికలే కాదు, బ్రేక్‌ డాన్స్‌లు, రికార్డింగ్‌ డాన్స్‌లు చేసుకోవచ్చు అని కేటీఆర్‌.. మహిళల పట్ల అత్యంత దారుణంగా మాట్లాడారంటూ మంత్రి సీతక్క ఫైర్‌ అయ్యారు. ఈ విషయమై విలేకరులతో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళల పట్ల మీ గౌరవం, మీ తండ్రి మీకు నేర్పిన పాఠం ఇదేనా అని ప్రశ్నించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్‌ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి పథకాల ఆలోచన మీకు రానందుకు సిగ్గుపడాల్సింది పోయి.. మహిళలను నిందించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త ఆలోచనలతో తమ ప్రభుత్వం చేస్తుంటే తమపై తప్పుడు ప్రచారం చేస్తూ, ఆర్టీసీలో ప్రయాణాలు చేసేవాళ్లు తప్పుడు పనులు చేస్తున్నారన్నట్టుగా సోషల్‌ మీడియాలో ప్రచారం చేయడం దారుణమన్నారు.

శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృథా చేయకుండా ఏదో పనిచేసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. పదేండ్లుగా హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్‌ డాన్సులు ఎంకరేజ్‌ చేసిన చరిత్ర మీది కాబట్టే ఇలాంటి దారుణమైన వ్యాఖ్యలు చేశారని అన్నారు. వెంటనే తెలంగాణ మహిళా లోకానికి కేటీఆర్‌, బీఆర్‌ఎస్‌ క్షమాపణలు చెప్పాల్సిందే అని డిమాండ్‌ చేశారు.



చివరి భూములకు సాగునీరందించాలి

- కాలువల్లో పూడిక తీయాలి : సీపీఐ(ఎం)

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- మిర్యాలగూడ

కాలువలు, కుంటల్లో పూడిక తీసి ఆయకట్టు చివరి భూములకు నీరందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మూడు సీజన్లలో పంటలకు సాగునీరు లేకపోవడంతో కాలువలు, కుంటలు కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయాయని చెప్పారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామ శివారులో ఉన్న ములకల కాలువ మేజర్ కాలువలను ఆయన పరిశీలించారు. రైతులు సొంత డబ్బులతో కాలువ పూడికతీత పనులు చేసుకుంటున్నారని అన్నారు. గత ఏడాది వర్షాలు లేని కారణంగా సాగునీరు లేక పంటలు సాగవ్వలేదన్నారు. రెండు సంవత్సరాల పాటు నీళ్ల రాని కారణంగా కాలువల్లో కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రస్తుతం సాగునీరు విడుదల చేసినప్పటికీ కాలువల్లో వ్యర్థాలు ఉండటం వల్ల నీరు కిందికి వెళ్లడం లేదని, ఫలితంగా టెలాండ్ భూములకు నీరు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయాలని, ఇరువైపులా లైనింగ్ పనులు పూర్తి చేయాలని రైతులు ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సాగునీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని, ఇప్పుడు ఎడమ కాలువకు నీటి విడుదల చేసి 15 రోజులు గడిచినా పూడిక వల్ల కింది పొలాలకు నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాలువలను పూడిక తీయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సిఈ నాగేశ్వరరావు, ఈఈ లక్ష్మణ్ నాయక్‌కు సమస్యను వివరించారు. వారు స్పందిస్తూ.. తక్షణమే కాలువల పూడిక తీస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రెముడాల పరుశురాములు, రవి నాయక్, నాయకులు గోవింద్ రెడ్డి ఉన్నారు.



కోదాడలో నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల

- ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను గురువారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు. నవతెలంగాణ దినపత్రిక పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల జిల్లా బ్రాంచ్ ఇన్‌చార్జి గద్దపాటి రఘువరన్, నవతెలంగాణ యాడ్స్ ఇన్‌చార్జి పురుషోత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పుస్తకాన్ని బహూకరించారు. పబ్లిక్ క్లబ్ కమిటీ వారు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని సన్మానించారు. ముందుగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ చైర్మెన్ పట్టాభిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో చేస్తామని చెప్పారు. హైదరాబాద్ టు విజయవాడ బుల్లెట్ ట్రైన్ ఏర్పాటుకు మంత్రి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ముత్యాలు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, ప్రముఖ న్యాయవాది పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు, బాలసాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పబ్లిక్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ, భద్రారెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి

- బ్యాంకు ఉద్యోగికి విద్యుద్ఘాతం

నవతెలంగాణ- టేకులపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్‌బీఐ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి జరిగింది. సింగరేణి మండలం జేత్రాం తండాకు చెందిన కేలోత్ నరేష్ బ్యాంకులో ఎఫ్‌ఓఎస్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసేందుకు బ్యాంకు డాబాపైకి జెండా ఇనుప కర్ర తీసుకెళ్తుండగా హైటెన్షన్ 33/11 కె.వి లైన్ వైర్ తగిలి విద్యుద్ఘాతానికి గురయ్యారు. దీంతో శరీరం మొత్తం కాలిపోయి కింద పడిపోయాడు. గమనించిన బ్యాంకు మేనేజర్ కారులో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లారు.

హంతకులే సంతాపం తెలిపినట్టుంది

- సొంత నియోజకవర్గంలో సర్పంచ్ ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు మాట్లాడలే?
- ఆర్థిక సంఘం నిధులు రాక 20 నెలలైతే 8 నెలలు అనటం తప్పు
- పంచాయతీ నిధుల్ని తప్పుదోవ పట్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే :కేటీఆర్ ట్వీట్‌కు మంత్రి సీతక్క కౌంటర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేటీఆర్ తీరు హంతకులే సంతాపం పలికినట్టు ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) దెప్పిపొడిచారు. కేటీఆర్ ట్వీట్‌పై స్పందిస్తూ గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'మీ హయంలో పంచాయతీలకు నిధులు, సర్పంచ్‌లకు బిల్లులు ఏళ్ల తరబడి చెల్లింపులకు నోచుకోలేదు. అన్ని శాఖల్లో కలిసి రూ.72 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వారసత్వంగా వదిలిపోయారు. ఆ పాపాన్ని ఇప్పుడు మా ప్రభుత్వం మోయాల్సి వస్తున్నది. మీ అస్తవ్యస్త పాలనతో పల్లెలను నిర్లక్షం చేసి ఊపర్ షేర్వాణి, అందర్ పరేషానిలాగా మార్చారు. మీ ఏలుబడిలో తెలంగాణలో విజృంభిస్తున్న విష జ్వరాలు, పడకేస్తున్న ఏజెన్సీ పల్లెలు, ఆస్పత్రికి క్యూ కడుతున్న జనం, విష జ్వరాలతో ప్రభుత్వ ఆస్పత్రుల కిటకిట, ఏజెన్సీలో హెల్త్ క్యాంపులు, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో జ్వర బాధితుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు, విష జ్వరాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలరోజుల వ్యవధిలో 42 మంది మృతి వంటి కథనాలు పత్రికల్లో వందల సంఖ్యలో వచ్చినా మీరు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. మీ పాలనలో ఊర్లకు ఊర్లే విషజ్వరాల బారిన పడిన సంగతిని మర్చిపోయారా? మేం చేపట్టిన చర్యల వల్ల ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సాధారణంగా నమోదయ్యే కేసులు కంటే తక్కువే ఉన్నాయి. పారిశుధ్య, డ్రెయినేజీ నిర్వహణ, దోమల మందుకు, బ్లీచింగ్ పౌడర్ కు ఎక్కడా నిధుల కొరత లేదు.' అని స్పష్టం చేశారు. '20 నెలలుగా రాష్ట్ర ఆర్థిక సంస్థ నిధులు అందలేదని అంత పెద్ద అక్షరాలతో పత్రికలో రాస్తే..8 నెలలుగా రాష్ట్ర ఆర్థిక సంస్థ నిధులు ఇవ్వలేదని పచ్చి అబద్దాలను చెప్పడం మీకే చెల్లింది.

దేశానికి లౌకిక పౌరస్మృతి అవసరం

న్యూఢిల్లీ : 'యూసీసీపై సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో చర్చించింది. ఇప్పుడు ఉన్నది మతతత్వ పౌరస్మృతి. అది వివక్షను ప్రదర్శిస్తుంది. ఈ అంశంపై దేశంలో విస్తృత చర్చ జరగాలని నేను భావిస్తున్నాను. మతం ప్రాతిపదికన దేశాన్ని విభజించే చట్టాలకు ఆధునిక సమాజంలో స్థానం లేదని కూడా నేను అనుకుంటున్నాను' అని మోడీ తన ప్రసంగంలో చెప్పారు. గత 75 సంవత్సరాలుగా దేశ ప్రజలు మతతత్వ పౌరస్మృతి నీడన గడిపారని, ఇప్పుడు లౌకిక పౌరస్మృతి అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. అప్పుడు మాత్రమే మత ప్రాతిపదికన చోటుచేసుకునే వివక్ష నుండి మనం బయటపడతామని చెబుతూ దేశంలోని సాధారణ పౌరుల అభిప్రాయం కూడా ఇదేనని అన్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. ఉమ్మడి పౌరస్మృతిని అందించడం కంటే వివక్షాపూరితంగా ఉన్న చట్టాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎక్కువగా ఉన్నదని 21వ లా కమిషన్ తన సంప్రదింపుల పత్రంలో తెలిపింది. ప్రస్తుత దశలో యూసీసీ అవసరం లేదని, అది వాంఛనీయం కాదని కూడా లా కమిషన్ స్పష్టం చేసింది. దీనిపై మోడీ ఏమీ వ్యాఖ్యానించలేదు. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకొచ్చాయి. బీజేపీ పాలనలో ఉన్న ఉత్తరాఖండ్‌లో దాని అమలుపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయన్న విషయాన్నీ ఆయన దాట వేశాడు.



అంతా ఎన్నికల రాజకీయం

ప్రధాని తన ప్రసంగంలో మరో వివాదాస్పద అంశాన్ని కూడా ప్రస్తావించారు. అదే ఒకే దేశం...ఒకే ఎన్నిక. ఇటీవలి కాలంలో బీజేపీ తరచుగా ఈ పల్లవిని అందుకుంటోంది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక ఆలోచనకు మద్దతు ఇవ్వాల్సిందిగా ఈ ఎర్రకోట నుండి రాజకీయ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీని వెనుక జాతి యావత్తూ నిలబడడం చాలా ముఖ్యం. తరచుగా ఎన్నికలు వస్తే దేశంలో స్తబ్దత ఏర్పడుతుంది. ఇవాళ ప్రతి పథకం, ప్రతి కార్యక్రమం ఎన్నికల చక్రాలతో ప్రభావితం అవుతున్నట్లు కన్పిస్తోంది. ప్రతి చర్యకు రాజకీయ రంగు పులుముతున్నారు' అని మెడీ చెప్పారు.

బంగ్లాదేశ్ పరిణామాలపై ఆందోళన

ఒక పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై భారత్ ఆందోళన చెందుతోందని ప్రధాని తెలిపారు. ఆ దేశంలో హిందూ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన మోడీ మన దేశంలోని మైనారిటీలు...ముఖ్యంగా ముస్లిం సమాజంపై జరుగుతున్న దాడులపై మాత్రం మౌనం వహించారు. మన దేశంలో మైనారిటీల పరిస్థితిపై ఇటీవలి కాలంలో ఇతర దేశాలు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

అయ్యా, అప్పా సంస్కృతి లేదు

అవినీతిపై పోరుకు కట్టుబడి ఉన్నామని కూడా ప్రధాని తన ప్రసంగంలో స్పష్టం చేశారు. 'నేను అవినీతిపై యుద్ధం ప్రకటించాను. ఇందుకు నా పేరు ప్రతిష్టలు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నాకు తెలుసు. అయితే ఈ దేశం కంటే నా పేరు ప్రతిష్టలు పెద్దవేమీ కావు. అవినీతితో నా పోరు నిజాయితీతో కొనసాగుతుంది. అవినీతి అంటే భయపడే వాతావరణాన్ని సృష్టించాలని నేను కోరుకుంటున్నాను' అని చెప్పారు. గతంలో దేశంలో 'మై-బాప్ సంస్కృతి' ఉండేదని, ప్రజలు తమ అవసరాల కోసం ప్రభుత్వాన్ని ప్రాధేయపడాల్సి వచ్చేదని అన్నారు. అయితే ఇప్పుడలా లేదని తెలిపారు. 'అవినీతిని బహిరంగంగా కీర్తించే వారు ఉండేవారు. ప్రజలు అవినీతిని అంగీకరించేలా నిరంతరం ప్రయత్నాలు జరిగాయి' అని చెప్పారు.

రాచరికం నుండి రాజకీయాలకు విముక్తి

పశ్చిమ బెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై పాశవికంగా అత్యాచారం చేసి, హత్య చేసిన ఉదంతాన్ని మోడీ ప్రస్తావిస్తూ ఈ ఘటనపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహాన్ని తాను అర్థం చేసుకున్నానని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. రాజకీయ సంబంధాలు లేని లక్ష మంది యువతను ఎన్నికల రాజకీయాలలోకి తీసుకొని రావాలని యోచిస్తున్నా నని అంటూ రాచరికపు కబంధ హస్తాల నుండి రాజకీయాలకు విముక్తి కల్పించడమే దీని ఉద్దేశమని చెప్పుకొచ్చారు. ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాటల్లో మోడీ రికార్డు

మాటల్లో ప్రధాని మోడీ రికార్డు సృష్టించారు. ఎర్రకోటపై దేశ ప్రజలనుద్దేశించి ప్రధాని మోడీ ఏకంగా 98 నిమిషాల పాటు మాట్లాడి రికార్డు నమోదు చేసుకున్నారు. దీంతో ఆయన పేరిటే ఉన్న మునుపటి 94 నిమిషాల రికార్డును ఆయన బద్దలు కొట్టారు. 2014 - 65 నిమిషాలు, 2015 - 85 నిమిషాలు, 2016 - 94 నిమిషాలు, 2017 - 56 నిమిషాలు, 2018 - 83 నిమిషాలు, 2019 - 92 నిమిషాలు, 2020 - 86 నిమిషాలు, 2021 - 88 నిమిషాలు, 2022 - 83 నిమిషాలు, 2023 - 90 నిమిషాలు మాట్లాడారు. ప్రధాని మోడీ కంటే ముందు 1947లో జవహర్‌లాల్ నెహ్రూ 72 నిమిషాలు, 1997లో ఐకె గుజ్రాల్ 71 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు.

ఇక తక్కువ సమయం ప్రసంగాల విషయానికి వస్తే జవహర్ లాల్ నెహ్రూ 1954, 1966లలో 14 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇక మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఎర్రకోట నుంచి తక్కువ సమయం మాత్రమే ప్రసంగించారు. మన్మోహన్ సింగ్ 2012లో 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. 2002, 2003లో నాటి ప్రధాని వాజ్‌పేయి 25 నిమిషాలు, 30 నిమిషాల కంటే తక్కువ సమయం ప్రసంగాలు చేశారు. 2004-2014 మధ్యకాలంలో ఎర్రకోటపై పది సార్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మన్మోహన్ సింగ్‌ను ప్రధాని మోడీ అధిగమించారు. ప్రధాని మోడీ 11 సార్లు జెండాను ఎగురవేసి ఎక్కువ సార్లు జెండా ఆవిష్కరించిన ప్రధానుల్లో మూడో స్థానంలో నిలిచారు. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరా గాంధీ 16 సార్లు జెండా ఎగురవేసి మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.

ప్రతిపక్షనేత రాహుల్‌కు అవమానం

ఎర్రకోటపై జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో దశాబ్దకాలం తరువాత తొలిసారిగా ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అయితే ఈ వేడుకల్లో ఆయనకు అవమానం ఎదురైంది. ఆయన సీటును కేంద్రం చివరి వరుసలో ఏర్పాటు చేసింది. రాహుల్ కూడా చివరి వరుసలో ఒలింపిక్ పతాక విజేతలతో కలిసి కూర్చున్నారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ తెల్లటి కుర్తా-పైజామా ధరించి వేడుకకు హాజరయ్యారు. ఇండియా హాకీ జట్టు ఫార్వర్డ్ ప్లేయర్ గుర్జంత్ సింగ్ పక్కన కూర్చున్నారు. ముందు వరుసలలో మను భాకర్, సరబ్ జోత్ సింగ్ వంటి ఒలింపిక్ పతాక విజేతలు ఉన్నారు. ఒలింపిక్ కాంస్య విజేత హాకీ జట్టు సభ్యులు, దాని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పిఆర్ శ్రీజేష్ కూడా రాహుల్ గాంధీ కంటే ముందు వరుసలో కూర్చున్నారు. అయితే ప్రొటోకాల్ ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష నేతకు, క్యాబినెట్ మంత్రికి సమానమైన ర్యాంక్ ఉన్నవారికి ఎల్లప్పుడూ ముందు వరుసలో సీటు కేటాయిస్తూ ఉంటారు. ముందు వరుసలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, శివరాజ్ సింగ్ చౌహాన్, అమిత్ షా, ఎస్ జైశంకర్ ఉన్నారు.

దీంతో ప్రస్తుతం రాహుల్ గాంధీ సీటింగ్ ఏర్పాటు విషయమై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ శ్రేణులు తమ నేతను అవమానించారంటూ మండిపడుతున్నాయి. ఒలింపిక్ పతాక విజేతలకు ముందు వరుసలు కేటాయించడంతో కాంగ్రెస్ ఎంపీని వెనక్కి మార్చాల్సి వచ్చిందని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మార్చాల్సి వస్తే కేంద్ర మంత్రులకు కూడా వెనకనే సీటు కేటాయించి, ఒలింపిక్ విజేతలకు మరింత గౌరవం ఇవ్వొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రొటోకాల్ ప్రకారం లోక్‌సభ ప్రతిపక్ష నేతకు మొదటి వరుసలో సీటు ఇవ్వడం సాధారణంగా జరుగుతుంది. వాజ్‌పేయి హయాంలోనూ ఆ తరువాత బీజేపీ హయాంలోనూ.. అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న సోనియా గాంధీకి ఎప్పుడూ మొదటి వరుసలోనే సీటు కేటాయించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బీజేపీకి చెందిన ప్రతిపక్షనేతకు ముందు వరుసలో కేంద్ర మంత్రులతో సమానంగా సీటు కేటాయించేవారు. ఇప్పుడు మాత్రం ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సీటును చివరి వరుసలో ఏర్పాటు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రుణమాఫీపై మాటతప్పిన సీఎం రేవంత్

- బీఆర్ఎస్ హయాంలో 35 లక్షల మందికి రూ.లక్ష మాఫీ
- రూ.2 లక్షల మాఫీలో 22 లక్షల మంది రైతులేనా?
- కాంగ్రెస్ రుణమాఫీ అంతా అబద్ధమని తేలిపోయింది
- మీరు దగా చేస్తే రాజీనామా ఎవరు చేయాలి : ముఖ్యమంత్రికి హరీశ్‌రావు ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆయన ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టుగా ప్రవర్తించడం లేదనీ, ఇదే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ తొమ్మిదిన రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తామన్నారని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మరో నాటానికి తెరలేపారని పేర్కొన్నారు. ఆగస్టు 15 వరకు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామంటూ ఊదరగొట్టారని గుర్తు చేశారు. రూ.తొమ్మిది వేల కోట్లు కోత పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష రుణమాఫీ 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మందే ఉంటారా?, రూ.17,869 కోట్లు ఖర్చవుతుందా?అని ప్రశ్నించారు. రుణమాఫీ అంతా అబద్ధమని తేలిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ దగా చేసిందన్నది తేలిపోయాక రాజీనామా ఎవరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గానీ, తెలంగాణ చరిత్రలో గానీ ఇంతగా దిగజారిన సీఎం ఇంకెవరూ లేరని తెలిపారు.

అబద్ధం కూడా సిగ్గుపడి మూసీ నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేలా రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉందని పేర్కొన్నారు. ఆయన రైతు ద్రోహానికి మాత్రమే కాకుండా దైవ ద్రోహానికి పాల్పడ్డారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పునకు దైవ ద్రోహానికి తెలంగాణ మీద ఆగ్రహించొద్దని ముక్కోటి దేవుళ్లకు మొక్కుతున్నానని తెలిపారు. ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పారో, అక్కడికి త్వరలో తానే స్వయంగా వెళ్లి రేవంత్‌రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దంటూ ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పని చేద్దాం

- ఉన్నత లక్ష్యంతో భావి భారతాన్ని నిర్మిద్దాం : సీఎం సీపీఆర్ఓ అయోధ్యరెడ్డి
- స్త్రీ పురుష సమానత్వంపై అవగాహన అవసరం : ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్ వినయ్‌కుమార్
- బాలోత్సవ యూ ట్యూబ్ చానల్ ఆవిష్కరణలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డ్రగ్స్‌కు బానిసలై యువత తమ విలువైన జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని సీఎం సీపీఆర్ఓ బి అయోధ్యరెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవ కమిటీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'స్వాతంత్య్ర దినోత్సవం-సాంస్కృతిక వేడుకలు' నిర్వహించారు. ఈ సందర్భంగా బాలోత్సవ యూ ట్యూబ్ చానల్‌ను ఎస్ వినయ్‌కుమార్‌తో కలిసి అయోధ్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత పెరిగిందన్నారు. ఉన్నత లక్ష్యంతో భావి భారతాన్ని నిర్మించాలనీ, అందులో తెలంగాణ రాష్ట్రం కృషి విడదీయనిదిగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు. డ్రగ్స్ మహమ్మారితో తమ శక్తి యుక్తులను యువత నిర్వీర్యం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.



డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సర్కార్ వైపు నుంచి కృషి జరుగుతున్నదనీ, అందుకు విద్యార్థి, యువకులు ముందుండాలని కోరారు. రాష్ట్రంలో పదేండ్ల విధ్వంసం తర్వాత దాన్ని సరిచేసే పనిలో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని గుర్తు చేశారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న బాలోత్సవ కమిటీ కృషిని ఈ సందర్భంగా అభినందించారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బాలోత్సవ యూట్యూబ్ చానల్ ద్వారా పలు చైతన్యయుత కార్యక్రమాలతోపాటు స్త్రీ, పురుష సమానత్వాన్ని యువతలో పెంపొందించే కార్యక్రమాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చొక్కాపు వెంకటరమణ, టి టెన్ సీఈఓ సుందర్ శ్రీనివాస్,తెలంగాణ బాలోత్సవ కార్యదర్శి ఎస్ సోమయ్య, ఉపాధ్యక్షులు కె సుజావతి, బుచ్చిరెడ్డి, మమత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో రాజకీయ స్వాతంత్య్రం వచ్చిందే తప్ప సంపూర్ణ స్వాతంత్య్రం రాలేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆహార పంటలకు ప్రసిద్ధి, తిండి గింజల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్నప్పటికీ నూటికి 30 శాతం మంది ఆకలి, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పెరిగిన సంపద కొందరి చేతిలోనే పోగుపడుతుందనీ, నిరుద్యోగం, దారిద్ర్యం, పేదరికం పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్య్ర ఉద్యమ పోరాటంతో సంబంధం లేని వారు, త్రివర్ణ పతాకాన్ని గౌరవించని వారు, బ్రిటిష్ ప్రభుత్వానికి తొత్తులుగా పని చేసిన వారు దేశాన్ని పాలిస్తూ రాజ్యాంగ హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర



సీనియర్ నాయకులు పి.రాజారావు మాట్లాడుతూ స్వాతంత్య్ర ఫలాలు ప్రతి ఒక్కరికీ దక్కాలనీ, కానీ నేడు పౌర హక్కులకు, దేశ ఆర్థిక సార్వభౌమత్వానికి, సమైక్యతకు ముప్పు ఏర్పడిందనీ, వీటిని కాపాడుకునేందుకు ప్రజానీకం సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జె.వెంకటేష్ అధ్యక్షత వహించగా, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సుధాకర్, యాటల సోమన్న, ఎ.సునీత, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి, పది మందికి గాయాలు
- మృతుల్లో రెండు నెలల బాబు
- శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ వద్ద ఘటన

నవతెలంగాణ-శంషాబాద్



ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. 10మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో రెండు నెలల బాబు ఉన్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. శంషాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ కె.నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ కుటుంబం తుఫాన్ వాహనంలో యాదగిరిగుట్టకు వెళ్లి తిరుగు ప్రయాణమైంది. శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ వద్దకు రాగానే బాలెనొ వాహనం అతివేగంగా వచ్చి డస్టర్ కారును ఢీకొట్టి, దాన్ని తప్పించబోయి తుఫాన్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దాంతో తుఫాన్ వాహనంలోని డ్రైవర్ తాజ్(40), మహిళ వరాలు (43) అక్కడికక్కడే మృతిచెందారు. తుఫాన్ వాహనంలో ఉన్న మరో పది మందికిపైగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగ్రాతులను ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో రెండు నెలల బాబును ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారు, గాయపడిన వారంతా ఒకే కుటుంబం. విషయం తెలుసుకున్న ఏపీపీ కేఎస్‌రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



రెండు క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీరు విడుదల

- శ్రీశైలం జలాశయం నుంచి 63,123 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఎన్ఎస్‌పీ అధికారులు రెండు క్రస్ట్ గేట్లను ఐదడుగుల మేర ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 63,123 క్యూసెక్కుల వరద వస్తోంది. గురువారం ఉదయం 6 గంటలకు రెండు గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. ఆ తర్వాత వరద ప్రవాహం పెరగటంతో 7గంటలకు మరో 2 గేట్లు ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఉదయం 10 గంటలకు మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తం 6 గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాయంత్రం 6గంటలకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో నాలుగు గేట్లను మూసేసి.. రెండు గేట్ల ద్వారానే నీటి విడుదల కొనసాగిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 590 అడుగుల వద్ద నీరు నిల్వ వుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 7518 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 63,125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కొరవడిన భద్రత

బయటి వ్యక్తుల చేతుల్లోకి సెక్యూరిటీ

నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఏకపక్ష నిర్ణయాలు

వైద్యసిబ్బందిపై తరచూ దాడులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాస్పత్రులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో భద్రతకు సంబంధించి వైద్య సంఘాలు, నిపుణులు చేస్తున్న సూచనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా దాడులు పునరావతమవుతున్నాయి. ప్రతీ రోజు ఏదో ఒక చోట దాడి, లైంగిక దాడి ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వాస్పత్రులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైద్య సంఘాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన వైద్య సంఘాల అభిప్రాయాలను, సూచనలను మోడీ సర్కార్ స్వీకరించడం లేదు. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై లైంగిక దాడి ఘటన వంటివి వెలుగు చూసిన సందర్భాల్లో హడావుడిగా కొన్ని సూచనలు చేసి సర్కారు చేతులు దులుపుకుంటున్నది. దీంతో వైద్యులు, ముఖ్యంగా మహిళా వైద్య సిబ్బంది భద్రత నిత్యం ఒక ప్రశ్నలాగే మిగిలిపోతున్నది.

ప్రభుత్వాస్పత్రులు, వైద్య కళాశాలల్లో తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డాక్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైద్య కళాశాలల్లో థియరీ నేర్చుకుని ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో భాగంగా ఆయా బోధనాస్పత్రుల్లో విధులు నిర్వహించే మహిళా సిబ్బందికి రవాణా పెద్ద సమస్యగా మారుతున్నది. నైట్ షిఫ్టుల్లో విధులు నిర్వహించి ఆస్పత్రి నుంచి కళాశాలకు వెళ్లే క్రమంలో భయపడుతూ వెళ్లాల్సి వస్తున్నదని పలువురు మహిళా వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో వారు సొంత వాహనాలపై ఒంటరిగానే వెళ్లాల్సి వస్తోంది. ఇలాంటి సమయాల్లో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య సిబ్బందికే కాకుండా పలు సందర్భాల్లో రోగుల సహాయకులకు భద్రత లేకపోవడం ఇబ్బందిగా మారుతున్నది. వారు వేధింపులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో సెక్యూరిటీని పొరుగు సేవలకు అప్పగించడం కూడా ఇలాంటి ఘటనలు జరగడానికి ప్రధాన కారణంగా ఉంటోంది. ప్రభుత్వ యాజమాన్యంలోనే సెక్యూరిటీ వ్యవస్థ ఉండాల్సిన అవసరముందని నిపుణులు సైతం సూచిస్తున్నారు.

సెక్యూరిటీని పొరుగుసేవలకు అప్పగించడంతో ఆయా ఏజెన్సీలు, కాంట్రాక్టర్లే సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకుంటున్నారు. ఈ నియామకాల్లో ఆయా కాంట్రాక్టర్లు, ఏజెన్సీలకు నచ్చితే చాలు. ఆస్పత్రికి, మెడికల్ కాలేజీకి సెక్యూరిటీ కల్పించగలిగిన అర్హతలు ఉన్నాయా? లేదా? అనే విషయాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఆస్పత్రులకు, మెడికల్ కాలేజీలకు వచ్చి, పోయే వ్యక్తులపై తగినంత నిఘా కూడా ఉండటం లేదనీ, అది లేకపోవడంతోనే దుర్ఘటనలు జరగడానికి కారణమవుతున్నాయని వైద్యులు వాపోతున్నారు.

రాష్ట్రంలోనూ గతంలో గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ తదితర ఆస్పత్రుల్లో వైద్యులపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే.



మార్గదర్శకాలను జారీ చేయాలి

విధాన నిర్ణయాల్లో అందరిని భాగస్వాములు చేయాలి : డాక్టర్ కిరణ్ మాదాల



ప్రభుత్వాస్పత్రుల్లో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం సెక్రెటరీ జనరల్ డాక్టర్ కిరణ్ మాదాల డిమాండ్ చేశారు. దాడుల నివారణకు పటిష్టమైన చట్టం, మౌలిక సౌకర్యాల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్ఎంసీ విధాన నిర్ణయాలు తీసుకునే ముందు వైద్యవ్యవస్థలో భాగస్వాములందరి సలహాలు, సూచనలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఉన్న కొంత మంది వైద్యులతో వేసిన కమిటీ నిర్ణయాలు గల్లీల్లోని వైద్యవ్యవస్థకు పనికి రావడం లేదని విమర్శించారు. సమస్య వచ్చినప్పుడు దిద్దుబాటు చర్యలే తప్ప, మళ్లీ సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

థాయిలాండ్ కొత్త ప్రధాని పెటాంగ్‌టార్న్ షినవ్రత

- నేడు పార్లమెంట్ ఓటు

బ్యాంకాక్ : థాయిలాండ్ మాజీ ప్రధాని తక్సిన్ షినవ్రత కుమార్తె పెటాంగ్‌టార్న్ షినవ్రత కొత్త ప్రధానిగా నియమితులు కానున్నారు. ఆమె పార్టీ, సంకీర్ణ భాగస్వాములు గురువారం ఈ విషయం వెల్లడించారు. నైతిక ఉల్లంఘనకు పాల్పడ్డారనే అభియోగాలపై ప్రధాని శ్రేట్టా తవిసిన్‌ను పదవి నుండి కోర్టు తొలగించిన నేపథ్యంలో కొత్త ప్రధాని నియామకం అవసరమైంది. పెటాంగ్‌టార్న్ అభ్యర్థిత్వాన్ని ఆమె పార్టీ పాపులిస్ట్ ఫూ థాయి ప్రధాన కార్యదర్శి సొరవాంగ్ ప్రకటించారు. ఆ వెంటనే గురువారం పత్రికా సమావేశం పెట్టి పాపులిస్ట్ ఫూ థాయి నేతృత్వంలోని 11 పార్టీల సంకీర్ణం నేతలు ఆమెకు మద్దతు ప్రకటించారు. తనకు మద్దతునిచ్చిన సంకీర్ణ భాగస్వాములకు ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి సిద్ధంగా వున్నానన్నారు. ఆర్థిక సంక్షోభం నుండి తన దేశాన్ని బయటపడవేయడానికి కృషి చేస్తామన్నారు. పార్లమెంటరీ ఓటులో పెటాంగ్‌టార్న్ అభ్యర్థిత్వాన్ని ఆమోదం లభిస్తే షినవ్రత కుటుంబం నుండి మూడో నేత కానున్నారు. థాయిలాండ్ రెండో మహిళా ప్రధాని కానున్నారు. శుక్రవారం పార్లమెంట్ సమావేశం కానుంది. శ్రేట్టా తవిసిన్ అంటే తనకు గౌరవం వుందని, ఆయనకు జరిగింది దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా దేశం ముందుకు సాగాల్సిందేనని అన్నారు.

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కదులుదాం : ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో మెరుగైన తెలంగాణ నిర్మాణం కోసం కలిసి ముందుకెళదామని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని టీజేఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు దేశంలో ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జపాన్ ప్రధాని కిషిదా రాజీనామా



టోక్యో : వచ్చే నెల్లో పదవి నుండి వైదొలగనున్నట్లు జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదా బుధవారం ప్రకటించారు. దశాబ్దాల తరబడి నిరంతరాయంగా దేశాన్ని పాలించిన పాలక లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) నాయకత్వ ఎన్నికలు వచ్చే నెల్లో జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో విజేత కొత్త ప్రధాని కానున్నారు. పార్టీ చీఫ్‌గా మరోసారి పోటీ చేయాలని తాను కోరుకోవడం లేదని కిషిదా చెప్పారు. పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో ఎల్‌డిపి మారుతోందని ప్రజలకు చూపించాల్సిన అవసరముందని, అందుకోసం తాను పదవి నుండి తప్పుకుంటున్నానని ఆయన విలేకర్లతో చెప్పారు. పారదర్శకంగా ఎన్నికలు జరగాలని, స్వేచ్ఛగా చర్చ జరగడం కూడా ముఖ్యమని చెప్పారు. పెరుగుతున్న ధరలు, అనేక కుంభకోణాల కారణంగా కిషిదా పార్టీ పోల్ రేటింగ్స్ బాగా పడిపోయాయి. ఆర్థిక వ్యవస్థ ఉద్దీపన కోసం 17లక్షల కోట్ల యెన్‌లతో ప్యాకేజీని ప్రకటించినా ఫలితం లేకపోయింది. ప్రజల్లో ఆయన పాపులారిటీ ఏ మాత్రమూ పెరగలేదు.

నిమ్స్‌లో పంద్రాగస్టు వేడుకలు.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప జాతీయజెండాను ఆవిష్కరించారు. ఆస్పత్రిలో ఉత్తమ సేవలందిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందికి ఆయన పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది 20 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం : ఆర్.ఎం.డోబ్రియాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత ఏడాది 20 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకెళుతున్నామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం. డోబ్రియాల్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవడం సమరయోధులకు దక్కే నిజమైన గుర్తింపు అని చెప్పారు. అటవీశాఖకు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో భాగంగా గుర్తింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేశారు.

అప్పులు సరే.. తిరిగి ఎలా తీరుస్తారు ?

ఆర్డీసీకి బ్యాంకర్ల సూటి ప్రశ్న

- సొంత ఆదాయ మార్గాలు అన్వేషించాలంటూ ఆర్‌బీఐ మెలిక
- అధికారుల కసరత్తు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్





దేశంగానీ, రాష్ట్రం గానీ అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాలు కీలకం. ప్రధానంగా రోడ్లు అత్యంత ప్రధానం. రోడ్లను బాగు చేయాలంటే నిధులు కావాలి. అరకొర పనులు జరుగుతున్నా, అవి సరిపోవు. భారీఎత్తున పాత రోడ్లకు మరమ్మతులు చేయడం, కొత్త వాటిని నిర్మించడం చేయాల్సిందే. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాణ్యమైన రోడ్లను వేయడం ద్వారా అత్యుత్తమ రవాణా సదుపాయాలు కల్పించాలంటే భారీ పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) చురుగ్గా అడుగులు వేసేందుకు ప్రయత్నిస్తున్నది. అయితే ఇందుకు నిధులు ప్రధాన అడ్డంకిగా మారాయి. బ్యాంకుల నుంచి అప్పులు చేసైనా సరే రోడ్లను అభివృద్ధి చేయాలని ఆర్డీసీ పాలకవర్గం భావిస్తున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా నివేదిక పంపినట్టు తెలిసింది. వాణిజ్య బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని రోడ్ల అభివృద్ధికి అనుమతించడంతోపాటు కౌంటర్ గ్యారంటీ ఇవ్వాలని కోరినట్టు సమాచారం. ఇప్పటికే పాలకవర్గం, అధికారులు బ్యాంకర్లను సంప్రదించారు. ఆర్డీసీ సంస్థకు అప్పులు ఇవ్వడానికి బ్యాంకర్లు సంసిద్ధత వ్యక్తం చేసినా తిరిగి ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ముందడుగు పడటంలేదు. దీంతో అప్పులు ఇచ్చే విషయంలో బ్యాంకర్ల సందేహాలు, ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పాలో ఆర్డీసీకి పాలుపోవడం లేదు.

కేంద్రం సహాయ నిరాకరణ

రాష్ట్రాల అధికారాలు, నిధుల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరితో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పులు తీసుకునే అంశంలో ఆర్థిక ఆంక్షలు పెట్టడం ఒకటైతే, జీఎస్టీ పన్ను నిధులు వెనక్కి పంపడంలో తీవ్ర జాప్యం మూలంగా రాష్ట్రాలకు తీవ్రంగా నష్టం జరుగుతున్నది.

ఆర్‌బీఐ అనుమతి

రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధితోపాటు నిర్మాణాల కోసం అప్పులు తీసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అనుమతి ఇచ్చిందని ఆర్డీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఆర్డీసీ ఇదివరకు తీసుకున్న రుణంతో రాష్ట్రంలోని పలు రోడ్లను అభివృద్ధి చేయడం, రుణం, దాని వడ్డీ చెల్లింపులు కూడా సక్రమంగా చెల్లించిన చరిత్ర ఉండటంతోనే ఆర్‌బీఐ అనుమతి లభించినట్టు ఆర్డీసీ అధికారులు అంటున్నారు. అయితే, గతంలో ఆర్డీసీ రుణాలను ప్రభుత్వమే చెల్లించగా, ప్రస్తుతం ఆ విధానంపై రిజర్వు బ్యాంకు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ప్రభుత్వం చెల్లించకుండా కార్పొరేషనే నేరుగా ఆదాయ వనరులను సమకూర్చు కోవడం ద్వారానే అప్పులు తీర్చాలనే మెలిక పెట్టినట్టు తెలిసింది. అప్పు ఇచ్చేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఒక్కటే సరిపోదని, కార్పొరేషన్ నుంచి సొంత ఆదాయం ఏంటో చూపించాలని ప్రపంచ బ్యాంకు తరహా నిబంధనలను పెట్టినట్టు తెలుస్తోంది. దీంతో ఆర్డీసీకి సొంత ఆదాయ మార్గాలను అన్వేషించేందుకు అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. గత ఆర్డీసీ బోర్డు సమావేశంలో కూడా ఇదే విషయంలో చర్చ జరిగినట్టు తెలిసింది. అయితే, ఆదాయ మార్గాలను అన్వేషించడం, ఆ మేరకు ప్రభుత్వ అనుమతి తీసుకోవడం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో కాకుండా సొంత నిధులతో చెల్లింపులు చేసేలా కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు బ్యాంకుల ప్రతిపాదనలు, అభ్యంతరాలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఆర్డీసీ తీసుకున్న లోన్ ఎంత?

ఆర్డీసీ ఇంతకుముందు రోడ్ల అభివృద్ధికి రెండు విడతలుగా రూ.2600 కోట్ల రుణం తీసుకుంది. వీటికి సంబంధించిన అసలు, వడ్డీ క్రమంగా చెల్లిస్తూ వస్తున్నది. అప్పు తీర్చడంలో ఆర్డీసీ ట్రాక్ రికార్డు బాగుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఆర్బీఐ నుంచి అనుమతి వచ్చిన నేపథ్యంలో అయా ప్రభుత్వ బ్యాంకుల నుంచి మరో రూ.800 కోట్లు రుణం తీసుకోవాలని ఆర్డీసీ గతంలో జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయించింది. బ్యాంకుల నుంచి రుణం ఇస్తే, గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులు ఎన్ని నిర్మించాలన్న అంశాలపై అధికారులు ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేసుకున్నారని సమాచారం.

ఆదాయ మార్గాలివే ?

ఆర్డీసీ సొంతంగా ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలనీ, అందుకు కొన్ని విధానాలు మార్చుకోవాల్సి ఉంటుందని ఆ శాఖ ఉన్నతాధికారుల మధ్య చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఉదాహరణకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆర్డీసీ సంస్థ పెట్రోల్, డీజిల్‌పై వేసే సెస్ నుంచి ప్రతి లీటర్‌కు ఒక రూపాయిని ఆర్డీసీ ఖాతాలో జమ చేస్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల ఆర్డీసీలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయనేది అధికారుల భావన. దీంతో రహదారుల నిర్మాణం, నిర్వహణ వాటికి మరింత సులభమవుతుందని మన రాష్ట్ర శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మన రాష్ట్రంలో అలా చేయాలంటే అందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రుణాలు రావాలన్నా ఆర్డీసీ ఆర్థికంగా పరిపుష్టిని సాధించాలన్న ఇదే కీలకమైన మార్గమని అభిప్రాయ పడుతున్నారు. అప్పులు తీసుకునే విషయమై త్వరలో సర్కారు నుంచి స్పందన వస్తుందనే ఆశాభావంతో ఆర్డీసీ అధికారులు ఉన్నారు.

సిస్కోలో 6,000 మందిపై వేటు..

- ఈ ఏడాదిలో 1.30 లక్షల పైగా కోతలు



న్యూయార్క్ : టెక్నాలజీ కంపెనీల్లో ఉద్యోగాలకు భద్రత కరువయ్యింది. పొదుపు చర్యల్లో భాగంగా వరుసగా ఉద్వాసనలకు పాల్పడుతున్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో మందగమనం సంకేతాలకు తోడు కృత్రిమ మేధా (ఎఐ)పై దృష్టి సారిస్తున్న నేపథ్యంలో కోతలకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా అమెరికన్ టెక్ దిగ్గజం సిస్కో దాదాపు 6,000 మంది ఉద్యోగులపై వేటు వేసింది. దీంతో 2024లో రెండో సారి తొలగింపులకు పాల్పడినట్లయ్యింది. ఇంతక్రితం గడిచిన ఫిబ్రవరిలో 4,000 మందికి ఉద్వాసన పలికింది. సిస్కో తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో ఏడు శాతం ఉద్యోగులను తగ్గించాలని యోచించినట్లు ఆ కంపెనీ తాజాగా యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజీ కమిషన్ (ఎస్ఇసి) చేసిన ఫైలింగ్‌లో వెల్లడించింది. కీలక వృద్ధి అవకాశాలలో పెట్టుబడి పెట్టడానికి, వ్యాపారంలో మరింత సామర్థ్యాలను పెంచుకోవడానికి పునర్నిర్మాణ ప్రణాళికను చేపట్టనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులను ఇంటికి పంపిస్తోన్నట్లు వెల్లడించింది. ఇది తమ మొత్తం ఉద్యోగుల్లో ఏడు శాతానికి సమానమని తెలిపింది.

ఉద్వాసనలు సహా ఇతర పొదుపు చర్యల ద్వారా ఒక్క బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8300 కోట్లు) ఖర్చులను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఎస్ఇసికి సిస్కో సమాచారం ఇచ్చింది. ఎఐ స్టార్టప్‌ల్లో ఒక్క బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొంది. ఎన్‌విడియాతో కలిసి ఎఐ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. సైబర్ సెక్యూరిటీపై కూడా కీలక దృష్టి సారించినట్లు వెల్లడించింది. 2024 ప్రారంభం నుంచి టెక్ పరిశ్రమల్లో వేగంగా ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. ఈ నెల ప్రారంభంలోనూ ఇంటెల్ దాదాపు 15,000 ఉద్యోగాల కోతలను ప్రకటించింది. ఇటీవలే మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్ మరియు మరెన్నో సహా పెద్ద టెక్ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగ కోతలకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే సిస్కో రెండో దశ ఉద్వాసనలను ప్రకటించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 397 కంపెనీలు 1,30,482 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించాయని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ ఇటీవల గణంకాలను వెల్లడించింది. ఉద్వాసనలు తగ్గుముఖం పట్టకపోవడంతో ఏ క్షణం తమ ఉద్యోగాలకు ఎసరు వస్తుందోనని టెకీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

- వడ్డీ రేట్లలో 0.10 శాతం పెంపు



న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్లతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న రుణగ్రహీతలపై స్టేట్ బ్యాంక్ మరింత భారం వేయనుంది. దేశంలో దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ తాజాగా రుణాలపై వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో వరుసగా మూడో మాసంలోనూ వడ్డీ రేట్లు పెంచినట్లయ్యింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లు ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చాయి. మూడేళ్ల కాలవ్యవధికి ఎస్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్ఆర్) 9.10 శాతానికి పెరిగింది. ఇంతకుముందు ఇది తొమ్మిది శాతంగా ఉంది. ఎంసిఎల్ఆర్ అనేది ఒక బ్యాంకు రుణాలపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు. దీని కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు ఇవ్వలేవు. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్‌ను 8.10 శాతం నుంచి 8.20 శాతానికి చేర్చింది. నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45 శాతం నుంచి 8.5 శాతానికి చేర్చింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.85 శాతానికి, ఏడాది లెండింగ్ రేటు 8.85 నుంచి 8.95 శాతానికి, రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 9.05 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 9.1 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐ గత జూన్ నుంచి కొన్ని టెన్యూర్‌లలో 30 బేసిస్ పాయింట్ల (0.30 శాతం) వరకు ఎంసిఎల్ఆర్‌ను పెంచింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లతో సిబిల్ స్కోర్ ఆధారంగా గృహ, వాహన, రిటైల్, వ్యక్తిగత రుణాలపై 8.50 శాతం నుంచి 9.65 శాతం వరకు రేట్లను వసూలు చేయనుంది.


ఇ-బైక్‌ను ఆవిష్కరించిన ఓలా ఎలక్ట్రిక్

- ప్రారంభ ధర రూ.79వేలు



బెంగళూరు : ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ఓలా గురువారం ఇ-బైకును విడుదల చేసింది. రోడ్‌స్టర్ పేరుతో దీన్ని ఆవిష్కరించింది. దీని ప్రారంభ ధరను రూ.74,999గా ప్రకటించింది. రోడ్‌స్టర్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. రోడ్ స్టర్, డ్స్టర్ ఎక్స్, డ్స్టర్ ప్రో పేరిట అందుబాటులోకి తెచ్చింది. వీటిలో మళ్లీ వేర్వేరు సబ్ వేరియంట్లు ఉన్నాయి. ఈ కంపెనీ నుంచి వస్తున్న తొలి మోటార్ సైకిల్ ఇదే కావడం విశేషం. ఇందులో మూడు బ్యాటరీ ప్యాక్స్ ఉన్నాయి. 2.5 కిలోవాట్ బ్యాటరీ వేరియంట్ ధర రూ.74,999గా కంపెనీ నిర్ణయించింది. ఇక 3.5కిలోవాట్ వేరియంట్ ధర రూ.85,999గా, 4.5కిలోవాట్ వేరియంట్ ధర రూ.99,999గా ప్రకటించింది. సింగిల్ ఛార్జ్‌తో గరిష్ఠంగా 200 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. గంటకు గరిష్ఠ వేగం 124 కిలోమీటర్లుగా ఉంది.

రష్యా నుంచి 2.8 బిలియన్ డాలర్ల చమురు దిగుమతి



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే చమురు వినియోగంలో మూడో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్.. ఈ ఏడాది జులైలో రష్యా నుంచి 2.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2300 కోట్లు) విలువ చేసే చమురును దిగుమతి చేసుకుంది. రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతుల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. దిగుమతి చేసుకున్న చమురుతో పెట్రోల్, డీజిల్‌ను రిఫైన్ చేస్తున్నారు. రష్యా చమురు ఎగుమతుల్లో చైనా 47 శాతం, భారత్ 37 శాతం, యూరోపియన్ యూనియన్ 7 శాతం, టర్కీ 6 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి.

పభుత్వాస్పత్రుల్లో కొనసాగిన డాక్టర్ల నిరసనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాస్పత్రుల్లో, మెడికల్ కాలేజీల్లో తగిన భద్రత కల్పించాలని కోరుతూ గురువారం డాక్టర్లు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆస్పత్రుల్లో తమ నిరసన కొనసాగించారు. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నిమ్స్ తదితర ఆస్పత్రులతో పాటు వివిధ జిల్లా ఆస్పత్రుల్లోనూ ధర్నాలు, నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఉస్మానియా ఆస్పత్రిలో "హ్యాపీ ఇండిపెండెన్స్ డే??" అంటూ ముగ్గులేసి కేంద్ర ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరోవైపు నిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది రోడ్డుపైకి వచ్చి కొద్ది సేపు రాస్తారోకో నిర్వహించి లైంగికదాడి, హత్యకు గురైన మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం గాంధీ ఆస్పత్రిలో వైద్యులు ఆస్పత్రికి బయటికి వచ్చి పద్మారావునగర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రజలు తమ పోరాటానికి మద్దతివ్వాలని వారు కోరారు. అందుకే ఆస్పత్రి బయట ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ప్రాణాలు నిలిపే వైద్యుల మాన, ప్రాణాలకే రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎవరికి రక్షణ కల్పిస్తాయని వారు ప్రశ్నించారు. తమ డిమాండ్లను ఒప్పుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం ఆగస్టు 16, 2024 www.navatelangana.com

రఘునాథ్ కుటుంబానికి సీపీఐ(ఎం) ప్రగాఢ సానుభూతి..



నవతెలంగాణ-ధూల్ పేట్
జియగూడ ఇందిరా నగర్ బస్తీ కమిటీ పూర్వ అధ్యక్షులు ఎం.టీ. రఘునాథ్ అలియాస్ రఘుపతి అంత్యక్రియల్లో సీపీఐ (ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, స్థానిక నాయకు లు డి.సాంబయ్య, జి. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వారి కుమారులు గోపి, వెంకటేష్‌లను కలిసి సీపీఐ(ఎం) తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న



నవతెలంగాణ-ముషీరాబాద్
ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న అన్నారు. అమన్ వేదిక హెూమ్ (ఫర్ గర్ల్స్)లో లేళ్ల వీర వెంకట కృష్ణ ,మహేశ్వరి కనిష్ట పుత్రిక గీతిక గాయత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు నిత్యవసర సరుకులు స్టేషనరీ సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.సంపత్ కుమార్, ప్రభాత్ కుమార్, అనంతకృష్ణ, వీర వెంకటకృష్ణ, మహేశ్వరి, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు పాస్..ఫెయిల్ రెండూ స్వీకరించాలి'

- ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల్లో పాసైన, ఫెయిల్ అయిన ఫలితాలను సవ్వుతూ స్వీకరించాలని, వీటిపై విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురి కావాల్సిన అవసరం లేదని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్ సూచించారు. గురువారం హిమాయత్ నగర్ లోని చైతన్య హబ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు 'కెరీర్ అండ్ బిహేవియరల్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్ష ఫలితాలు తారుమారు అయినంత మాత్రాన తదుపరి సప్లమెంటరీ ఉందని, దానిలో మంచి ఫలితాలు పొందవచ్చునని గమనించుకోవాల్సిన అవసర ముందన్నారు. ఆత్మ న్యూనత భావంతో విద్యార్థులు దిగులు చెందవలసిన అవసరం లేదని, మీ ఆత్మ విశ్వాసమే మీకు శ్రీరామ రక్ష అని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా యోగా, ప్రాణామయం, మెడిటేషన్‌లపై ధ్యాస పెట్టవలసిన అవసరం ఉందని, నచ్చిన వారితో తమలోని భావాల్ని చెప్పుకోవాలని, కుటుంబ సంబంధాలు ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా ఉండేట్లు చూసుకోవాలని సూచించారు. ఎంత మంది విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయి జీవితం పట్ల విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు తమ అందమైన జీవితాన్ని అర్ధాంతరంగా ముగించొద్దని, జీవితం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహానీయుల త్యాగాలను కాపాడుకుందాం



నవతెలంగాణ-అంబర్‌పేట:
స్వాతంత్ర్యం కోసం మహానీయులు చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ, వాటిని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్, నల్లకుంట సిటిజన్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు రాజీవ్ అన్నారు. నల్లకుంట స్ట్రీట్ నెం.14 లో నేడు జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై, జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజీవ్ మాటాడుతూ యువత ముందుకు వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని, మహానీయుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకోసం పాటుపడాలన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు అందరూ కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. ఎన్‌సీపీ అడ్వైజర్ డా. జయాసూర్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ ముందుకు పోవాలని, ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలను, దేశభక్తిని, తెలుగు భాషాను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్, ఎన్‌సిపి ఉపాధ్యక్షులు భవాని శంకర్ స్వాతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, రిటైర్డ్ సీతఃరామకృష్ణారావు, సుహాస్, అరుణ్ కుమార్, విలాస్ రావు, శ్రీనివాసరావు, అశ్విన్, హర్ష, రమణ, వీరయ్య, శాస్త్రి, గోపాల్, వేణు గోపాల్, ఉత్తమ్, కిరణ్, శివపాల్, సుజిత్, శివకుమార్, సోమశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

'దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర లేదు'

- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ, ఆ పార్టీ నేతలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నట్లు దేశ చరిత్రలో లేని వారు నేడు చరిత్రను వక్రీకరించి తామే నిజమైన దేశ భక్తులుగా కేవలం ఓట్ల కోసం మార్కెటింగ్ చేసుకోవడం దుర్మార్గమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ దుయ్యబట్టారు. గురువారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డాక్టర్ దిడ్డి సుధాకర్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ ప్రజలకు హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, మన స్వాతంత్ర్య పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఏ.మజీద్, మహిళా విభాగం అధ్యక్షులు జిల్లోజు హేమ, యువజన విభాగం అధ్యక్షులు మల్లంగి విజయ్, దివ్యంగా విభాగం అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధులు జావేద్ షరీఫ్, ఫణిసుందర్, నేతలు ఎహసాన్ అబ్బాస్, ఎండి.సోహైల్, కొడంగల్ శ్రీనివాస్, ఎస్.ఎన్.రెడ్డి, సతీష్, సలావుద్దీన్, శివ, జైసింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ వివక్షపూరిత విధానాలు దేశానికి హానికరం'



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్
అట్టడుగు వర్గాలపై వివక్ష, శత్రుత్వం, హింసను ప్రేరేపించడం వంటి బీజేపీ వివక్షపూరిత విధానాలు దేశానికి హానికరమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం హిమాయత్ నగర్, ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవాలలో వి.ఎస్.బోస్ పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం, దాని ఆదర్శలు భారతదేశ పురోగతికి కారణమని, అలాంటి భారత రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు ధ్వంసం చేయడానికి పూనుకోవడం సిగ్గుచేటని, దీంతో పాటు ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులను కాలరాయడం ప్రమాదకరమన్నారు. అనంతరం సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి మాట్లాడుతూ పేదరికం, నిరుద్యోగం, కార్మిక, రైతుల సంక్షేమం వంటి సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన మతతత్వ అజెండాను అమలు చేయడం కోసం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, నేతలు ఆర్.బాలకృష్ణ, కళ్యాణ్, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు, సమగ్రతకు కృషి చేయాలి

- పర్యావరణ వేత్త డాక్టర్ జయసూర్య



నవతెలంగాణ-ముషీరాబాద్
స్వాతంత్ర్యం కోసం మహానీయులు చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ, వాటిని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని పర్యావరణవేత్త డా. జయాసూర్య అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని హైదరాబాద్ జిందాబాద్ కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జయ సూర్య హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానీయుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకోసం పాటుపడాలన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరయ్య, నాయకులు శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, రాజమౌళి, సంగీత, మేఘన, అస్మిత, సుకుమార్, ఏం శ్రీనివాసరావు, గోపాల్, రమేష్, శంకరయ్య, బబ్లు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

దయారా మార్కెట్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ముషీరాబాద్
భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొ కేర్ ఆధ్వర్యంలో గురువారం రాంనగర్ దయారా మార్కెట్ బంధన్ ఫంక్షన్‌హాల్ వద్ద ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వైద్య శిబిరంలో బీఎండీ, పీఎఫ్‌టీ, జీఆర్‌బీఎస్, వెయిట్, బీపీ , ఎస్‌పి02 ఈసిజి తదితర వైద్య పరీక్షలను చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేశారు. ప్రొ కేర్ వైద్యులు డాక్టర్.మహ్మద్ వసీమ్, డాక్టర్.జె.వినోద్ కుమార్, డాక్టర్.మహ్మద్ అబ్దుల్ రావూఫ్ లు మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 50 శాతం రాయితీతో అన్ని రకాల లాబ్ పరీక్షలను చేస్తామన్నారు. ప్రొ కేర్ వైద్యులు డాక్టర్.మహ్మద్ వసీమ్, డాక్టర్.జె.వినోద్ కుమార్, డాక్టర్.మహ్మద్ అబ్దుల్ రావూఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో మౌలనా ఫసి నద్వి, మహ్మద్ లతీఫ్, మహ్మద్ ఖాజా, ఇమ్రాన్ ఖురేషి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జైసింహా, షేక్ అబ్దుల్లా సాహిల్, కొండా శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, మహ్మద్ అలీ, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ



నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి ఆర్ఎంఓ డాక్టర్ నజియా నౌషిన్ సిద్దిఖా, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీలత, డాక్టర్ క్రాంతి కిరణ్, వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోషామాల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ శేఖర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ దూత్, ఆర్‌ఏ వినోద్ కుమార్, ఆలం, అశోక్ హనుమంత తదితరులు పాల్గొన్నారు.



కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో
కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సాధన, డాక్టర్ సంతోష్ బాబు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సౌజన్య దేవి, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బేగంబజార్‌లో..

బేగం బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానీపూర క్లస్టర్ ఎస్‌పిహెచ్ఓ డాక్టర్ శశికళ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కుమార్, డిఓ శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అబిడ్స్‌లోని జీహెచ్ఎంసీ గోషామాల్ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రబోధ్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, మోహన్ గౌడ్, గోవింద రావు, నరేష్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మంగళ్ హాట్ వనస్థలి స్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన వనస్థలి స్కూల్స్ చైర్మెన్ ఆర్ అంకిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు.



నవతెలంగాణ-అంబర్‌పేట
యంగ్ మాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, నాయకులు యశ్వంత్, పెంటం రాజు, తిరుపతి గుప్తా, తదితర నాయకులు పాల్గొన్నారు.



నల్లకుంట నరసింహ బస్తీలో

నల్లకుంట నరసింహ బస్తీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి లకుపతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, చందు పటేల్, తదితర నాయకులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సీనియర్ నాయకులు సదానందు, బబ్లు సింగ్, అంటో తదితర నాయకులు పాల్గొన్నారు.



కాచిగూడ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో తదితర నాయకులు పాల్గొన్నారు.



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, దిడ్డి రాంబాబు, గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, పీసీసీ కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, శంభో శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



సాయిదత్త ఆస్పత్రిలో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాయి దత్త ఆస్పత్రిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు నర్సులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ నరసయ్య, వైస్ చైర్మన్ మణికొండ ప్రార్ధన ముఖ్య అతిథి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్ ,చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఫాతిమా, రామంజుల, బాలరాజు, మమత ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో మహేందర్, రాములు అంబర్ పేట్ నియోజకవర్గంలో వివిధ బస్తీలలో, లేబర్ అడ్డాలో జాతీయ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.



మౌనిష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీమంతు గిరి, చందు పటేల్, నరేష్ గౌడ్ తదితరులున్నారు.



నవతెలంగాణ-ధూల్ పేట్
కిషన్ బాగ్ డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజక వర్గం యూత్ అధ్యక్షులు సాయి కిరణ్‌తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరించిన నాయకులు ఖలీద్ అహ్మద్, ఇస్మాయిల్, అక్రమ్, యూసుఫ్, రాషెద్, రామ్, మహేశ్, బబ్లూ సింగ్, మున్సిపల్ కార్మికులు తదితరులు..



సెయింట్‌బాయ్స్ టౌన్ హైస్కూల్‌లో

పాతబస్తీ జాహనుమ సెయింట్ బాయ్స్ టౌన్ హై స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ షో రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు..



ఉస్మానియా ఆటో స్టాండ్..
సీఐటీయూ ఉస్మానియా ఆస్పత్రి ఓ.పి.గేట్ ఆటో స్టాండ్ వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, ట్రాఫిక్ ఏ ఎస్ఐ ప్రభాకర్, ఆటో డ్రైవర్లు అక్తర్, హమీద్, ఆంజది తదితరులు..



పాతబస్తీ మదీనా సర్కిల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహ్మద్ ఇలియాస్ బుఖారీ, స్థానిక నాయ కులతో కలిసి భారత జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..

నెహ్రూ జూ పార్క్‌లో..



నెహ్రూ జూ లాజికల్ పార్క్‌లో అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్క్ డైరెక్టర్, క్యురేటర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరేమత్..



చుడీ బజార్ లో..
గోషామహల్ చుడీ బజార్ అరుంధతి సేవా మండలిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు ఎం.కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. ధర్మేందర్, ఉపాధ్యక్షులు డి.వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఓ.కిషోర్, కోశాధికారి దేవేందర్, ఆర్గనైజర్ కార్యదర్శి డి.నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు..

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్
78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని పలు డివిజన్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని, జాతీయ పతాకావిష్కరణ చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాంధీ నగర్‌లో..



గాంధీనగర్ డివిజన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, రాజు, ముత్యాలు, దామోదర్, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి,సురేష్,బాల కృష్ణ,మహమూద్,శివ కుమార్, నవీన్ కుమార్,లక్ష్మణ్ యాదవ్,సాయి కుమార్, ఆనంద్ రావు,హనుమంత్, తదితరులున్నారు.



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో స్వాతంత్ర దినో త్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం అభినందనీయం..



నవతెలంగాణ-ధూల్‌పేట్
స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ జి వెంకట రామిరెడ్డి అన్నారు. కిషన్ బాగ్ సిఖ్ చౌని గురుద్వారా సాహెబ్ పరంవాల ఆర్గనైజర్ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పరంవాల అధ్యక్షులు సుఖేందర్ సింగ్, అష సింగ్ బాగ్ అధ్యక్షులు హర్పాల్ సింగ్, కమిటీ సభులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు.

సైనిక్‌పురిలో సినీ హీరో సుధీర్ బాబు సందడి

నవతెలంగాణ-కాప్రా



సైనికురిలో ఓ సెలూన్ ఓపెనింగ్ కార్యక్రమానికి వచ్చిన హీరో సుధీర్ బాబు గురువారం సందడి చేశారు. కాప్రా, సైనిక్‌పురిలో ఏర్పాటుచేసిన కె క్యూ సెలూన్‌ను ఆయన ప్రారంభించారు. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్‌గా పేరుగాంచిన కె క్యూ సెలూన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సుధీర్ బాబు అన్నారు. నిర్వాహకులైన తన మిత్రులు మునీర్ ఎస్.కె , ప్రియా ఎస్.కె లను అభినందించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. వారు భవిష్యత్తులో నగరంలో మరిన్ని బ్రాంచులు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. సెలూన్‌తో పాటుగా బ్రైడల్ స్టూడియో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. నిర్వాహకులు మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె మాట్లాడుతూ స్కిన్ హెయిర్ మేకప్ నెయిల్స్ అలంకరణతో పాటుగా నగరంలో ఎక్కడా అందుబాటులో లేని కొరియన్ ట్రీట్మెంట్, హైడ్రా ఫెషియల్స్ చేయడం తమ ప్రత్యేకత అన్నారు.

సంస్కృతికి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం

- బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్



సంస్కృతికి, సాంప్రదాయాలకు పుట్టి నిల్లు భారతదేశమని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయంతో కాలనీలలో, పాష క్రికెట్ అకాడమీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మేయర్ జాతీయ జెండావిష్కరణ చేశారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమీషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్లు, అధికారులు,పాష క్రికెట్ నిర్వాహకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నాగారం సెరినిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కీసర

ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్య దినమని, అలాంటి మహనీయులు ఆశయాలను పాటిస్తూ భావితరాలకు మార్గనిర్దేశకులుగా నిలవాల్సిన అవసరం ఉందని నాగారం సెరినిటి పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తేజ్ పూర్వకమైన దేశభక్తి గేయాలతో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్య కార్యదర్శి నోముల వసంత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో

నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్ర రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం అభివృద్ధికి కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు రాజకీయాలకతీతంగా ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు. రాంపల్లి వార్డ్ ఆఫీసులో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ జి.రాజేంద్రకుమార్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ గోపీకృష్ణ కాలనీలో

నాగారం మున్సిపాలిటీ గోపీకృష్ణ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, కౌన్సిలర్ అన్నంరాజు, సుమిత్ర సురేష్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుముప్పు శ్రీనివాస్ రెడ్డి ,20 వార్డు అధ్యక్షులు రామారావు, గోపీకృష్ణ కాలనీ అధ్యక్షులు కొమురయ్య , కాలనీ వాసులు, పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

నవతెలంగాణ-జవహర్ నగర్



జవహర్ నగర్ లో..

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఉదయాన్నే ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలను పంచి పెట్టారు.

మున్సిపల్ కార్యాలయంలో...

జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయంలో నగర మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటి మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డిఈ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, రెవెన్యూ అధికారి ప్రభాకర్, టిపిఎస్ స్రవంతి, జె ఏ ఒ సంగీత మాధురి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కష్ణప్ప, పాండు, క్రిష్టారెడ్డి, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఎగురవేశారు.

బాబు జగ్జీవన్ రామ్ కమిటి ఆధ్వర్యంలో....

అంబేద్కర్ నగర్ లోని బాబు జగ్జీవన్ రావ్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. కమిటీ అధ్యక్షుడు న్యాళపల్లి నరేందర్, సదానంద్, ఆనంద్, స్వామి, నరసింహ, వెంకట నరసయ్య, విజయ్, నీలం వెంకటేష్, వెంకటేష్, శ్రవణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ అంబేద్కర్ నగర్ లో...

న్యూ అంబేద్కర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాలనీ అధ్యక్షుడు అబ్బగొని మహేష్ గౌడ్ ఆవిష్కరించారు. కొంగరి మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, చంద్రమౌళి, నరేందర్, పద్విరాజ్, శ్రావణ్, సోమయ్య, వెంకటేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో

అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షుడు కొచ్చర్ల వెంకటాద్రి, ఉపాధ్యక్షుడు బొంతల సుధాకర్.



అంబేద్కర్ నగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో

పోచారం మున్సిపల్ పరిధిలో..

నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని అధికారులు ఎగుర వేశారు. జాతినేతల త్యాగాలను కొనియాడారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కొండల్ రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రవి, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ శ్రీదేవి జాతీయ పతాకాలను అవిష్కరించారు.

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘట్కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు త్రివర్ణ పతాకాన్ని అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాస్ ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేకల దాస్ మాట్లాడుతూ మనందరం జీవిస్తున్న జీవితం స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషి ఫలితంగానే అని తెలియజేసారు. సంఘం కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ మీసాల అరుణ్ కుమార్ పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గట్టు మైసమ్మ గుట్ట ఆటో స్టాండ్ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్, ఎం.శ్రీను, కే.రాజు, పి.మల్లేష్ గౌడ్ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి చౌరస్తాలో, మల్కాజిగిరి డివిజన్ ఈస్ట్ ఆనంద్ డివిజన్ ఎస్ఎండీసీలో 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్, నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జీఎస్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బీకే శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



నాగారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో



నాగారం మున్సిపాలిటీ గోపీకృష్ణ కాలనీలో



పోచారం మున్సిపల్ పరిధిలో..



ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అండ్ గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో



మల్కాజిగిరిలో..

పీర్జాదిగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండావిష్కరణ చేసిన డిప్యూటీ మేయర్ కుర్ర

నవతెలంగాణ-బోడుప్పల్



పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో గురువారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాలకు చెందాలని అప్పుడే అమరులు కలలు కన్న భారత దేశ స్వప్నం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జాతీయ జెండావిష్కరణ చేశారు. మేయర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేటి ఈ స్వాతంత్ర్య ఫలాలని అన్నారు. అమరుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళడమే మనం వారికి అర్పించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయం వద్ద జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండావిష్కరణ చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రక్త దానం శిబిరం..



నవతెలంగాణ-జవహర్ నగర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు కే కే చారీ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28వ డివిజన్, శ్రీ లక్ష్మీనరసింహ స్వామీ కాలనీలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు కేకే చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి, కింగ్ కోఠి వారి సహకారం తో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జనరల్ సెక్రెటరీ రామంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ముక్కెర రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాషిపాక మహేందర్, కోశాధికారి నరేష్, ప్రధాన సలహాదారు చాట్ల శ్రీశైలం, మంద లక్ష్మీనారాయణ, సెక్రటరీ లొంక రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

- 10 శాతం రాయితీతో ఆర్టీసీలో అద్దెకు బస్సులు



నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో కృషి చేయాలని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు గ్యారేజ్ పనితీరును గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. డిపో ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. ఈడీ మాట్లాడుతూ సంస్థను మరింత అభివద్ధి పరిచేందుకు ఉద్యోగులందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. ఓఆర్, ఈపీకే, కేఎంపీఎల్‌లను అధికంగా తీసుకురావాలన్నారు. ప్రయాణికుల ఆక్యుపెన్సిని పెంచడం ద్వారా సంస్థ పురోగతి చెందుతుందని అప్పుడే ఉద్యోగులకు అన్ని రకాల ఆర్థిక సదుపాయాలు కల్పించేందుకు వీలవుతుం దన్నారు. శ్రావణమాసంలో తీర్థ యాత్రలకు వెళ్లే భక్తులు, వివాహాది శుభకార్యాలకు 10 శాతం రాయికి తో పాటు ఎలాంటి డిపాజిట్ లేకుండానే అద్దెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. అంతకు ముందు డిపో మేనేజర్ కే కవిత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కే కవిత, అసిస్టెంట్ మేనేజర్ సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ అరుణ లక్ష్మీ, వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహాదేవి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్వాల్ టౌన్‌లో జెండావందనం



నవతెలంగాణ-ఆల్వాల్

అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాహుల్ దేవ్ సమక్షంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మహనీ యులను త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్ ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ



నవతెలంగాణ-కాప్రా



విజయ హైస్కూల్ లో 'రెపరెపలాడిన మువ్వన్నెల జెండా'

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ నందు అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ముఖ్య సలహాదారులు పండాల శివకుమార్ గౌడ్ భారత మాత విగ్రహానికి పూలదండ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ సభ్యులు పనగట్ల చక్రపాణి గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్, పంజాల బాబు గౌడ్, వాసుదేవ ముదిరాజ్, బ్రహ్మ చారి, చల్లా ప్రభాకర్, అనిల్ గుప్తా, చల్లా వెంకటేష్, దొంతం చందు, బింగి బిక్షపతి పాల్గొన్నారు.

శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ

శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, పద్మశాలి టౌన్ షిప్ సొసైటీ ముందు మెయిన్ గేట్ ఆవరణలో సొసైటీ అధ్యక్షులు సీత ఆంజనేయులు చే జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు.ఉపాధ్యక్షులు అతినగరం సుదేష్ , కార్యదర్శి పున్న రమేష్ , కోశాధికారి అవ్వారు రామకష్ణ , కార్యవర్గ సభ్యులు, కర్నాటి నాగభూషణం, గుర్రం విశ్వేశ్వర్ రావు, వీడేం సుదర్శన్ , బి శివలీల , గజం మల్లేశ్వరి తదితరులున్నారు.

విజయ హైస్కూల్ లో "రెపరెపలాడిన మువ్వన్నెల జెండా"

విజయ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మెన్ కొప్పునూరు బసప్ప మాట్లాడుతూ ఎందరో వీరులు స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టడం వల్ల మనకు ఈ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు లభించాయని తెలిపారు.కరస్పాండెంట్ రాజేశ్వర్ ,డైరెక్టర్ వీణ, ప్రిన్సిపాల్ వెంగబాబు, ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ అసోసియేషన్

చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు నరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాలనీ పెద్దలు భారత్ సాగర్, సెక్రటరీ జె సుధాకర్, కనకయ్య, శ్రీనివాస్, పరమేష్, రాజయ్య, దేవేందర్, తిరుమలరావు, ప్రవీణ్, దాము, శ్రీధర్, మల్లేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా ప్రెస్ క్లబ్‌లో..

కాప్రా ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ బిల్డర్స్ యజమాని దేవరకొండ శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్, బాలరాజు, కోశాధికారి బాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో..

మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో , కుల సంఘాల భవనాల్లో జెండా ఆవిష్కరించిన స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. వివిధ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానంలో..

నవతెలంగాణ-కాప్రా

కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానం నందు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్ జాతీయ జెండా ఎగరవేశారు. పెరేడ్ కమాండర్ , డిప్యూటీ జైలర్ సామ సామంత రెడ్డి ఆధ్వర్యంలో గార్డింగ్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. సదహ వాతావరణ కలగజేస్తూ విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. డైరెక్టర్ జనరల్ అఫ్ ప్రిసన్స్ తెలంగాణా రాష్ట్రం వారి నుండి స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని కేంద్రకారాగారం చర్లపల్లి తరపు నుండి ప్రశంసా పత్రాలు పొందిన వారిలో శ్రీ బి సత్తయ్య జైలర్ , కె కష్టారెడ్డి హెడ్ వార్డర్, ప్రకాష్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన వారిలో, బి. రాములు డిప్యూటీ జైలర్, శ్యాంసుందర్ రెడ్డి హెడ్ వార్డర్, సత్తయ్య వార్డర్, పద్మ డిప్యూటీ జైలర్, జూనియర్ అసిస్టెంట్,, ప్రశంసా పత్రాలు పొందారు.



శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ అసోసియేషన్



కాప్రా ప్రెస్ క్లబ్‌లో..



కేంద్ర కారాగారం చర్లపల్లిలో పరేడ్ మైదానంలో..

అరుంధతి సంక్షేమ సంఘం ..

429 00

అరుంధతి సంక్షేమ సంఘం మల్లాపూర్ వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కష్ణ మాదిగ చిత్రపటానికి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పాలాభిషేకం చేశారు. అరుంధతి సంఘం అధ్యక్ష కార్యవర్గం యెడాల గణేశ్, టిక్క వెంకట ప్రసాద్, కాంపల్లి శివ, సీహెచ్ మురళీ, ఏ.మహేష్, బి.వినయ్, వై.కార్తీక్, మేకల రాజు, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ..

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలా నగర్ ఆఫీసు నుండి నార్త్ కమలానగర్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. దేశ సమగ్రతను కాపాడాలని, మత సామరస్యాన్ని కోరుతూ, సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని, లౌకికతత్వాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిగింది. అనంతరం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. నేటి పాలకులు మనువాదాన్ని రాజ్యాంగ స్థానంలో తీసుకురావాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. ప్రముఖ రెజ్లర్ వినేష్ పోగొట్‌కు ఒలంపిక్స్ లో బంగారు పతకం రాకుండా వివక్షపూరితంగా కుట్ర చేశారని అన్నారు. ఇంతవరకు ప్రధానమంత్రి మణిపూర్ సందర్శించలేదని.. ఇది దేశ సమగ్రతకు హానికరం అని చెప్పారు. శివ నారాయణ, జయరాజ్, మెడికల్ రిప్రజెంటేషన్ నాయకుడు సతీష్, దుర్గా చారి, స్ఫూర్తి గ్రూపు యువ నాయకుడు గిరీష్ తదితరులు ప్రసంగించారు. చివరగా భారత రాజ్యాంగ పీఠికను అందరూ పిడికిలి బిగించి ప్రతిజ్ఞ చేశారు. వెంకటేశ్వరరావు, పి.బి చారి, రుక్కయ్య రహీం, బాలు, శివన్నారాయణ, జయరాజ్, దుర్గా చారి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలు, మెమొరండాల కృషి ఫలితమే మౌలాలి డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారం

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

నవతెలంగాణ-నేరేడ్ మెట్



పది నెలలుగా ఎన్నో మెమోరాండంలు ఇచ్చి, ధర్నాలు చేసి, పదేపదే జోనల్ కమిషనర్ ఆఫీస్ చుట్టూ తిరగగా, మేయర్ ని కూడా కలిసి డివిజన్ పరిస్థితిని వివరించామని, ఎంపీ ఈటల రాజేందర్ ని కూడా కలిసి మౌలాలి సమస్యలు వివరించగా, వారంలో రెండుసార్లు జోనల్ కమిషనర్ రవికుమార్ ని ఒకసారి తాను, మరొకసారి గున్నాల చంద్రశేఖర్ యాదవ్ పట్టు వదలని విక్రమార్కుడిలా అధికారులను చుట్టూ పదేపదే తిరిగి కలవంగా వచ్చిన కృషి ఫలితమే మౌలాలి డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారం అందించారని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం కార్పొరేటర్ మాట్లాడు తూ జోనల్ కమిషనర్‌ను కలవడంతో 30 ప్రతిపాదనలకు, 11 ప్రతిపాదనలు ప్రాధాన్యత క్రమంలో ఆ రోడ్ల పరిస్థితిని వివరించగా, చివరకు 13వ తేదీన ఐదు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందని, సుమారు రూ. 2 కోట్ల 20 లక్షలతో మారుతీ నగర్ మెయిన్ రోడ్డు సుమారు రూ. 1 కోటి 20 లక్షలు, గాయత్రి నగర్ లక్షలు సాయిబాబా టెంపుల్ రోడ్డు రూ. 27 లక్షలు, ద్వారకామయి కాలనీ రోడ్డు, విఘ్నేశ్వర కాలనీ రోడ్డు, సుధా నగర్ కాలనీ రోడ్డు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 6 రోడ్లు కూడా ఈ నెల చివరలో ఇస్తామని చెప్పారన్నారు. మౌలాలి పరిస్థితిని గమనించి ఈ ఐదు రోడ్లు శాంక్షన్ ఇవ్వడం నిజంగా చాలా సంతోషమని ధన్యవాదాలు తెలియజేశారు.

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐపీసీ నేషనల్ ప్రెసిడెంట్ కె బి శ్రీధర్, ముఖ్యఅతిథి నారగోని తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ వాసుదేవ్, వీపీ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాదెండ్ల పద్మ, నేషనల్ అడ్వైజర్ ఫైనాన్స్ రాజు, నేషనల్ సెక్రెటరీ సమత, తెలంగాణ స్టేట్ పీఆర్వో కోయాడ శ్రీనివాస్, తెలంగాణ స్టేట్ సేవాదళ్ ప్రెసిడెంట్ పుష్పాంజలి, గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ నాగేల్ల నవీన్, హైదరాబాద్ ప్రచార కార్యదర్శి బాలాజీ, క్యాంప్ ఆఫీస్ పీఆర్ఓ సరిత, సోషల్ సర్వీస్ జనార్ధన్, మాతదేవోభవ నేషనల్ సెక్రెటరీ కళ్యాణి, ఐపీసీ నాయకురాలు గడ్డంలక్ష్మీ, తులసి ఫౌండేషన్ చైర్మెన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేసీసీ అధ్యక్షులు నాగిరెడ్డి సంజీవరెడ్డి మనుమరాలు అధిత్రి రెడ్డి. నవతెలంగాణ-కాప్రా

సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

సెయింట్ ఆంథోనీ పాఠశాల సుచిత్ర, కొంపల్లి బ్రాంచ్‌లలో 78 వ భారత్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అనేక సంస్కృతి కార్యక్రమాలు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులు త్యాగాలను గుర్తుచేస్తూ వారు చేసిన త్యాగాలు మనలో స్ఫూర్తి నింపుకొని.. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎల్లమ్మబండలోని పలు కాలనీలల్లో, కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం చేశారు. ఈ.సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, దుర్గేష్, ఖరీమ్, నవాస్, మహేష్, ఖాజా, కార్యకర్తలు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసేది విద్యార్థులే

- ఎగ్జిక్యూటివ్ ఏజీఎం.రవికుమార్
- ఉల్లాసంగా ఉత్సాహంగా శ్రీ చైతన్య 'ఫ్రెషర్స్ పార్టీ' వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/దుండిగల్

విద్యార్థులు తలుచుకుంటే ఏ రంగంలోనైనా అసాధ్యాన్ని కుడా సాధ్యం చేయగలరని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం.రవికుమార్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్, ఐడీపీఎల్ సమీపంలోని చింతల్ బ్రాంచ్ 'శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ' వేడుకలు బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా..ఉత్సాహంగా కొనసాగింది. ఈ వేడుకలకు ఆయనతోపాటు ఏజీఎం.డి. నాగేశ్వర రావు, అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ డీన్ శంకర్ రావు, అసోసియేట్ డీన్ సుమన్‌ల తోపాటు కళాశాల అధ్యాపక బృందం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ కనబరచాలని ఆ దిశగా పట్టు కనబడిస్తే లక్ష్యాన్ని తప్పక చేరుకుంటారని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మనోభావాలకనుగుణంగా ప్రోత్సహించాలని అప్పుడే వారు తమ కలలను సాకారం చేసుకోగలుగుతారు.ఏజీఎం.డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. చదువు విషయంలో ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థుల కృషితో అధ్యాపక బృందం కార్యదక్షతతో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఈ ప్రాంతానికి తలమానికంగా నిలుస్తున్నామన్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఎంతో సందడి చేశారు. ఉపాధ్యాయులు వారిలో ఉత్సాహాన్ని నింపారు. భవిష్యత్తులో రాణించే విధంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలను కళాశాల యాజమాన్యం వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



స్కూళ్లల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా.. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో..అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి రెడ్డి అధ్యక్షతన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 'సత్యవాణి విద్యానికేతన్' ఎస్ఆర్ నాయక్ నగర్ పాఠశాలకి జీడిమెట్ల ఎస్ఐ ఏ.హరీష్ కుమార్, అపురూప కాలనీ టీవీఆర్ మోడల్ హై స్కూల్‌కు శ్రీమతి అనిత మిశ్రా (చీఫ్ క్రికెట్ కోచ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. పతాకావిష్కరణ అనంతరం చిన్నారులు స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను చాటే నృత్యాలను ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వందల సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల యొక్క ప్రతిభను చూసి ఎంతగానో ఆనందించారు. తమ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసిన ఉపాధ్యాయుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సురా రవిచంద్ర రెడ్డి 78వ 'స్వాతంత్ర దినోత్సవ' శుభాకాంక్షలు తెలియజేశారు.



సూరారం 'లక్ష్యం ద స్కూల్ ' లో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనుపమ జెండా ఎగరవేశారు. అనంతరం స్వతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు వేసిన వేషధారణలు, సంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ పిల్లల యొక్క ప్రతిభను చూసి వారి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై రాజేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహనీయుల ఆశయాలను సాధిద్దాం

- క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహనీయుల ఆశయాలను సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలత సూచించారు. ఈ మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని కళాశాలలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని నిర్వహించిన వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు .అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఎంఆర్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ సీఎంఆర్ పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, శ్రీమతి శ్రీ శ్రీశైలం సౌజన్య రెడ్డి హాజరై విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పాఠశాల ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఇచ్చిన పనిని సక్రమంగా నిర్వర్తించడమే విజయానికి సోపానమని తెలియచేసారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు దేశ స్వాతంత్ర్య సిద్ధికోసం చేసిన త్యాగాలకు విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి కలల సాకారానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత దినోత్సవంలో భాగంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను సత్కరించి, బాధ్యతలను అప్పగించారు. సౌజన్య రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సమష్టి కృషి వల్ల సాధించబడినదని, దానిని నిలుపుకోవడానికి విద్యార్థులు ఐకమత్యంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ అంశాలలో ఉన్నతిని సాధించాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య రేఖా తివారి మాట్లాడుతూ నాయకుడు అనేవాడు సమాజంలోని న్యూనతాభావాన్ని పోగొట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఘనంగా జెండా పండుగ

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి





నవతెలంగాన-సిటీబ్యూరో

78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐదు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

జిల్లా కలెక్టరు గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అదనపు కలెక్టరు (రెవిన్యూ) విజయేందర్ రెడ్డి, డిసిపి కోటి రెడ్డి పట్నం మహేందర్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిచ, జాతీయగీతం ఆలపించారు. అనంతరం నూతన తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని కూడా ఆలపించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమము ద్వారా ప్రజల వద్ద నుండి అభయస్థానం పథకంలో భాగంగా దరఖాస్తు స్వీకరించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గతేడాది డిసెంబర్ 9 నుంచి కల్పిస్తున్నట్లు తెలిపారు.

'అభయహస్తం' పథకంలో భాగమైన 'మహాలక్ష్మి' పథకం ద్వారా రూ.500 రాయితీపై వంట గ్యాస్ సిలిండర్ సరఫరా పథకానికి జిల్లాలో అర్హులైన 74 వేల 457 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు లక్ష 72 వేల 393 సిలిండర్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లా పౌర సరఫరా సంస్థ ద్వారా 2023-24 యాసంగి పంట కాలంలో 12 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఒక లక్షా 40 వేల 471 క్వింటాళ్ళ ధాన్యము కొనుగోలు చేసి 30 కోట్ల 94 లక్షల రూపాయలను 2 వేల 554 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్టు తెలిపారు. 'గృహజ్యోతి' పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 33 వేల 515 మంది లబ్దిదారులకు ప్రతినెలా 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితముగా సరఫరా చేయటం వలన వారు ఇప్పటి వరకు సుమారు 50 కోట్ల 12 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారు అని తెలిపారు. జిల్లాలోని 505 ప్రభుత్వ పాఠశాలలో 89 వేల 534 మంది విద్యార్థులు, జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 30 గురుకుల పాఠశాలలలో పదివేల 58 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికి నాణ్యమైన విద్యను అందించడం కొరకు ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద సగటున రూ లక్ష వరకు వెచ్చిస్తుందని తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించినట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో "అమ్మ ఆదర్శ పాఠశాల" కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల మెరుగుదలలో భాగంగా విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు సంబంధించిన పనులను సుమారు రూ.12 కోట్ల ఖర్చుతో పూర్తి చేసినట్టు తెలిపారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం 'పంట ఋణమాఫీ పథకం' క్రింద అర్హులైన రైతు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు ఋణమాఫీ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకి జిల్లాలో రెండు విడతలలో రూ.17.81 కోట్ల పంట ఋణాలను మాఫీ చేయటం ద్వారా 3094 మంది రైతులకు లబ్ది చేకూరిందని తెలిపారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన 'రైతుభీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు రూ.27 కోట్ల 25 లక్షలను నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్టు తెలిపారు.

యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేసే ఉద్దేశంతో జిల్లాలో టాటా కంపెనీ సౌజన్యంతో పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆధునీకరిస్తున్నట్టు తెలిపారు. ఇందుకుగాను జిల్లాలోని అల్వాల్, మేడ్చల్, శామీర్పేట్ ఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు.

రోడ్లు, భవనాల శాఖ ద్వారా జిల్లాలో 384.08 కిలోమీటర్ల నిడివి గల రహదారులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రూ.26 కోట్ల 17 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించిన 15 పీరియాడికల్ రెన్యూవల్ పనులలో 14 పనులు పూర్తి చేసినట్టు తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుండి 33 శాతానికి పెంచడానికి లక్ష్యం నిర్దేశించుకున్నట్టు తెలిపారు. నీలగిరి ప్లాంటేషన్ ను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలలో అటవీ బ్లాకులు, నాగారంలో పట్టణ ఉద్యానవనం అభివృద్ధి చేసినట్టు తెలిపారు

'స్వచ్ఛతనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుంటూ పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ వన మహోత్సవంలో భాగంగా అన్నిశాఖల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషిస్తున్నాను అని తెలిపారు. అనంతరం ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినారు.

వివిధ ప్రదర్శనలు...

కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేసినారు. ప్రాథమిక విద్య పై ప్రాముఖ్యత తెలియజేయుటకై పాఠశాల విద్యా శాఖ ఏర్పాటు చేసినారు. వ్యవసాయం లో ఏ పంటలు ఏ సీజన్లో వేస్తే అభివృద్ధి చెందుతారు అనే అవగాహన పెంపొందించేందుకు గాను, వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసినారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ప్రజలు సద్వినియోగపర్చుకోవడానికి డి.ఆర్.డి.ఏ. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రోడ్డు రవాణా సంస్థ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ, పౌర సరఫరాల శాఖ ప్రదర్శనలు ఏర్పాట్లు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగుడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రోజమ్మ హాల్లో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు యువ ఇంజనీర్ల చేతుల్లోనే ఉందని, చక్కని భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అనంతరం కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కంటే ముందు ఉన్న రూల్స్‌ను వివరిస్తూ మన స్వాతంత్రం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తి పాటలతో ఆకట్టుకున్నారు. కళాశాల ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా ప్రచారం" నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సరోజ రెడ్డి, అనురాగ్ రెడ్డి, పీఆర్వోఓ రవి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విలేఖరుల బృందం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలు నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, యూనియన్ సలహాదారుడు డప్పురామస్వామిలు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజలతో ప్రభుత్వానికి అధికారులకు వారధిగా పని చేసే జర్నలిస్టులకు నిజమైన స్వతంత్ర్యం అందలేదని పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్‌గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ.. దేశానికి వారు చేసిన సేవలను, పోరాటాలు మరువలేని వని కొనియాడారు. యూనియన్ సభ్యులు బాలరాజ్, వెంకట్, నామా మోహన్, సాయిరాజ్, కుమార్ గౌడ్, సౌభాగ్యవతి, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంద్రాగస్టు జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ .వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మెన్ నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహానుభావులు దేశం కోసం చేసిన త్యాగం గురించి నేటి యువత తెలుసుకుని, దేశ భవిష్యత్తు పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో జెండా అవిష్కరించారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల్లో, అలాగే మూసాపేట్, గుడ్ షెడ్ రోడ్ దగ్గర జెండా అవిష్కరించారు. యువత స్వయం సమృద్ధి సాధించి, భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, శిరీషా బాబురావు, మందాడి శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులపైనే రేపటి దేశభవిత

- విశ్రాంత మండల విద్యాధికారి ఆంజనేయులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులపై రేపటి దేశభవిత ఆధారపడి ఉందని కుత్బుల్లాపూర్ మండల విశ్రాంత మండల విద్యాధికారి ఆంజనేయులు అన్నారు.ఈ మేరకు 78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం రంగారెడ్డినగ ర్ డివిజన్ పంచశీలకాలనీలోని కీర్తిశేషులు రవితేజ మూ డో వర్ధంతి సందర్భంగా రవితేజ ఫౌండేషన్ వ్యవస్థాపకు లు జింకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో (2023 - 24) సంవత్సరం 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గాంధీనగర్, భగత్ సింగ్ నగర్ జిల్లా పరిష త్ పాఠశాలతో పాటు బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల, ప్రగతి హై స్కూల్‌లలో చదివిన ఎనిమిది మంది విద్యా ర్థులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి నగదు పారితోషకాలతో పాటు బహుమతులను ప్రధా నం చేశారు. గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటరాములు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదం డ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కష్టపడి చదివి కంటే ఇష్టపడి చదివితే భవిష్యత్తులో సత్ఫలితాలు సాధి స్తారని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు కల్పనా రెడ్డి, అనురాధ, ప్రముఖ సంఘ సేవకురాలు ఉమెన్స్ వరల్డ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బి.ఇందిర, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మోతే రాజేశ్వర్, సూర్యనారాయణ, భాషయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రవితేజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



- సౌత్ ఫిలింఫేర్ అవార్డు గ్రహీత రూపలక్ష్మి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని ప్రఖ్యాతిగాంచిన సౌత్ ఫిలింఫేర్ అవార్డు గ్రహీత బలగం సినిమా నటి రూపలక్ష్మి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, గాంధీనగర్‌లోని ఠాగూర్ హై స్కూల్‌లో నిర్వహించిన 78 స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదవాలని అప్పుడే భవిష్యత్తులో రాణిస్తారని సూచించారు. పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా ఎదుగుతారని ఆకాంక్షించారు. అనంతరం జేఎన్‌టీయూ విభాగంలో డాక్టర్ ఇంద్ర రాణి,సేవా ట్రస్ట్ సంస్థ ప్రతినిధులు గుణవతి,న్యూస్ నైన్ అధినేత నోముర భూపతి గౌడ్ లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు సాయికుమార్, అకాడమిక్ డైరెక్టర్లు బండారు నేహా, బండారు పూజ,స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇన్‌చార్జి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో జెస్సిక

నవతెలంగాణ-దుండిగల్

78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ పద్మ నగర్‌లోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తూ దేశభక్తిని చాటుతున్న జెస్సిక.



సీఐటీయూ నాయకునికి నిమ్స్ బెస్ట్ ఆఫ్ లక్ అవార్డు



నవతెలంగాణ - బంజారాహిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ డాక్టర్ నగిరి బీరప్ప, ఎమ్మెస్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లీసా రాజశేఖర్లు పాల్గొని జాతీయపతాకావిష్కరణ చేశారు. గౌరవ వందనం సెక్యూరిటీ సిబ్బంది నుండి పొందిన అనంతరం ఉద్యోగంలో ఉత్తమ విధి విధానాలు ప్రదర్శించిన వారికి ప్రతి ఏటా అందించే"నిమ్స్ బెస్ట్ ఆఫ్ లక్ అవార్డును సీఐటీయూ నాయకులు వెంకటేష్ అందుకున్నారు. వెంకటేష్ మాట్లాడుతూ...విధుల్లో పక్షపాతం లేకుండా నీతి నిజాయితీ తో విధులు నిర్వహించిన తనకు ఈ అవార్డు వచ్చిందని.. పనిలో తాను మరింత మెరుగ్గా చేసే అవకాశాన్ని గుర్తు చేసిందని తెలిపారు.

ఘనంగా శోభన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు తార్నాకలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , పవన్ కళ్యాణ్ ,నవీన్ రెడ్డి, మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు నాయకులు పాల్గొని శోభన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూల బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేకు ను కట్ చేసి అన్నదానం నిర్వహించారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు శోభన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మువ్వన్నెల రెపరెపలు

- నగరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- పలు చోట్ల జెండా ఎగురవేసిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-ఓయూ

అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగినప్పుడే దేశానికీ స్వాతంత్రం లభించిన నిజమైన సార్థకత లభిస్తుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ సామల హేమ, రాసూరి సునీత యువ నేత రామేశ్వర్ గౌడ్, సితాఫలమండీ ఆస్పత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వేడుకల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మరువరానివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గుర్తు చేశారు. గురువారం నియోజకవర్గంలోని పల ప్రాంతాలలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులను చేసిన త్యాగాలను స్మరించారు. మహనీయుల త్యాగాలని గుర్తుంచుకోవాలన్నారు.



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రెహమత్ నగర్ డివిజన్ ఇంద్ర నగర్ ఫేస్ 1, కార్మిక నగర్, రహమత్ నగర్ చౌరస్తా లో జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే బోరబండ డివిజన్ వినాయక రావు నగర్, ఎస్ ఆర్ టి నగర్, సైట్ 3, వీకర్ సెక్షన్ లో జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అరుణ్ కుమార్, యువకులు పాల్గొన్నారు.





జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ పోలీసు వందనం స్వీకరించారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన త్యాగధనులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... భారత జాతీయ స్ఫూర్తితో, శాంతియుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అమరుల ఆశయాలను నెరవేర్చే దిశగా, తెలంగాణ ఫలాలను అర్హులందరికీ అందించాలన్న ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని ఆర్థికంగా ఆదుకోవడానికి రూ. 1100 కోట్ల రూపాయల నిధులను కేటాయించి అండగా నిలిచిందని, అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌లో బల్దియాకు రూ.3,065 కోట్లను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ అగర్వాల్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరిష్, కే శ్రీనివాసరావు, శివకుమార్ నాయుడు, యాదగిరి రావు, సత్యనారాయణ, నళిని పద్మావతి, గీతా రాధిక, సరోజ, పంకజ, మంగతాయారు, సి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు, సీసీపీ శ్రీనివాస్, సి.ఇ దేవానంద్, డిప్యూటీ సి ఈ కె ఎస్ రెడ్డి, ఎస్ డబ్లు ఎం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఎస్ ఈ, ఈ ఈ చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేష్ రెడ్డి, జాయింట్ కమిషనర్ ఎస్ బి ఎం కష్ణ కుమారి, జాయింట్ కమిషనర్ హెల్త్

క్రీడాకారులు పతిభను చాటాలి : ఎమ్మెల్యే తలసాని



నవతెలంగాణ-బేగంపేట్

టోర్నమెంట్‌లను వేదికగా చేసుకొని క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ గ్రౌండ్ ఒక రోజు వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో తరచుగా పాల్గొంటూ తమ నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించే విధంగా కషి చేయాలని కోరారు. మొత్తం 6 టీమ్ లు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప,



నవతెలంగాణ-బేగంపేట

అమీర్‌పేట్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ఎస్‌రావు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, పీపీసీ ఇన్‌చార్జి రజనీకాంత్, ఎస్ఎస్ రెడ్డి, గోదాస్ నవీన్, సత్యనారాయణ, ప్రతాప్ నాయక్, కష్ణ యాదవ్, అన్నంజీత్ కౌర్, కిషన్, రాజేష్, అర్పత్, నరేష్, దుర్గ, దీపక్, శ్రీవేణి, పద్మావతి, సుకన్య ఘనంగా నిర్వహించారు.



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత బోయిన్‌పల్లి రెయిన్ బో కాన్సెప్ట్ హై స్కూల్ లో గురువారం విద్యార్థులు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి ప్రేరేపిత ప్రదర్శనలు చేశారు. భారత్ మాత నత్యాలు , అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ ,మహాత్మా గాంధీ, నెహ్రూ ల వేషధారణలతో విద్యార్థులు ఆహుతులను అలరించారు అంతకు ముందు విద్యార్థులు ఎన్‌సీసీ పెరేడ్ కవాతులు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగూర్ బాబు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్నామని సామాజిక కార్యక్రమాలు కూడా విద్యార్థులు చేపడుతుంటారని తెలిపారు.



నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రహమత్ నగర్ లోని బంగారు మైసమ్మ టెంపుల్ వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే కమాన్ గల్లి, గాంధీ విగ్రహం, జవహర్ నగర్, వెంగళరావు నగర్ తదితర ప్రాంతాలలో జాతీయ జెండా ఎగురవేసి, అనంతరం పిల్లలకు, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జెండా ఎగుర వేశారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



ఓయూలో జెండా ఎగురవేసిన దాన కిషోర్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ చారిత్రాత్మక ఆర్ట్స్ కళాశాల ముందు వర్సిటీ ఇంచార్జ్ వీసీ దానకిశోర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఉద్యోగులను ఉద్దేశించి దానకిశోర్ ప్రసంగించారు. స్వతంత్ర్య సమరయోధుల త్యాగాలను మననం చేసుకోవాలని అన్నారు. వందేమాతర ఉద్యమం, క్విట్ ఇండియా లాంటి ఎన్నో ఉద్యమాల్లో ఓయూ కీలక భూమిక పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం , సమ్మిళిత, సమానత్వ సమాజాన్ని పెంపొందించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మానవీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం ద్వారా దేశ నిర్మాణానికి నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు దేశ నిర్మాణం కోసం పనిచేస్తున్న అధ్యాపకులకు కతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని సజావుగా నడిపటంలో కీలక పాత్రపోషిస్తున్న బోధనేతర సిబ్బందిని ప్రశంసించారు. ప్రత్యేక అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ పి. శ్రీలత, పి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సయ్యదా తలత్ సుల్తానా, ఆయా ఫ్యాకల్టీల డీన్లు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లోని పలు కాలనీలలోని ప్రధాన కూడళ్ల వద్ద కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయి పంపిణీ చేశారు.







నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లోని పలు బస్తీల వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్, సతీమణి హబీబా సుల్తానా స్థానిక నాయకులతో కలిసి ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ చరణా కమ్యూనికేషన్స్‌లో స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్లకుంటలోని శ్రీ చరణా కమ్యూనికేషన్స్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీచరణా కమ్యూనికేషన్స్ సీఎండీ బుస్సా శ్రీనివాస్ గుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు వారి జీవితాలను అంకితం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్య వచ్చిందని గుర్తు చేశారు. బానిస సంకెళ్ల తెంచుకున్న రోజు, స్వేచ్ఛావాయువులు పంచిన రోజన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చరణా కమ్యూనికేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ -కంటోన్మెంట్

పాత బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పలు కాలనీలలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మహనీయుల సేవలను స్మరించి పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు ఈ సందర్భంగా పలు కాలనీల ప్రతినిధులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు .



నవతెలంగాణ - బంజారా హిల్స్

పంజాగుట్ట ప్రధాన చౌరస్తాలోని కార్మికుల అడ్డా వైయస్సార్ విగ్రహం వద్ద కార్మికులతో కలిసి ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.



నవతెలంగాణ - బంజారాహిల్స్

వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి ఆధ్వర్యంలో వెంగళరావు పార్క్ ఇతర జిహెచ్ఎంసి పార్కుల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకున్నారు. ఐక్యతతో ఉంటే ఏ పనైనా సులువుగా చేయవచ్చని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. వర్షాకాలం సీజన్‌లో తలెత్తే అనారోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో జాతీయ పతకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు.

ఐక్యతే బలం.. దానిని కాపాడుకునేందుకు శపథం చేయాలి



- ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ

నవతెలంగాణ - బంజారా హిల్స్

ప్రజల మధ్య ఐక్యతే దేశానికి బలమని దానిని కాపాడుకుందామని శపథం చేయాలని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మెన్ నందమూరి బాలకష్ణ పిలుపునిచ్చారు. ఆస్పత్రిలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకూ ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ ఫాస్ట్ చేయడం ద్వారా వందన సమర్పణ చేశారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వేఛ్చ కోసం పోరాడిన మహనీయులెందరోనని, వారి ఆకాంక్షలన్నింటినీ నిలబెట్టుకోవడం మన బాధ్యతని తెలిపారు. దేశ అభివద్ధి యువతతోనే సాధ్యమని అదే సందర్భంలో మన సంస్కతి విలువలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. గత 24 సంవత్సరాలుగా క్యాన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సేవలు అందిస్తోందని వివరించారు. అలానే గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తోందని, త్వరలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేసి అక్కడి రోగులకు సేవలు అందిస్తామని ప్రకటించారు. హాస్పిటల్ నిర్వహణలో సహకరిస్తున్న ప్రభుత్వాలతో పాటూ అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన రోగులకు, చిన్నారులకు మిఠాయిలను నందమూరి బాలకష్ణ స్వయంగా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు జెయస్ ఆర్ ప్రసాద్,సీఈఓ డా.కె కష్ణయ్య, ఎండీ డా.టియస్ రావు,సి ఓ ఓ సునీల్ టాండన్, ఎమ్మెస్ డా.ఫణికోటేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్ అకాడమిక్స్ డా. కల్పనా రఘునాథ్, పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్,పారా మెడికల్ సిబ్బంది,రోగులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇఎస్‌సీఐలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా సిద్దించిన మహోన్నతమై భారతదేశాన్ని ఈ నాటి యువతరం గౌరవించడం నేర్చుకోవాలని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని పెంపొందిచుకోవాలని తెలిపారు. కాలేజ్ స్థాపించిన గత నలభై ఏండ్లలో దేశవిదేశాలకు చెందిన లక్షలాది మంది అభ్యర్థులకు ఇంజనీరింగ్‌కు సంబంధించిన అనేక విషయాలతోపాటు ప్రస్తుత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా సైతం విశ్వవిద్యాలయంగా మార్పు చెందే రోజులు త్వరలోనే వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈఎస్‌సీఐ సిబ్బందికి వచ్చే అన్ని బెనిఫిట్స్‌ను త్వరలోనే అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.జగన్ మోహన్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, వెంకట శాస్త్రీ, లక్ష్మి కాంతారావుతోపాటు వివిధ ఫ్యాకల్టీ సభ్యులు, పలువురు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

అందరికీ అందుబాటైన రీతిలో వైద్య సేవలందించడమే లక్ష్యం

- ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డా. రంగనాథం



నవతెలంగాణ - బంజారాహిల్స్

అందరికీ అందుబాటు ధరల్లో వైద్య సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డా. పైడి రంగనాథం అన్నారు. గురువార ఆస్పత్రిలో మెడికల్ డైరెక్టర్,ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ సుష్మారాణితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి గౌరవవందనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అయితే ప్రస్తుత తరుణంలో ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆరోగ్య సేవల రంగంలో దేశం ఇప్పటికే ఎంతో అభివద్ధి చెందిందని అయితే అందరికీ అందుబాటులోకి ఆధునిక వైద్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఎంతగానో కషి చేస్తుందని భవిష్యత్తులోనూ ఈ దిశగా సాగుతుందన్నారు. అనంతరం హాస్పిటల్ రోగులకు, చిన్నారులకు, సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

రంగారెడ్డి ఎల్బీనగర్ కోర్టులో త్రివర్ణ పతాక రెపరెపలు..



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్బీనగర్ కోర్టులో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కోర్టుకి ముందు భాగంలో రంగారెడ్డి కోర్టు జిల్లా న్యాయమూర్తి శశిధర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అందరిని ఉత్సాహపరిచారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు వై. కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ గుల గారి, కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సికింద్రాబాద్ కోర్టులో జెండావిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కోర్టులో జెండావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ ఫోటోకు పూజా కార్యక్రమం నిర్వహించి ఆ తర్వాత ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జ్ ఏ. వీరయ్య జెండా ఏగురవేశారు. కార్యక్రమం ఎంతో ఆసక్తిగా జరిగింది. న్యాయమూర్తులు ప్రోకత్ జహాన్ సిద్ధికి, జి.హిమబిందు, 11 జూనియర్ సివిల్ జడ్జితో పాటు మిగతా న్యాయమూర్తులు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



- సెలవు రోజు కావడంతో బయటకు వచ్చిన నగర ప్రజలు
- వర్షంలో చిక్కుకుని ఇబ్బందులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో గురువారం వాన దంచికొట్టింది. అమీర్‌పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఆల్వాల్, శేరిలింగంపల్లి, మియాపూర్, పటాన్‌చెరు, సనత్ నగర్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, దోమలగూడ, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, షాపూర్ నగర్, జీడీమెట్ల, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, బాచుపల్లి, ప్రగతి నగర్, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, తిరుమలగిరి, ప్యాట్నీ, బేగంపేట, చిలకలగూడ, మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, మలక్ పేట, చైతన్యపురి, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర





ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. చాలా ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచి, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు రోజు కావడంతో సాయంకాలం చాలామంది నగరవాసులు బయటకు వచ్చారు. ఈ సమయంలో వర్షం కురవడంతో ఇబ్బందులు పడ్డారు.

భారీ వర్షం కారణంగా ఆయా ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. మ్యాన్ హెూల్స్ దగ్గర నీళ్లు వెళ్లేందుకు అడ్డంకులు తొలగిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని నగర ప్రజలకు జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు.



'స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు జీవితాలను అంకితం చేశారు'

- రామంతాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ- ఉప్పల్

ఓల్డ్ రామంతాపూర్‌లో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం వల్ల బాబురావు నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స నాగేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ భారత జాతి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు వారి జీవితాలను అంకితం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్య వచ్చిందని గుర్తు చేశారు. బానిస సంకెళ్లు తెంచుకున్న రోజు, స్వేచ్ఛావాయువులు పంచిన రోజన్నారు. అధికారం, పదవులు శాస్వతం కాదని, అవి వస్తుంటాయి పోతుంటాయని, అవి ముఖ్యం కాదన్నారు. మంచితనం, అంకితభావంతో సేవలందిచడమే ముఖ్యమని, ఓల్డ్ రామంతాపూర్‌లో ఏమైన సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. మహనీయుల వేషధారణలో అలరించారు.

అవిస్ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



అవిస్ ఆస్పత్రి ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్.రాజ వి కొప్పుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆస్పత్రి సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. "స్వాతంత్ర్య స్ఫూర్తిని మన హృదయాల్లో ప్రతిష్ఠించుకొని ముందుకు సాగుదాం" అని డాక్టర్ రాజ వి కొప్పుల పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా ఆస్పత్రి సిబ్బందిని , రోగులను స్ఫూర్తివంతమైన కార్యకలాపాల ద్వారా గౌరవించారు.







IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT:HYDERABAD
A.S. No. 75 of 2019

Between:
N.Shyam Kumar ....Appellant
And
Smt N.Yadamma & 5 Others ....Respondents

To,
1. Smt N.Yadamma W/o Late N.Balaji, Age:59 years, Occ: Household,
2. N. Vani D/o Late N.Balaji,Age:41 years, Occ: Housewife,
3. N.Gautami, D/o Late N.Balaji,Age:39 years, Occ: Housewife,
4. N. Sai S/o Late N.Balaji,Age:37 years, Occ: Private Service,
5. N. Ajay S/o Late N.Balaji,Age:36 years, Occ: Private Service,
All are R/o H.No. 9-1-34/15, SC Hostel, Langer House, Mehdipatanam, Hyderabad-03.
6. P.Sadheer Reddy S/o Late P.Ravinder Reddy Age:47 years, Occ; Business, R/o H.No. 2399, MIG Nallagandla, Hyderabad-03. ...Respondents

NOTICE

Please take notice that aggrieved by the dismissal of O.S.No. 1139 of 2007, dated 05-10-2018, on the file of Hon'ble VIII Addl. Senior Civil Judge, Ranga Reddy District At: L.B.Nagar, our client N.Shyam Kumar has preferred A.S.No. 75 of 2019, before the Hon'ble High Court for the state of Telangana, At: Hyderabad and the same is posted on 09-09-2024, for your appearance. Hence make it convenient to appear before the Hon'ble High Court for the state of Telangana, At: Hyderabad in A.S.No. 75 of 2019, by person or through your counsel i.e., on 09-09-2024 at about 10.30 A.M. failing which you will be set exparte and the matter will be decided on merits.

//By order of the Court//
M/s THAKUR ANOOP SINGH
Advocates & associates
At: 3-5-873/A; AG-16; Matrushri Apartments, Hyderguda, Hyderabad-29
#9030685181

IN THE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
A.S.No.268 of 2016

Between:
Smt.Naheeda Moin ...Appellant
Vs
Mohd.Iqbal Ali & Others ...Respondents

To,
1.Rizwana Begum W/o.Late.Md. Shabbir Ali, Age about 69yrs, Occ: Household
2.Mohammed Ashraf Ali S/o.Late. Md.Shabbir Ali, Age about 45yrs, Occ:Private Employee
3.Viquar Fatima D./o Late. Md. Shabbir Ali, Age about 42yrs, Occ:Housewife
4.Mohammed Majid Ali S/o.Late. Md.Shabbir Ali, Age about 40 yrs, Occ: Private Employee
5.Airaj Fatima D/o.Late. Md. Shabbir Ali, Age about 35yrs, Occ: Housewife
6.Mohammed Kamran Ali S/o. Late.Md.Shabbir Ali, Age about 32yrs, Occ:Business All are R/o. H.No.20-8-74, Syed Ali Chabutra, Hyderabad-500065, Presently residing at H.No.9-6-28, Near rear portion of Saida Function Hall, Champa pet, Nagarjuna Sagar Road, Hyderabad-500059.
...Respondents No.15 to 18, 20 & 21

Whereas the above-named Appellant filed the above A.S.No. 268 of 2016 on the file of . District Judge: Ranga Reddy District at L.B.Nagar. XI Addl You are hereby wanted to appear in the court in person or through advocate duly instructed **on 20th day of September 2024 at 10.30.A.M**, failing which, said Appeal will be heard and determined ex parte.

(By Order of the Court)
B.Venkateshwara Reddy
Advocate
At Villa No.12, Golden Leaves Villas, Sahadev Singh Nagar, Near Jaipuri Colony, Nagole, Hyderabad-500068.
Phone: 9848098052

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, AT:L.B.NAGAR, RANGA REDDY
O.S.NO.1521 of 2022

Between:
Aruna @ Padma & Others ...Plaintiffs
VS
Sangam Gopal & Others ...Defendants

NOTICE/SUMMONS

To,
1.M/S Regency Resorts and Farms, Rep.by its Managing partner A.Ramakrishna Reddy S/o Gopal Reddy. Aged about 61yrs, Occ:Business. R/o H.No.8-2-268/k/11, Navodaya Colony, Road No.2, Banjara hills, Hyd.
2.Smt.B.Saradamma w/o Venkata Rami Reddy, Aged about 60yrs, R/o H.No.2-79, Damagatla Village, Kurnool Dist.
3.Jogannagari Siva Reddy S/o Jogannagari Malla Reddy, Aged about 47yrs, Occ: Business, R/o Flat No.105, Hytech Navind Avenue, Shanthi Nagar, Hydershakote village, Gandipet Mandal, R.R.Dist.
4.Narender Singh S/o Gopal Singh, aged about 33yrs, Occ: Business, R/o H-No.14-10-1094. Lower Dhoolpet, Hyd-500 006.
5.Thalla Shilpa W/o thalla Surender Reddy, Aged about 32yrs, Occ: House wife, R/o H.No.8-160. Neruducherla. Nalgonda Dist. 508 218
Sir.

Please take notice/summons that the above named plaintiffs have filed the above suit for partition and separate possession in respect of plaint schedule described suit land bearing Sy.No. 99, adm, AC. 3-24 Gts., situated at Himayathnagar, Village, Moinabad Mandal, R.R.Dist In the above case you are the Defendant No. 7,9,24, 25 &37 consecutively and the above case is posted on 20-08-2024 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court **at 10-30 AM on 20-08-2024**. Otherwise the matter will be decided in exparte.

(By order of the Court)
Sd/-
S.Gnaneshwar Goud,
Advocate
1-36, Himayathnagar, Moinabad Mandal, R.R.Dist. 500075,
Cell No. 6303481425, 9985522509

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAGIRI DISTRICT, UPPAL AT:: L.B. NAGAR
O.S.NO.1221 OF 2021

Between:
BANK OF INDIA Parvathapur Branch Medipally Mandal Medchal-Malkajgiri Dist. ...Plaintiff-Bank
AND
1).M/s.Nitha Enterprises Plot No. 11, Om Vihar Colony, Medipally, Medchal-Malkajgiri District Hyd Represented by its Proprietrix Smt. Mogulla Latha, W/o.Jagan Mohan Reddy
Second Address
M/s, Nitha Enterprises Plot No.12 Budha Nagar Peerzadiguda, Medchal-Malkajgiri District Hyderabad-500098 Represented by its Proprietrix Smt.Mogulla Latha, W/o.Jagan Mohan Reddy
2)Smt.Mogulla Latha, W/o.Jagan Mohan Reddy Aged about 33yrs, Occ:Business Proprietrix M/s, Nitha Enterprises House No.15-21-75, Balajinagar, Kukatpally Medchal-Malkajgiri Dist-500072
Second Address
Smt.Mogulla Latha, W/o. Jagan Mohan Reddy Aged about 33 yrs, Occ:Business Proprietrix M/s, Nitha Enterprises R/o.Plot No.78/A, Canara Nagar, Peerzadiguda Medchal-Malkajgiri Dist-500039: ...Defendant/s

Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs.10,22,860/- together with interest and costs. The said suit stands posted **to 21-08-2024** for your appearance either in person or through your advocate **at 10.30 AM.** If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte

//By Order of the Court//
Sd/-
M.Saidaiah
M.Devender Reddy
Advocates
Plot No.204, 2nd Floor Sri Nilaya Residency Green Park Colony Karmanghat Hyderabad
Counsels for Plaintiff

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE CUM FAMILY COURT, AT: SANGAREDDY
I.A.NO. 669 OF 2023
IN
O.S.NO.63 OF 2020

Between:
BASHETTY ADITHYA & another ...Petitioners/Plaintiffs
AND
PALEM KRISHNA & others. .....Respondents/Defendants

To
(R-3) M/s SENTHAN PROPERTIES, Shop No.5, NVM estates, III Phase, KPHB Colony, Kukatpally, Hyderabad, T.S., Rep by S. PANAKALA RAO, S/o. S. Rama Rao, Aged about 39 years Occ: Business, R/o. Villa No.32, Indu Fortune Fields, 13th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 72, TG.

Please take notice that my clients Bashetty Adithya & another, filed a civil suit in O.S.No.63 of 2020 for specific performance of Agreement of Sale against Palem Krishna & others. As the Defendant No.1&2 thereafter they sold out the said Property to one **M/s Senthan Properties,** in turn it was sold out to T. Masthan, Smt. A. Sireesha and you. Therefore my client filed an impleading Petition against you and other in I.A.No.669 of 2023 in O.S.No.63 of 2020. As the notices filed and the same was not served against you as such this Hon'ble Court ordered substituted service of notice to you through public news paper therefore you are hereby directed to attend before the above mentioned court at 10.30 A.M. on 27-08-2024 in-person or through your counsel failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
M/s. **M. Anand Rao,**
Advocate,
Off : 1-8-1/A/2/A&B, 1st Floor, Opp. Sri Uday Sai Medical Hall, Baghlingampally 'X' Roads,Hyd - 44,
Ph : 092461 92948, 08121000558

IN THE COURT OF HON'BLE PRL.JR. CIVIL JUDGE:R.R.DIST. AT HAYATHNAGAR
O.S.No.608 Of 2024

Between:
Smt.A.Padmavathi & others ...Plaintiffs
AND
The Tahasildar, MRO, Abdulla purmet, R.R.Dist & another ...Defendants

To,
ALL CONCERNED
Sir/Madam,
Whereas, it is informed to that the above named Plaintiffs filed the above suit for Declaration of Legal Hairs of deceased Late SRI. ANEM VENKATA RAMANA, S/o. LATE A.ANTHAYA @ ANTAIAH against you. In the above court the matter is coming for appearance of the parties, and the matter stands posted **to 06-09-2024** for appearance, and if anybody is having in any objections in the above case to appear in person or through an Advocate on that day in the above mentioned court **at 10.30 A.M.** otherwise the matter will be decided in their absence, as per law, and the schedule of properties are mentioned below i.e.,

SCHEDULE OF "A" PROPERTY
All that the suit schedule "A" property is open land bearing Plot Nos. 128 and 129, Adm.150.0 Sq. Yds and 93.0 Sq. Yds total comes 243.0 Sq. Yds or 203.148 Sq. Mtrs in Sy.No. 357 and 411(Part) of Sai Vihar Residency Colony, Pasuma mula (V), Abdullapurmet (M), (earlier known as Hayathnagar Revenue Mandal) R.R.Dist under Pedda Amber pet Ngara Pan chayath under registration Sub Dist. Pedda Amberpet with specified boundaries. and bounded by:
NORTH : 100'0 Wide Road,
SOUTH : Plot No. 127,
EAST : Plot No. 130,
WEST : 33'0 Wide Road,

SCHEDULE OF "B" PROPERTY
All that the suit schedule "B" property is open land bearing Plot No. 37, Adm.200.0 Sq.Yds, (out of 400 Sq.Yds) or equivalent to 167.23 Sq.Mtrs in Sys.No 407, 408 and 412, situated at Pasumamula (V), Abdullapurmet (M), (earlier known as Hayathnagar Revenue Mandal) R.R.Dist under Pedda Amber pet Ngara Panchayath under registration Sub Dist. Pedda Amberpet with specified boundaries, and bounded by:
NORTH : Plot No. 28,
SOUTH : 20'0 Wide Road,
EAST : Plot No. 36,
WEST : Plot No. 38,

SCHEDULE OF "C" PROPERTY
All that the suit schedule "C" property is open land bearing Plot No. 8 East Part, Adm.100.0 Sq. Yds, or equivalent to 83.6 Sq. Mtrs in Sys. No 407, and 412, situated at Pasumamula (V), Abdullapurmet (M), R.R.Dist under Pedda Amber pet Ngara Panchayath under registration Sub Dist. Pedda Amber pet with specified boundaries, and bounded by:
NORTH : Neighbors Land,
SOUTH : 25'0 Wide Road,
EAST : Plot No. 7,
WEST : Plot No. 8,

SCHEDULE OF "D" PROPERTY
All that the suit schedule "D" property is open land bearing Plot No. 391, Adm.150.0 Sq.Yds, or equivalent to 125.41 Sq. Mtrs in Sys. No 415, and 416, situated at Pasuma mula (V), Abdullapurmet (M), R.R.Dist under Pedda Amber pet Ngara Panchayath under registration Sub Dist. Pedda Amberpet with specified boundaries, and bounded by:
NORTH : Plot No. 390,
SOUTH : Plot No. 392,
EAST : 20'0 Wide Road,
WEST : Plot No.396,

SCHEDULE OF "E" PROPERTY
All that the suit schedule "E" property is open land bearing Plot No. 21 Western Part, Adm.78.0 Sq. Yds, or equivalent to 65.21 Sq. Mtrs in Sy.No 454, situated at Pasumamula (V), Abdullapurmet (M), R.R.Dist under Pedda Amber pet Ngara Panchayath under registration Sub Dist. Pedda Amber pet with specified boundaries, and bounded by:
NORTH : Plot No. 22,
SOUTH : Plot No. 20,
EAST : Plot No. 21 Eastern Part,
WEST : 25'0 Wide Road,

//BY ORDER OF THE COURT//
YAGNAMURTHY RAMAKRISHNA
S.CHANDRA SEKHAR
U.V.NAGA LAKSHMI
V.RAVI KUMAR
ADVOCATES

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE cum VI ADDL METROPLITAN MAGISTRATE MEDICHEAL MALKJGIRI DISTRICT AT: L.B.NAGAR
O.S.No.68 / 2023

Between:
Smt.Smt Boyini Kanakamma ...Petitioner/Plaintiff
And
Smt.Ganta Kalamma, ...Respondents/Defendants

To
Smt.Ganta Kalamma, W/o Ganta Upender, C/o Lingala Mahender, H.No.4-27 Donakonda (v), Danthalapalli (M), Mahaboobabad Dist.Pin 506324

WHEREAS the above named Petitioner/Plaintiff has instituted a suit against you for recovery of amount You are hereby summoned to appear in this court in person or by a Pleader duly Instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the day **of 17-9-2024, at 10-30 'O' Clocks** in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense. TAKE NOTICE that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE HONERABLE COURT//
N R Bhagavan
Advocate

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE CUM FAMILY COURT, AT: SANGAREDDY
I.A.NO. 668 OF 2023
IN
O.S.NO.63 OF 2020

Between:
BASHETTY ADITHYA & another ...Petitioners/Plaintiffs
AND
PALEM KRISHNA & others. .....Respondents/Defendants

To
(R-3) M/s SENTHAN PROPERTIES, Shop No.5, NVM estates, III Phase, KPHB Colony, Kukatpally, Hyderabad,T.S., Rep by S. PANA KALA RAO, S/o. S. Rama Rao, Aged about 39 years Occ: Business, R/o. Villa No.32, Indu Fortune Fields, 13th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 72, TG.

Please take notice that my clients Bashetty Adithya & another, filed a civil suit in O.S.No.63 of 2020 for specific performance of Agreement of Sale against Palem Krishna & others. As the Defendant No.1&2 thereafter they sold out the said Property to one **M/s Senthan Properties,** in-turn it was sold out to T. Masthan, Smt. A. Sireesha and you. Therefore my client filed a reopen petition to implead you and others in I.A.No.668 of 2023 in O.S.No.63 of 2020. As the notices filed and the same were not served against you as such this Hon'ble Court ordered substituted service of notice to you through public news paper therefore you are hereby directed to attend before the above mentioned court at 10.30 A.M. on 27-08-2024 in-person or through your counsel failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
M/s. **M. Anand Rao,**
Advocate,
Off : 1-8-1/A/2/A&B, 1st Floor, Opp. Sri Uday Sai Medical Hall, Baghlingampally 'X' Roads,Hyd - 44,
Ph : 092461 92948, 08121000558

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO.601 OF 2024

Between:
Ravuri Ramesh Babu & others ...Plaintiffs
AND
1.The Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District
2.To All concerned ...Defendants

To
All concerned

NOTICE

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased LATE. Ravuri Vineela D/o. Ravuri Ramesh Babu, who died intestate on 16-10-2007, due to ill-heath by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the Hon'ble VII Addl.Junior Civil Judge, Hayathnagar at Ranga Reddy District and the above suit is posted on 30-08-2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court **on 30-08-2024. At:10:30 Am** either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE PROPERTY
That the peace and parcel of open land bearing plot No.140 in Sy.No. 96 admeasuring 200 Sq. Yards, or equivalent 167.21Sq. Mtrs., situated at Majeedpur Village & Grampa nchayath, Abdullapurmet Revenu Mandal, Ranga Reddy District, T.S. and bounded by:
North:Plot No. 145
South :33' Wide Road
East: Plot No.141
West :Plot No.139

(BY ORDER OF THE COURT)
M.MALLIKARJUN
ADVOCATE
H.No.11-15-43/3, Plot No.247, Road No.1, Doctors Colony, Saroornagar, R.R.Dist 500 035.
Mobile No.93941 99922

IN THE COURT OF THE HON'BLE XIV th Addl. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.587 OF 2024

Between:
Smt. Domalapalli Laxmi Bai and others ...Petitioners/Plaintiffs
And
The Tahasildhar (Mandal revenue Officer) and anr ...Respondents/Defendants

TO WHOM SO EVER IT MAY CONCERN

Please take notice that in O.S NO. 587 OF 2024 filed by the plaintiffs to declare them as the legal heirs and successors of Late Domala palli LaxmiNarsimha Rao against all concerned and the same is posted to 27-08-2024 for appearance of concerned to the above suit having any objections and those are here by directed to appear in person or through an advocate **on 27-08-2024 at 10.30 a.m.** before the Hon'ble XIVth ADDL.JUNIOR CIVIL JUDGE COURT, R.R.DISTRICT, AT:HAYA THNAGAR, otherwise the matter will be decided on merits.

//By Order of the Court//
M.Indrasena Reddy
Advocate
11-14-311, Sirinagar Colony, L.B. Nagar, R.R. District
(M):8019322229

IN THE COURT OF THE HON'BLE XIV th Addl. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.586 OF 2024

Between:
Smt. Domalapalli Venugopal Rao and others ...petitioners/Plaintiffs
And
The Tahasildhar (Mandal revenue Officer) and anr ...Respondents/Defendants

TO WHOM SO EVER IT MAY CONCERN

Please take notice that in O.S NO. 586 OF 2024 filed by the plaintiffs to declare them as the legal heirs and successors of Late Domala palli Vekatadri against all concerned and the same is posted to 27-08-2024 for appearance of concerned to the above suit, if any one or more are having any objections those are here by directed to appear in person or through an advocate **on 27-08-2024 at 10.30 a.m.** before the Hon'ble XIVth ADDL.JUNIOR CIVIL JUDGE COURT, R.R.DISTRICT, AT:HAYA THNAGAR, otherwise the matter will be decided on merits.

//By Order of the Court//
M.Indrasena Reddy
Advocate
11-14-311, Sirinagar Colony, L.B. Nagar, R.R. District
(M):8019322229

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:MALKAJGIRI
I.A.No.510 of 2023
IN
I.A.No.1336 of 2022
IN
A.S.No.49 of 2017

Between:
Vennu Ramulu (Died per LRs) Smt.V.Meghamala and 3 others ...Petitioners/Petitioners/ Proposed Appellants No.2 to 5
And
Dr.G.Venkateshwar Rao (Died per LRs) Smt.G.Prashanthi and another ...Respondents/ Respondents/Respondents Proposed Respondent No. 3

NOTICE

To
Dr.G.Venkateshwar Rao died per LRs Smt.G.Prashanthi, W/o.Late G.Venkateshwar Rao (Proposed Respondent No.3) Aged about: 49yrs, Occ:Housewife, R/o.H.No. 1-11-90, Golnaka, Alwal, Secunderabad-500 010, T.G.

Please take notice that the Petitioner i.e., Vennu Ramulu had filed the above appeal suit to set-aside Judgment & Decree dt. 29.12.2016 passed in vide O.S.No. 187 of 2013 on the file of the Hon'ble Court Addl.Junior Civil Judge, Ranga Reddy District at Malkajgiri against the Respondent No.1 &2 and during the pendency of the above appeal suit the LRs of the Vennu Ramulu came on record as Petitioners/Proposed Appellants No.2 to 5 and subsequently the Respondent No.1 also died and thereafter the Petitioners/ Proposed Appellants No.2 to 5 had filed an Interlocutory Application to bring the LRs of Respondent No. 1, i.e., Dr. G. Venkateshwar Rao on record in the above appeal suit and the Hon'ble Court was pleased to order notice upon the proposed Respondent No.3, i.e., Smt. G. Prashanthi you herein and the above said I.A.No.510 of 2023 stands posted to 05.09.2024. You hereby advised to appear before the above Hon'ble Court **on 05.09.2024 at 10.30 a.m.**, either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
Sd/-
B.ASHOKVARDHAN REDDY
S.JAYA PRASAD
K.NAGARJUNA RAO
G.RANDEEP RAJ
Advocates
#Flat No.402, H.No.16-2-751/19, 4 th Floor, Swathi Enclave, SBH-A Colony, Saidabad, Hyderabad, T.G. Cell No. 92463 77262, 99489 97479

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE C.C.C AT HYDERABAD
O.S. No. 3751 of 2024

Between:
1. Mrs. Keerti Agarwal and another **.... Plaintiffs.**
AND
1. The Tahsildar/M.R.O and another. **. . . Defendants.**

To
All Concerned take notice that the above said Plaintiffs have filed the above suit vide **O.S. No. 3751 of 2024** on the file of HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD for declaration of Legal Heir of Deceased Govind Kumar Agarwal. The above matter is posted on **06.09.2024** for objections. If anyone has any right of whatsoever nature may inform their objection if any on **06.09.2024 at 10:30 am** before the said court. If no objection received the matter will be heard in accordance with law.

(BY ORDER OF THE COURT)
M/s. VINOD SINGH, Advocate
Office : Flat No. 001, 3-4-841, Castle Homes, Barkatpura, Hyderabad-500027.

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No.398 OF 2024

Between:
1.Nam Rajender Reddy, S/o Nam Damodhar Reddy, Aged about: 46Ys, Occ: Business,
2.Nam Pranav Rajiv Reddy, S/o Nam Rajender Reddy, Aged about 19yrs, Occ: Student , R/o H.No. 5-2/807, Flat No. 807,Rajpushpa The retreat Apartment, Gandipet Main Road, Kokapet, Gandipet Mandal, R.R.Dist-500075. ...Plaintiffs
AND
1.The Tahasildar Gandipet Mandal, Ranga Reddy District.
2.All Concerned. ...Defendants

To
All Concerned
That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Late Nam Saritha Reddy, Who died on 09.04.2023. That the above suit posted on 13.09.2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court **at 10: 30 AM on 13.09.2024** either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

//By Order of the Court//
V.NISHANTH REDDY
Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy District.
Cell No.9700263873.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
I.A.No.509 of 2023
IN
I.A.No.1335 of 2022
IN
A.S.No.49 of 2017

Between:
Vennu Ramulu (Died per LRs) Smt.V.Meghamala and 3 others ...Petitioners/Petitioners/ Proposed Appellants No. 2 to 5
And
Dr.G.Venkateshwar Rao (Died per LRs) Smt. G. Prashanthi and another ...Respondents/Respondents/ Respondents Proposed Respondent No. 3

NOTICE

To
Dr.G.Venkateshwar Rao died per LRs Smt.G.Prashanthi, W/o.Late G. Venkateshwar Rao (Proposed Respondent No.3) Aged about: 49yrs, Occ:Housewife, R/o.H.No. 1-11-90, Golnaka, Alwal, Secunderabad-500 010, T.G.

Please take notice that the Petitioner i.e., Vennu Ramulu had filed the above appeal suit to set-aside Judgment & Decree dt. 29.12.2016 passed in vide O.S. No.187 of 2013 on the file of the Hon'ble Court Addl. Junior Civil Judge, Ranga Reddy District at Malkajgiri against the Respondent No.1 & 2 and during the pendency of the above appeal suit the LRs of the Vennu Ramulu came on record as Petitioners/Proposed Appellants No.2 to 5 and subsequently the Respondent No.1 also died and thereafter the Petitioners/ Proposed Appellants No.2 to 5 had filed an Interlocutory Application to bring the LRs of Respondent No. 1, i.e., Dr.G.Venkateshwar Rao on record in the above appeal suit and the Hon'ble Court was pleased to order notice upon the proposed Respondent No.3, i.e., Smt.G.Prashanthi you herein and the above said I.A.No.509 of 2023 stands posted to 05.09.2024. You hereby advised to appear before the above Hon'ble Court **on 05.09.2024 at 10.30 a.m.**, either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
Sd/-
B.ASHOKVARDHAN REDDY
S.JAYA PRASAD
K.NAGARJUNA RAO
G.RANDEEP RAJ
Advocates
#Flat No.402, H.No.16-2-751/19, 4 th Floor, Swathi Enclave, SBH-A Colony, Saidabad, Hyderabad, T.G. Cell No. 92463 77262, 99489 97479

మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

తహసీల్దార్ రవీందర్ దత్తు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

స్వాతంత్ర్య సంగ్రామంలో మహనీయుల వీరోచిత పోరాటం చిరస్మరణీయమని, వారి త్యాగాలు వెల కట్టలేనివి అని తహసీల్దార్ రవీందర్ దత్తు అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నిజాముద్దీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



వనస్థలిపురం లేబర్ అడ్డా పెద్దా కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, అడ్డా అధ్యక్షులు ఈత రాజు అంజయ్య, కార్యదర్శి చుక్క రాములు, ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, కోశాధికారి యాదగిరి, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, పరశురాములు, రామస్వామి, శీను నాయక్, మల్లేష్, రమేష్, యాదగిరి, ఆంధ్ర శీను, ముత్యాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

రెప రెపలాడిన మువ్వన్నెల జెండా..





నవతెలంగాణ - సిటీబ్యూరో

గ్లేని గల్ఫ్ అవేర్ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఈఓ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు..

నవతెలంగాణ - చంపాపేట్



సరస్వతి నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లలితా నగర్ కాలనీలో నిర్వహించిన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు మల్‌రెడ్డి రాంరెడ్డి ని శాలువా కప్పి, పూల దండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దుల వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, బద్దుల వేణు యాదవ్, బాబు గౌడ్, బండ సురేందర్ రెడ్డి, చందర్, మూర్తి, గడ్డి అన్నారం ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు శ్రీను, విజయ్, లలిత్, చిన్నా, గణేష్బీ యువజన నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, అరుణ్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్‌లోని టెలిఫోన్ కాలనీ, సౌభాగ్యపురం కాలనీ, ఎన్టీఆర్ నగర్, రామకృష్ణ పురం స్కై స్పెషల్ స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. వారి వెంట రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్, బండి మధుసూదన్ రావు ,తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, రాజు నాయక్,జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, అక్బర్ కల్యాణ్ యాదవ్, భూపాల్ రెడ్డి, లింగస్వామి గౌడ్, దుబ్బాక శేఖర్, పగడాల ఎల్లయ్య, ఆలేటి కిరణ్, నబీ,డక్కరి నాయక్,శ్రీశైలం, శ్రీధర్, శ్రవణ్,ప్రేమ్ నాయక్,రఫీ, శఫీ,పషా, పట్టెల్,సలీం, అక్రమ్, జాంగిర్, నాను, శ్రీకాంత్ రెడ్డి, నాగేష్,విప్లవ రెడ్డి, సన్నీ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రమేష్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.డబ్ల్యు.యం, కే లావణ్య, వెంకటేష్, నీలిమ, వెటర్నరీ అధికారి యాదగిరి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్ సింగ్, సూపర్ డెంట్, సి.హెచ్ శ్రీనివాస్, ఎం మహేందర్, ఎం విక్రమ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొత్తపేట్



కొత్తపేట్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 19వ డివిజన్ గాయిత్రీ నగర్ కాలనీలో ఉన్న భవన నిర్మాణ కార్మిక (తాపీ) సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం అధ్యక్షులు శ్యాం ,ఉపాధ్యక్షులు చిన్నబాయి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాము, సహాయ కార్యదర్శి సీతా రామరాజు, సభ్యులు నరసింహ, నవీన్, శివరాం, సామెల్, జగన్, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చంపాపేట్



సైదాబాద్ డివిజన్ పరిధిలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్వాభిమాన్ పరిష్యత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వాభిమాన్ రాష్ట్ర కన్వినర్ వినయ్ కిషోర్ యాదవ్, బీజేపీ నాయకులు కృష్ణ యాదవ్, సహదేవ్ యాదవ్, వీరేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద అంబర్ పెట్



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయం పెద్ద అంబర్‌పేట్ నందు చైర్ పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు మోతె మనెమ్మ , బొర్ర అనురాధ , పసుల రాజేందర్ , దండెం కృష్ణా రెడ్డి , పండుగుల జయశ్రీ , జోర్క గీత , సిద్దెంకి కృష్ణా రెడ్డి , కందాడ అనుపమ , కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీమ్ , మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, మేనేజర్ కిరణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిటీబ్యూరో



ఎలైట్ పారా మెడికల్ కాలేజీలో జాతీయ జెండా ఆవిష్కరించిన కళాశాల చైర్మెన్ జాంగిర్ పాషా, సిబ్బంది తదితరులు...

నవతెలంగాణ- బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్



యాకూత్‌పూర నియోజకవర్గ పరిధిలోని దారుసిఫా వద్ద ఆబిద్ అలీ ఖాన్ ఐ ఆస్పత్రి ఎదురుగా సెంట్రల్ పీస్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద పీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ స్నేహమేహర, సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ సభ్యులు, ఆల్ జూన్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ అడిషనల్ డీసీసీ జహంగీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



పెద్ద అంబర్‌పేట్ సత్యం టెక్నో స్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన స్కూల్ చైర్మెన్ సత్యం, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు...

నవతెలంగాణ-సిటీబ్యూరో



జె ఎస్ హాస్పిటల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన హాస్పిటల్ ఎండి శ్రీనివాస్ నాయక్, చింతల రవికుమార్, హాస్పటల్ సిబ్బంది తదితరులు ..

నవతెలంగాణ-హయత్ నగర్



హయత్‌నగర్‌లోని కోర్ట్ ఆవరణలో జాతీయ జండాను జూనియర్ సివిల్ జడ్జి,14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు సంకేత్ మిత్రా, సంపత్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతి, ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నగేష్, ఈశ్వర్, సరిత, సతీష్, యాదయ్య, సాయి కృష్ణ, నాగిరెడ్డి, జయ సుధ, రాజేశ్వర్, మహేందర్ రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, కొల్లం శీను, ఆర్మీ వెంకన్న, యూత్ అనిల్, అనిల్, జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీ జై భీమ్ పొదుపు సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకురాలు జీ. సంధ్య, జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షులు ఆర్. యాదగిరి, సల్ల భద్రమ్మ, యువ నాయకులు యంజాల అర్జున్, టి.బాలరాజు, ఏ.రేణుక, డి.శ్రీనివాస్, కరుణ, సత్యమ్మ రాధ, సరిత, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, లక్ష్మి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం వార్డ్ ఆఫీస్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంజనీయర్ ఆర్. హేము నాయక్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సిటీబ్యూరో



ఓజోన్ హాస్పిటల్‌లో జెండా ఆవిష్కరించిన సీఈఓ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుశాంత్, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, రాఘవ ఆదిత్య డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



జల్‌పల్లి మున్సిపాలిటీ షాహీన్ నగర్‌లోని సైఫ్ కాలనీలో యూత్ హ్యూమానిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు మహమ్మద్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, కార్పొరేటర్లు శ్రీధర్ గౌడ్, గొరిగే మల్లేష్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, సంతోష్, మురళి, సుమిత్, షేర్ సింగ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్ నగర్



400ఫీట్ల పొడవు కలిగిన జాతీయ జెండాను మన్సూరాబాద్‌లో ఉన్న శ్రీ సిద్ధి వినాయక పాఠశాల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్, స్కూల్ చైర్మెన్ అభిషేక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్



నాగోల్ బండ్లగూడలోని వాత్సల్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, బిజ్జల నవీన్ గోరంట్ల నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- మలక్‌పేట్



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, వీధుల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఎగురవేశారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



కొత్తపేట్‌లోని మహాత్మా గాంధీ లా కళాశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మహాత్మా గాంధీ లా కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్‌నగర్



కాకతీయ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి.పరిమళ జాతీయ జెండాను ఎగరవేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, దాని గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని హైలైట్ చేస్తూ పాటలు, నృత్యాలతో కూడిన శక్తివంతమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. పరీక్షల్లో వచ్చిన టాపర్లకు డైరెక్టర్లు రవిప్రసాద్, రాధ సర్టిఫికెట్లు అందజేశారు.

నవతెలంగాణ - హయత్ నగర్



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్స్ పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కాశీ విశ్వనాథ్‌కు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. గతంలో మీర్ పేట ఇన్స్ పెక్టర్‌గా.. ప్రస్తుతం సైబర్ క్రైమ్ 2007 బ్యాచ్ ఇన్స్‌పెక్టర్‌గా కాశీ విశ్వనాథ్ విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం తన ప్రతిభను గుర్తించిన ఉన్నతాధికారులకు కాశీ విశ్వనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సాకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, ఏనుగు రాంరెడ్డి, రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, తోట అరవింద్ రెడ్డి, నర్సింగ్, సురేష్, వెంకటేష్, కొండల్, శ్రీశైలం, మనీష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేను.. మీ సునీతా విలియమ్స్‌ను?

అనుక్షణం ఉత్కంఠం... క్షణక్షణానికి పెరిగిపోతున్న టెన్షన్... రోజులు గడిచే కొద్దీ ఏం జరుగుతుందో తెలియని ఆందోళన... తిరిగి భూమికి ఎప్పడు చేరుతుందని ఆశగా చూస్తున్న ప్రపంచం. ఆమే సునీతా విలియమ్స్... పరిచయమే అవసరం లేని పేరు. భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి. గతంలో రెండు సార్లు అంతరిక్ష్యంలో పర్యటించి విజయవంతంగా తిరిగొచ్చారు. ఇప్పటి వరకు 322 రోజులకు పైగా అంతరిక్షంలో ఉండి ప్రపంచ రికార్డు సృష్టించారు. ముచ్చటగా మూడో సారి అంతరిక్ష యాత్రకు వెళ్ళిన ఆమె ప్రస్తుతం అక్కడే చిక్కుకుపోయారు. జూన్ 6న తొమ్మిది రోజుల యాత్ర కోసం వెళ్ళిన ఆమె రెండు నెలలు గడిచినా భూమికి తిరిగి రాలేకపోతున్నారు. అసలు అక్కడ ఏం జరిగింది? ఆమె తిరుగు ప్రయాణానికి వచ్చిన అడ్డంకులు ఏమిటో తెలుసుకుందాం...



ప్రపంచంలో అతి పెద్ద ఏరో స్పేస్ కంపెనీల్లో ఒకటైన బోయింగ్ ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి మానవ సహిత రోదసి యాత్రలో సునీత భాగస్వామి అయ్యారు. సహచరుడు బారీ బుచ్ విల్మోర్‌తో కలిసి బోయింగ్ 'స్టార్‌లైనర్' వ్యోమ నౌకలో జూన్ 5న అంతరిక్ష కేంద్రానికి పయనమయ్యారు. 6వ తేదీ అక్కడకు చేరుకుని అక్కడే ఉన్న ఏడుగురు వ్యోమగాములతో కలిసి సంబరాలు చేసుకున్నారు. వాస్తవానికి తొమ్మిది రోజుల తర్వాత తిరిగి వారు భూమికి చేరుకోవల్సి వుంది. కానీ కొన్ని సాంకేతిక అడ్డంకుల వల్ల వాళ్ళు తిరిగి భూమికి చేరుకోలేకపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా అందరిలో ఆందోళన మొదలయ్యింది. వాళ్ల కచ్చితంగా భూమిపైకి ఎప్పుడు తిరిగి వస్తారనే దానిపై నాసా శాస్త్రవేత్తలు కూడా సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం.

భారత సంతతికి చెందిన సునీత

సునీతా విలియమ్స్ తండ్రి డాక్టర్ దీపక్ ఎన్.పాండ్యా. ఆయన గుజరాత్ రాష్ట్రంలోని మెహసానా అనే ప్రాంతానికి చెందినవారు. తల్లి బోనీ జలోకర్ పాండ్యా.. స్లోవేనియాకు చెందినవారు. సునీతకు ఏడాది వయసున్నపుడు ఆమె తండ్రి అహ్మదాబాద్ నుండి యూఎస్‌ఏలోని బోస్టన్‌కు వలస వెళ్లారు. సునీతకు అన్నయ్య జై థామస్ పాండ్యా, అక్క డయానా ఆన్ పాండ్యా ఉన్నారు. సునీత మసాచుట్స్‌లోని నీధమ్ హైస్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేశారు. తర్వాత యునైటెడ్ స్టేట్స్ నావల్ అకాడమీ నుండి బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ సైన్స్, మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ డిగ్రీని అందుకున్నారు. మైఖేల్‌జెని ఆమె వివాహం చేసుకున్నారు. అతను సునీతా క్లాస్‌మెట్.

అంతరిక్షంతో అనుబంధం

1987లో సునీతా యూఎస్ నేవీలో చేరారు. ఆరు నెలల తాత్కాలిక నియామకం తర్వాత ఆమె ప్రాథమిక డైవింగ్ అధికారిగా నియమితులయ్యారు. 1998లో అంతరిక్ష యాత్రలో శిక్షణ మొదలుపెట్టారు. అమెరికన్ స్పేస్ ఏజెన్సీ నాసా(1998) మిషన్ ఎస్‌టీఎస్ 116, ఎక్స్ పెడిషన్ 14, ఎక్స్ పెడిషన్ 15, ఎస్‌టీఎస్ 117, సోయుజ్ టీఎంఏతో సహా 30 వేర్వేరు అంతరిక్ష నౌకల్లో మొత్తం 2770 విమానాలను నడిపారు. 2006లో తొలిసారి అంతరిక్ష యాత్ర చేశారు. 2012లో మరో సారి అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఇప్పటి వరకు ఆమె 50 గంటల 40 నిమిషాల స్పేస్ వాక్ చేశారు. 322 రోజులు పాటు అంతరిక్షంలోనే గడిపారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయ సంతతికి చెందిన రెండో మహిళ సునీతా విలియమ్స్. 2008లో భారత ప్రభుత్వం ఆమెకు సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేసింది. ఇదే కాకుండా ఆమె మానవతా సేవా పతకం, నేవీ అండ్ మెరైన్ కార్ప్ అచీవ్‌మెంట్ మెడల్, నేవీ కమెండేషన్ మెడల్‌లను కూడా అందుకున్నారు.





సాంకేతిక సమస్యలే కారణం

నిజానికి ఇది మానవసహిత యాత్రల సన్నద్ధతను పరీక్షించేందుకు బోయింగ్ చేసిన క్రూ ఫ్లైట్ టెస్ట్. షెడ్యూల్ ప్రకారం సునీత, విల్మోర్ వారం పాటు ఐఎస్ఎస్‌లో ఉండి జూన్ 13న బయల్దేరి 14న భూమికి చేరుకోవాలి. కానీ ఐఎస్‌ఎస్‌తో అనుసంధానమయ్యే క్రమంలో హీలియం లీకేజీకి తోడు వ్యోమ నౌకలో మరిన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినట్టు గుర్తించారు. వీటన్నింటినీ సరిచేసే పనిలో నాసా పడింది.

ముందు నుండే సమస్యలు

వాస్తవానికి సునీత మూడో సారి రోదసి యాత్ర ప్రకటించినప్పటి నుండే అడుగడుగునా ఆటంకాలు కొనసాగుతున్నాయి. బోయింగ్ కంపెనీకి చెందిన స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్ వారిద్దరినీ రోదసిలోకి తీసుకెళ్లింది. నిజానికి ఈ ప్రయాణం ప్రారంభంలోనే సాంకేతిక అడ్డంకులు ఎదురయ్యాయి. దీంతో కొంత కాలం వాయిదాపడింది. ఆ తర్వాత లోపాల్ని సవరించిన స్టార్ లైనర్ వారిని జూన్ 5న స్పేస్‌కి పంపించింది. జూన్ 14న రావాల్సిన వారు సాంకేతిక సమస్యల వల్ల జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది. కానీ స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది. ఆ తర్వాత జూలై 6 అన్నారు. అది కూడా దాటి పోయింది. అయితే ఇప్పటి వరకు దీనికి పరిష్కారం దొరకలేదు. సునీత విలియమ్స్ భూమికి తిరిగి వస్తారన్న విషయంపై నాసా స్పష్టత ఇవ్వడంలేదు. అయితే వీరు 2025 ఫిబ్రవరి వచ్చే వరకు తిరిగి భూమికి వచ్చే అవకాశమే లేదనే వార్తలు కూడా వస్తున్నాయి.

ప్రత్యామ్నాయాలు ఉన్నాయి

సునీత, బుచ్ విల్మోర్‌లను వెనుక్కు తీసుకొచ్చేందుకు ప్రత్యామ్నాయాలున్నాయని కొందరు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ ద్వారా, లేదంటే రష్యా సహకారంతో ఆ దేశానికి చెందిన సూయజ్ వ్యోమనౌక ద్వారా వారిని వెనక్కు తీసుకురావచ్చు. నాసా ఆ దిశగా ఆలోచించగలిగితే వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమికి చేరుకునే అవకాశం ఉంది.

\- సలీమ



జిడ్డు మరకలకు చెక్

వంటగదిని శుభ్రంగా ఉంచుకోవడం మహిళలకు పెద్ద టాస్కే. ఎంత శుభ్రంగా ఉంచుకున్నా మళ్లీ అలాగే ఉంటుంది. వంట సమయంలో గోడపై గానీ, స్టౌపై, అలాగే కిచెన్‌లో ఇతర ప్రాంతాలపై నూనె, ఇతర మరకలు అవుతుంటాయి. వెంటనే శుభ్రం చేయకపోతే జిడ్డు మరకలు మరింత పేరుకుపోతాయి. అయితే ఇలాంటి నూనె మరకలతో కూడిన జిడ్డును పోగొట్టేందుకు మహిళలు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా జిడ్డు మరకలు అలాగే ఉంటాయి. చాలా మంది ఇళ్లలో కిచెన్ గోడలపై ఇలాంటి నూనె మరకలు కనిపించడం సహజం. మరకలను సులభంగా పోగొట్టే కొన్ని చిట్కాలను చూద్దాం.



- వంటగది గోడపై నూనె మరకలు ఉంటే ఉప్పు నీటితో కడిగితే మరకలు పోతాయి. కిచెన్ వాల్ మరకలను శుభ్రం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. బేకింగ్ సోడాతో శుభ్రపరచడం వల్ల జిడ్డు మరకలు తొలగిపోతాయి.
- తెల్లటి టూత్‌పేస్ట్‌ను ఉపయోగించి మరకలను తొలగించడం సులభం. టూత్‌పేస్ట్‌ని ఆయిల్ మరకలు ఉన్న ప్రదేశంలో అప్లై చేసి ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత రుద్ది కడిగేస్తే మరకలు పోతాయి.
- నిమ్మ, వెనిగర్ కలపడం ద్వారా మిశ్రమాన్ని తయారు చేయండి. గోరువెచ్చని నీళ్లలో వేసి ఈ నీళ్లతో శుభ్రంగా కడిగేస్తే మరక పోయి మెరుస్తుంది.
- లిక్విడ్ డిష్ వాష్‌ను గోడపై స్ప్రే చేసి గంట పాటు వదిలివేయండి. ఆ తర్వాత గుడ్డపై డిష్ వాష్ వేసి తుడిస్తే మరకలన్నీ పోతాయి.

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ నయవంచన

(మొదటిపేజి తరువాయి)

బోనస్ పథకంలానే.. రుణమాఫీ కూడా బోగస్ అని విమర్శించారు. చారాణ రుణమాఫీకి బారాణా ప్రచారమని తెలిపారు. డిసెంబర్ తొమ్మిదిన ఏకకాలంలో మొత్తం రుణం మాఫీ చేస్తామన్నారనీ, తీరా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటాక, కోటి ఆంక్షలు, శతకోటి షరతులతో లక్షలాది మంది రైతులను నిండా ముంచేశారని పేర్కొన్నారు. రుణమాఫీ తీరుతో 'కాంగ్రెస్ అంటేనే మొండిచెయ్యి'అని మరోసారి రుజువుచేశారని తెలిపారు. ఆ పేరుతో నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, తెలంగాణ రైతులు మాఫ్ చేస్తారని పేర్కొన్నారు. రుణమాఫీ కాని రైతులు శుక్రవారం నుంచి రోడ్డెక్కడం ఖాయమనీ, నిండాముంచిన కాంగ్రెస్‌ను నిలదీయడం తథ్యమని తెలిపారు. సగానికి సగం మంది రైతులను అనర్హులను చేస్తారా?, ఇంతకన్నా దారుణం, దుర్మార్గం ఉంటుందా?అని ప్రశ్నించారు. కుంటిసాకులతో రైతులను రుణమాఫీకి దూరం చేస్తే అన్నదాతలు కాంగ్రెస్‌ను పరిపాలనకు దూరం చేస్తారని హెచ్చరించారు. వర్షాకాలం సగం సీజన్ అయిపోయినా రైతుబంధుకు దిక్కులేదనీ, రైతుభరోసా ఊసేలేదని విమర్శించారు. రైతుబంధు నిధులనే రుణమాఫీకి మళ్లించి రైతులను మభ్యపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కపట నాటకం అన్నదాతలకు అర్థమైపోయిందని తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను రూ.రెండు లక్షల రుణమాఫీ పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ సర్కారును బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతన్నలతో కలిసి ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

పోరాటం, త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

ఆ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహోన్నత వ్యక్తుల పోరాటం, త్యాగాలు, పట్టుదల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర పోరాటం కుల, మత, వర్గాలన్నింటికీ అతీతంగా జాతి యావత్తును ఒక్క తాటిపై నిలిపిందని పేర్కొన్నారు. బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందేలా చేసేందుకు ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని వివరించారు. వారి పోరాటం కారణంగానే అందరం స్వపరిపాలనతో ఆత్మగౌరవంగా జీవిస్తున్నామని తెలిపారు. అలుపెరగని పోరాటంతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వాన్ని అందించిన మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం పొందటమే కాకుండా, ఆ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు.

కుండపోత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో గురువారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 351 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ఒక్క గ్రేటర హైదరాబాద్ ప్రాంతంలోనే 159 ప్రాంతాల్లో వర్షం కురిసింది. అందులో 80 ప్రాంతాల్లో మూడు సెంటీమీటర్లకుపైగా వాన పడింది. సంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే రెండు రోజుల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షంతో పాటు 30 నుంచి 40 కిలోమీటర్ల మేర గాలులు వీచే సూచనలున్నాయి.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

గుమ్మడిదల (సంగారెడ్డి)	9.6 సెంటీమీటర్లు
ముషీరాబాద్ (హైదరాబాద్)	8.75 సెంటీమీటర్లు
అచ్చంపేట (నాగర్‌కర్నూల్)	8.70 సెంటీమీటర్లు
సికింద్రాబాద్ (హైదరాబాద్)	8.53 సెంటీమీటర్లు
సరూర్‌నగర్(రంగారెడ్డి)	8.38 సెంటీమీటర్లు
తాళ్ల బస్తీ (హైదరాబాద్)	8.05 సెంటీమీటర్లు

ప్రజాస్వామ్యమా..నీవెక్కడ?

(మొదటిపేజి తరువాయి)

దేశానికి ప్రతీక. అది ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న అధికారాన్ని చూపుతుంది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలో, ప్రభుత్వమో కాదు. అది ప్రజల హక్కులు, స్వేచ్ఛకు సంబంధించింది. 77 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజల స్వేచ్ఛకు సంకెళ్ల పడలేదా? వాస్తవాలను హుందాగా గుర్తించనప్పుడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అర్థవంతం కావు. మరి వాస్తవాలను గుర్తించేందుకు మోడీ సిద్ధంగా ఉన్నారా? దేశభక్తి అనేది యాంత్రిక ప్రక్రియ కాదు. స్వేచ్ఛ అనేది పౌరులకు ప్రత్యేకమైనదని చెప్పడంలో సందేహమే లేదు. వేరే మతానికి చెందిన బాలికను ప్రేమించిన యువకుడు ఎందుకు భయపడాలి? కొన్ని సమూహాలపై లవ్ జిహాద్ ముద్ర వేసే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు? ఆహార అలవాట్ల ఆధారంగా తనపై దాడి చేస్తారని ఏ పౌరుడైనా ఎందుకు భయపడాలి? మనం ఏ దుస్తులు ధరించాలో ఎవరైనా ఎలా నిర్దేశించగలరు? ఏదైనా ధార్మిక కార్యక్రమానికి నాయకుడు హాజరు కాకపోతే అతనిపై హిందూ వ్యతిరేకి అని ఎలా ముద్ర వేస్తారు? ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడం, విమర్శించడం

రాజద్రోహం అవుతుందా? ఇదేనా మన దేశంలో స్వేచ్ఛ పరిధి?

తనకు మనుగడే కష్టంగా మారుతున్న వేళ ఓ వ్యాపారవేత్త రోజుకు వెయ్యి కోట్ల రూపాయలు ఆర్జిస్తుంటే ఏ పౌరుడైనా ఎందుకు ఆశ్చర్యపడడు? జాతీయ పతాకం చుట్టూ ఆడుతూ, పాడుతూ ఉన్నప్పుడు.... అమాయక రైతుల ప్రాణాలను పొట్టనపెట్టుకున్న వ్యక్తి తండ్రి కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్నాడన్న విషయం గుర్తుకు రాదా? జాతీయ పతాకాన్ని ధరించి దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పే వేళ...నిరసన వ్యక్తం చేసేందుకు రైతులు దేశ రాజధానిలో ప్రవేశించకుండా నిరోధించేందుకు వివిధ రూపాలలో అడ్డంకులు సృష్టించిన సంగతి జ్ఞప్తికి రాదా? రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తనపై పోలీసులు దాడి చేయడాన్ని ఎవరైనా మరచిపోగలరా? అసమ్మతిని అణచివేయడమంటే గాంధీజీ వారసత్వాన్ని అవమానించడమే అవుతుంది. స్వాతంత్ర్య పోరాటం వెనుక పడిన వేదనలు, చేసిన త్యాగాలు నేటి యువ తరానికి తెలియకపోవచ్చు. కానీ సినీనటి, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌట్‌కు సైతం దీని గురించి తెలియకపోవడం సిగ్గుచేటు. కానీ త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తించేందుకు ఆర్ఎస్ఎస్ గట్టిగా అభ్యంతరం తెలిపిన సంగతి వారికి తెలియదు. త్రివర్ణ పతాకం జాతికి గర్వకారణం అయిన తర్వాత కూడా దానిని తిరస్కరించాలని, కాషాయ పతాకాన్ని కొనసాగించాలని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేబీ హెగ్డేవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆయన వారసుడైన ఎంఎస్ గోల్వాల్కర్ సైతం భారతీయ సంస్కృతిని 'భగవత్ ధ్వజం' మాత్రమే ప్రతిబింబిస్తుందని చెప్పారు. చివరికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు ఆర్ఎస్ఎస్ పత్రిక ఆర్గనైజర్ ఇలా రాసింది...త్రివర్ణ పతాకాన్ని హిందువులు గౌరవించవచ్చు లేదా అంగీకరించవచ్చు. మూడు రంగుల జెండా దేశానికి హానికరం. అది పౌరులపై ప్రతికూలమైన మానసిక ప్రభావం చూపుతుంది.... ఆ తర్వాత కూడా గోల్వాల్కర్ తన అక్కసు మానలేదు. త్రివర్ణ పతాకం తిరోగమనానికి చిహ్నమని ఆయన చెప్పారు. ఇప్పుడు త్రివర్ణ పతాకాన్ని ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించనప్పటికీ దానిని తన కార్యాలయాలపై ఎగరేసేందుకు 52 సంవత్సరాలుగా నిరాకరిస్తోంది.

ఆయనవన్నీ విద్వేష ప్రసంగాలే

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల కోసం మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ 173 ప్రసంగాలు చేశారు. వీటిలో 110 ప్రసంగాలు ముస్లిం వ్యతిరేకతతో కూడినవేనని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) బుధవారం తెలిపింది. రాజకీయ వ్యతిరేకతను అణచివేయడానికి, దుష్ప్రచారం ద్వారా మెజారిటీ హిందూ సమాజంలో భయాందోళనలు రేపడానికి ప్రధాని ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని స్పష్టం చేసింది.

అప్పుడు ఈ ఆందోళన ఏమైంది?

బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనారిటీలకు రక్షణ, భద్రత చేకూరుతాయని భావిస్తున్నానని మోడీ ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల ప్రచారం సందర్భంగా దేశంలోని ముస్లింలు, ఇతర మైనారిటీలకు వ్యతిరేకంగా మోడీ తరచూ విద్వేష ప్రసంగాలు చేశారని హెచ్‌ఆర్‌డబ్ల్యూ గుర్తు చేసింది. ఈ నెల ఐదవ తేదీన బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత హిందువులు సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి భద్రతపై మోడీ మాట్లాడారు. కాగా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మోడీ చేసిన విద్వేష ప్రసంగాలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఒక సందర్భంలో ఆయన ముస్లింలను చొరబాటుదారులు అని, అధిక సంతతి కలిగిన సమాజమని అవమానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింలకు హిందువుల ఆస్తులను పంపిణీ చేస్తుందని కూడా ఆరోపించారు.

తీరు మారలేదు

మోడీ తన ఎన్నికల ప్రచారంలో ఎన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా ఎన్నికల కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ గుర్తు చేసింది. మతపరమైన ప్రసంగాలు చేయకుండా పార్టీ స్టార్ క్యాంపెయినర్లను నిలువరించాలని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ రాసిన ఈసీ, మోడీ పేరును మాత్రం ప్రస్తావించలేదని తెలిపింది. దీంతో ఆయన ప్రచారం ఆసాంతం విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలతో సాగాయని చెప్పింది. మోడీ పాలనలో దశాబ్ద కాలం పాటు మైనారిటీలపై వివక్ష, దాడులు కొనసాగినప్పటికీ ప్రధానితో పాటు ఇతర బీజేపీ నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు మానలేదు. దీంతో ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలపై వేధింపులు మరింతగా పెరిగిపోయాయి.

మోడీ హయాంలో పెరిగిన దాడులు

బీజేపీ నేతలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, పౌర-రాజకీయ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ సంప్రదాయాలను తుంగలో తొక్కారని హెచ్‌ఆర్‌డబ్ల్యూ విమర్శించింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశంలోని రచయితలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. దుకాణాలపై యజమానులు తమ పేర్లను ప్రదర్శించాలంటూ కన్వర్ యాత్రకు ముందు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు జారీ చేసిన ఆదేశాలు అగ్నికి ఆజ్యం పోశాయి. గోవధ ఆరోపణల నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లో ఎంపిక చేసుకున్న వ్యక్తుల ఆవాసాలు, దుకాణాలపై దాడులు చేశారు. వాటిని కూల్చివేశారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల దాడులు పెచ్చుమీరిపోయాయని హెచ్‌ఆర్‌డబ్ల్యూ తెలిపింది. మోడీ ప్రభుత్వం తన వివక్షాపూరిత విధానాలకు స్వస్తి చెప్పాలని, మైనారిటీలపై జరుగుతున్న దాడులపై చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆసియా డైరెక్టర్ పియర్సన్ సూచించారు.

ఇజ్రాయిల్‌పై దాడి విషయంలో వెనుకడుగు వుండదు

స్పష్టం చేసిన ఇరాన్ నేత ఖమేని

టెహరాన్ : ఇజ్రాయిల్‌పై దాడి విషయంలో ఎలాంటి తిరోగమనం లేదా రాజీ వుండబోదని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని స్పష్టం చేశారు. హమాస్ రాజకీయ విభాగం చీఫ్ హనియె హత్య నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగిన వేళ ఆయన దీనిపై స్పందిస్తూ, ఒకవేళ అలాంటి తిరోగమన వైఖరి తీసుకుంటే 'దైవం ఆగ్రహిస్తుంది' అని వ్యాఖ్యానించారు. టెహరాన్‌లో అధికార పర్యటనలో వున్న సమయంలో హనియె హత్య చోటు చేసుకుంది. ఇజ్రాయిల్‌పై తిరుగుబాటు ప్రణాళికలను పున:పరిశీలించుకోవాలంటూ ఇరాన్‌పై ఒత్తిళ్లు తీసుకు రావడాన్ని 'శత్రువు సాగిస్తున్న మానసిక యుద్ధం'గా ఖమేనీ అభివర్ణించారు. సైనికపరంగా లేదా రాజకీయంగా లేదా ఆర్థికంగా ఎలాగైనా ఈ విషయంలో వెనుకడుగు వేస్తే దానివల్ల దేవుడికి ఆగ్రహం కలుగుతుందని, తీవ్రమైన శిక్ష విధిస్తారని హెచ్చరించారు. శత్రువుల శక్తి సామర్థ్యాల గురించి అతిశయోక్తితో ప్రచారాలు చేసే ధోరణి దీర్ఘకాలంగా వుందని ఖమేని విమర్శించారు. 1979 ఇస్లామిక్ విప్లవ కాలం నుండి ఇరాన్‌ను దెబ్బతీయడానికి అమెరికా, బ్రిటీష్, ఇజ్రాయిల్‌లు చేసిన ప్రయత్నాలకు సంబంధించిన చారిత్రక ఉదాహరణలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ఈనాటి ఆధిపత్య శక్తుల డిమాండ్లకు తలొగ్గే ప్రభుత్వాలు, తమ దేశ బలం లేదా పరిమాణంతో సంబంధం లేకుండా తమకు గల ప్రజాబలంతో, తమ శత్రువుల నిజమైన శక్తి సామర్థ్యాలను కచ్చితంగా అంచనా వేయగలిగినట్లతే, ఈ ఒత్తిళ్ళను ధిక్కరించగలవు' అని ఖమేని వ్యాఖ్యానించారు.

స్కిల్ యూనివర్సిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

(మొదటిపేజి తరువాయి)

ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మెన్‌గా ఉన్నారు. ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి చైర్‌పర్సన్‌గా కొనసాగాలని కోరారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మత విభజనతో మళ్లీ చీకటి యుగం

(మొదటిపేజి తరువాయి)

ఉంది. శాస్త్రీయ స్పృహ క్షీణించడం మతవాద ధోరణులకు చోటు కల్పిస్తుం ది. ఇది జాతీయ ఐక్యత, సమగ్రతను దెబ్బతీస్తుంది' అని విజయన్ హెచ్చరించారు. అభివృద్ధిలో సమగ్ర దృక్పథం, సహజ వనరులపై అన్ని ప్రాంతాలు, వర్గాలకు సమాన హక్కులను నిర్ధారించాలని విజయన్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ అసమతుల్యత భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అణగదొక్కే ప్రమాదం ఉందని విజయన్ తెలిపారు. తిరువనంతపురం సెంట్రల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర పారామిలటరీ బలగాలు, కేరళ పోలీసులు, తమిళనాడు పోలీసులు, కేరళ ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్, కేరళ ఎక్సైజ్, జైళ్లు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో సహా అనేక విభాగాలకు చెందిన బెటాలియన్లు కవాతు నిర్వహించాయి. అలాగే ఈ వేడకల్లో వివిధ పోలీసు పతకాలను బహుకరించారు.

కోల్‌కతాలో నిరసనల హోరు

న్యూఢిల్లీ : మహిళలకు, వైద్యులకు రక్షణ కల్పించాలని నినదిస్తూ దేశవ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో ఈ నెల 14న రాత్రి కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు సహా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాయి. స్వాతంత్ర దినోత్సవం రోజున కూడా ఈ ఆందోళనలు అనేక చోట్ల చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ నెల 14న అర్థరాత్రి (తెల్లవారితే గురువారం) కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో గుర్తు తెలియని దాదాపు 40 మంది దుండగులు లోపలికి చొరబడి విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ విధ్వంస ఘటన పట్ల ఆ రాష్ట్ర గవర్నరు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన కేసులో 9 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల ఇదే ఆస్పత్రిలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ హత్యాచారంపై దేశవ్యాప్తంగా ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మహిళ స్వేచ్ఛగా విధులు కూడా చేయలేని దుస్థితిలో ఉంటే ఇక స్వతంత్ర భారతావనికి అర్థమేంటని నిరసనకారులు ప్రశ్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది విధులను బహిష్కరించి, నిరసనలు, ఆందోళనలకు దిగారు. బుధవారం అర్థరాత్రి కోల్‌కతాలో వందకు పైగా ప్రాంతాల్లో ప్రదర్శనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు కోల్‌కతా నగర వీధుల్లో బుధవారం అర్థరాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 'రీ క్లెయిమ్ ది నైట్', 'మాకు న్యాయం కావాలి', రేపిస్టును ఉరి తీయండి, మహిళలను రక్షించండి అన్న నినాదాలతో ఆ ప్రాంతాలన్నీ మార్మోగాయి. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని, తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనేక ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ వారంలో అన్ని వైద్య సేవలు నిలిచిపోయాయి. బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేపట్టారు. మహిళ భద్రత కోసం చట్టాన్ని రూపొందించడంలో ఇబ్బంది ఏమిటని దేశవ్యాప్తంగా డాక్టర్లు ప్రశ్నిస్తున్నారని ఐఎంఎ జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్‌కి చెందిన ధ్రువ్ చరణ్ వ్యాఖ్యానించారు. అన్ని డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 'ఇదేమీ ఒక్క రాత్రికి సంబంధించిన విషయం కాదు. ప్రతి రాత్రి మహిళలకు స్వేచ్ఛ వుండాలి. అవసరమైతే బయటకు వెళ్లగలిగేలా వుండాలి. ఒకవేళ సాయంత్రం తమ కుమార్తె ఇంటికి రావడం ఆలస్యమైతే సురక్షితంగా వస్తుందా లేదా అనే ఆందోళన ఆడపిల్లల తల్లిదండ్రులకు భవిష్యత్తులో వుండకూడదని మరో డాక్టర్ షాలిని దత్తా వ్యాఖ్యానించారు.

వినయ విధేయ మీడియా

● హిండెన్‌బర్గ్ ఆరోపణలకు కానరాని ప్రాధాన్యత ● మేమింతే అంటున్న బడా పత్రికలు



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఏదో అదృష్టం కలిసొస్తోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిసిన మరునాడే హిండెన్‌బర్గ్ బాంబు పేల్చింది. దానికి ఓ రెండు రోజుల ముందు హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదిక వచ్చి ఉంటే పార్లమెంట్ ఉభయసభల్లో ప్రకంపనలు ఎలా ఉండేవో ఊహించుకోండి. ప్రతిపక్ష సభ్యుల్లో ఎవరైనా అదానీ పేరు ప్రస్తావించి ఉంటే ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యేవి. అదానీ గ్రూప్ కంపెనీలపై హిండెన్‌బర్గ్ గత సంవత్సరం జనవరిలో తొలి నివేదికను బహిర్గతం చేసిన సంగతి తెలిసిందే. ఆ నివేదికలో వచ్చిన సంచలన ఆరోపణలు దెబ్బకు స్టాక్ మార్కెట్ విలవిలలాడింది. అదానీ గ్రూప్ 150 బిలియన్ డాలర్లు నష్టపోయింది. హిండెన్‌బర్గ్ నివేదికలో వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని సెబీని సుప్రీంకోర్టు కోరింది. అది జరిగి సంవత్సరం దాటిపోయినా నేటి వరకూ దర్యాప్తు పూర్తి కాలేదు. ఈ సంవత్సరం మార్చి నాటికి దర్యాప్తు పూర్తి చేయాలని అత్యున్నత న్యాయస్థానం గడువు విధించినప్పటికీ సెబీలో చలనం లేదు.



ఈ నేపథ్యంలోనే హిండెన్‌బర్గ్ తాజా నివేదికను చూడాల్సి ఉంటుంది. సెబీ ప్రస్తుత ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై అది అనేక తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. అదానీ వ్యవహారాలపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తులో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉండే అవకాశం ఉన్నదని వేలెత్తి చూపింది. హిండెన్‌బర్గ్ తాజా నివేదిపై పరిశోధన జరిపేందుకు దేశంలోని మీడియా సంస్థలు కొంత సమయాన్ని, కొంత డబ్బును ఖర్చు చేసి ఉండాల్సింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో వాస్తవం ఉన్నదా లేదా అనేది నిగ్గు తేల్చి ఉండాల్సింది.

పత్రికల తీరు ఇంతే

కానీ దురదృష్టవశాత్తూ వ్యాపార పత్రికలు సహా అగ్ర పత్రికలు ఆ దిశగా అడుగులు వేసినట్లు కన్పించదు. కేవలం హిండెన్‌బర్గ్ ఆరోపణలను ప్రచురించి ఊరుకున్నాయి. అది కూడా కొన్ని పత్రికలు మొదటి పేజీలో వార్తను అందించగా మరికొన్ని లోపలి పేజీలకే దానిని పరిమితం చేశాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, టెలిగ్రాఫ్ పత్రికలు మాత్రం మొదటి పేజీలో వార్తను ప్రముఖంగా ప్రచురించాయి. ది హిందూ, హిందూస్తాన్ టైమ్స్ పత్రికలు ఆ వార్తకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. లోపలి పేజీల్లో ప్రచురించి మమ అనిపించాయి. ఆ తర్వాత కూడా నివేదికపై ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక తన మొదటి పేజీలో వరుసగా కథనాలు ఇచ్చింది. కొన్ని బిజినెస్ పత్రికలు కూడా అలాగే చేశాయి.

హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త ఇచ్చిన వివరణకు మాత్రం మీడియా విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ప్రభుత్వ స్పందనను అందించింది. అది సెబీ ప్రకటనకు డిటో గా ఉంది తప్ప అందులో వేరే ఏమీ లేదు. సెబీ, ప్రభుత్వ ప్రకటనలను కార్పొరేట్ మీడియా యథాతథంగా ప్రచురించిందే తప్ప ప్రశ్నలు ఏవీ లేవనెత్తలేదు. కొన్ని పత్రికలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేశాయి. అదానీ వ్యవహారంపై సెబీ కాకుండా మరో సంస్థ విచారణ జరపాలని హిందూస్తాన్ టైమ్స్, మింట్ తమ సంపాదకీయాలలో సూచించాయి. అయితే ఛైర్‌పర్సన్ రాజీనామా చేయాలని అవి కోరలేదు. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మాత్రం భిన్నంగా స్పందించింది. అదానీ గ్రూప్‌పై విచారణను సుప్రీంకోర్టు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయాలని, అది తన నివేదికను ఇచ్చే వరకూ సెబీ చీఫ్ తన నిర్ణయాన్ని తానే నిరూపించుకోవాలని సూచించింది. సెబీ ఛైర్‌పర్సన్ తన పదవికి రాజీనామా చేయాలని ది హిందూ పత్రిక సంపాదకీయం కోరింది. మరికొన్ని పత్రికలు అధికార, ప్రతిపక్షాల అభిప్రాయాలను పొరలుకుట వేశాయి.

1992లో స్టాక్ మార్కెట్‌లో జరిగిన కుంభకోణాన్ని వెలికితీసిన సుచేతా దలాల్ అనే పాత్రికేయురాలు మాత్రం సెబీ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. స్క్రోల్, వైర్ పోర్టల్స్ కూడా సెబీ ఛైర్‌పర్సన్ వివరణలోని వాస్తవికతను తెలుసుకునే ప్రయత్నం చేశాయి.


అవంత గ్రూప్ సంస్థలకు చెందిన రూ. 678.48 కోట్లు జప్తు

న్యూఢిల్లీ : అవంత గ్రూప్‌లోని వివిధ సంస్థలకు చెందిన దాదాపు 678.48 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ తాత్కాలికంగా అటాచ్ చేసింది. మనీలాండరింగ్ చట్టం కింద అటాచ్ చేసిన ఆస్తుల్లో హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లో భూమి రూపంలో ఉన్నాయి. ఈ సంస్థలకు చెందిన ఆస్తులు, అప్పులు గురించి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఈబీఐ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వంటి మార్కెట్ నియంత్రణ సంస్థలకు తప్పుడు సమాచారం ఇచ్చారనే ఆరోపణలతో సీబీఐ కేసు నమోదు చేసింది. ఎస్‌బీఐ ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదయింది. సీబీఐ నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ విచారణ ప్రారంభించింది. గతంలో కూడా 14.43 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. ఈ ఏడాది జనవరిలో మాధవ్ ఆచార్య అనే కంపెనీకి కీలక



ఉద్యోగిని అరెస్టు చేశారు. మరికొంత మంది ఉద్యోగులపై విచారణ జరుపుతోంది. వివిధ బ్యాంకుల నుంచి రూ. 1,307.06 కోట్ల రుణాలను పొందిన సంస్థలను వాటిని అవంతా గ్రూప్‌కు మళ్లించారని ఈడీ ఆరోపించింది.

స్టార్ ఆటగాళ్లతో దులీప్ ట్రోఫీ కళ కళ



● కొత్త ఫార్మాట్‌లో నిర్వహణకు బీసీసీఐ సిద్ధం

ముంబయి : దేశవాళీ క్రికెట్‌లో ఒకప్పటి దులీప్ ట్రోఫీని టీమిండియా స్టార్ ఆటగాళ్లంతా బరిలోకి దిగుతున్నారు. సెప్టెంబరు 5 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్‌లో విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అశ్విన్‌లకు మినహాయింపు లభించింది. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ సహా ప్రధాన ఆటగాళ్లందరూ బరిలోకి దిగనున్నారు.

కొత్త ఫార్మాట్‌లో...

1961లో మొదలైన దులీప్ ట్రోఫీ ఇంతకుముందు ఆరుజట్లతో జోనల్ ఫార్మాట్‌లో జరిగేది. అయితే, 2024 ఎడిషన్ నుంచి జోనల్ ఫార్మాట్‌కు స్వస్తి పలకాలని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బీసీసీఐ) నిర్ణయించింది. ఈసారి నాలుగు జట్లతో దులీప్ ట్రోఫీని నిర్వహించనుంది. నాకౌట్ మ్యాచ్‌లు లేకుండా రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించనుంది. ప్రతి జట్టు మిగిలిన అన్ని జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. అన్ని మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు విజేతగా నిలుస్తుంది. ఒక్కో మ్యాచ్ నాలుగు రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబరు 19(చెన్నై), 27(కాన్పూర్)న బంగ్లాదేశ్‌తో ప్రారంభమయ్యే రెండు టెస్టులకు దులీప్ ట్రోఫీలో ప్రదర్శన ఆధారంగానే జట్టును ఎంపిక చేస్తామని బీసీసీఐ ప్రకటించింది.

షెడ్యూల్...

సెప్టెంబరు 5 : టీమ్-ఎ x టీమ్-బి (చిన్నస్వామి స్టేడియం, బెంగళూరు)
టీమ్-సి x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
సెప్టెంబరు 12 : టీమ్-ఎ x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
టీమ్-బి x టీమ్-సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
సెప్టెంబరు 19 : టీమ్-బి x టీమ్-డి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'బి', అనంతపురం)
టీమ్-ఎ x టీమ్-సి (రూరల్ డెవలప్‌మెంట్ స్టేడియం 'ఎ', అనంతపురం)
(గమనిక: మ్యాచ్‌లన్నీ ఉ.9.30గం॥లకు ప్రారంభమౌతాయి)

పారిస్ పారా ఒలింపిక్స్‌కు అర్షద్, నారాయణ


పారిస్ : ఈనెల 28నుంచి పారిస్ వేదికగా జరిగే పారా ఒలింపిక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అర్షద్ షేక్, కె. నారాయణ ప్రాతినిధ్యం వహించనున్నారు. అథ్లెటిక్స్ విభాగంలోని



సైక్లింగ్‌లో అర్షద్ షేక్ బరిలోకి దిగుతుండగా.. రోయింగ్‌లో కె. నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియా రోడ్ పారా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ ఎలైట్ వ్యక్తిగత ట్రయల్ సి-2లో రజత పతకం సాధించి అర్షద్ పారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. అంతకుముందు ఆసియా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ సి-2 కేటగిరీ 15కి.మీ. స్క్రాచ్ ఫైనల్లో స్వర్ణం కూడా సాధించాడు. అర్షద్ జమ్ము కాశ్మీర్‌లో మందుపాతర పేలుడు కారణంగా భారత ఆర్మీలో ఉన్న నారాయణ తన ఎడమకాలు మోకాలి క్రింది భాగాన్ని కోల్పోయాడు. ఇక నారాయణ 2022 హాంగ్జౌ వేదికగా జరిగిన పారా ఆసియా క్రీడల్లో పిఆర్-3 మిక్స్‌డ్ డబుల్స్ స్కల్స్‌లో రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యాడు. పారాలింపిక్స్ పారిస్ వేదికగా ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరగనున్నాయి.

రియల్ మాడ్రిడ్‌కు తొలి టైటిల్

మాంచెస్టర్ : ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు కిలియన్ ఎంబాప్పే ప్రాతినిధ్యం వహించిన రియల్ మాడ్రిడ్ క్లబ్ తొలి టైటిల్ సాధించింది. బుధవారం జరిగిన యూఈఎఫ్ఏ సూపర్ కప్ ఫైనల్లో రియల్ మాడ్రిడ్ క్లబ్ 2-0గోల్స్ తేడాతో అట్లాంటాపై విజయం సాధించింది. దాంతో ఎంబాప్పే.. 'అది



నిజంగా గొప్ప రాత్రి. నాకైతే చాలా గొప్ప క్షణం. అన్నిటికంటే ముఖ్యమైన మాడ్రిడ్ తరఫున మేము టైటిల్ గెలిచాం. నాకు చాలా సంతోషంగా ఉంది. మ్యాచ్‌లో నేను గోల్ కొట్టడం ఇంకా ఆనందాన్నిచ్చింది. నా టాలెంట్ ప్రదర్శించడానికి ఇది చాలా ప్రధానం. ఏది ఏమైనా ఈ జట్టుతో ఆడటం చాలా బాగుంది. జట్టుగా మరింత పరిణతి చెందడం ఎంతో ఇంపార్టెంట్. ఎందుకంటే జట్టుగానే మేము గెలిచాం' అని ఎంబాప్పే తెలిపాడు. ప్రపంచ ఫుట్‌బాల్‌లో సంచలనంగా మారిన ఎంబాప్పే 2007లో మొనాకో క్లబ్ నుంచి పారిస్ సెయింట్ జర్మన్ చేరాడు. అప్పటి నుంచి ఏడేండ్ల పాటు ఆ క్లబ్‌కు ఆడాడు. పిఎస్‌జి తరఫున 306 మ్యాచ్‌లు ఆడిన ఎంబాప్పే 255గోల్స్ కొట్టడమే కాకుండా 108గోల్స్ చేయడంలో సహచరులకు సహాయం చేశాడు. కొత్త సీజన్‌కు ముందు పిఎస్‌జితో ఏడేళ్ల బంధానికి ఎంబాప్పే బై బై చెప్పేశాడు.


'మిస్టర్ బచ్చన్'లో రవితేజ

ఆ మ్యాజిక్ ఏమైంది?


'డబుల్ ఇస్మార్ట్'లో రామ్


పూరి జగన్నాథ్


హరీష్ శంకర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రేజీ కాంబినేషన్‌లో రూపొందిన 'మిస్టర్ బచ్చన్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చాయి. క్రేజీ కాంబోలో ఈ సినిమాలు రూపొందడంతో సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. 'షాక్', 'మిరపకాయ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత రవితేజ, హరీష్ శంకర్ కలయికలో తెరకెక్కిన చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఇది బాలీవుడ్‌లో అజయ్‌దేవగన్ నటించిన 'రైడ్' చిత్రానికి రీమేక్‌గా రూపొందింది. రీమేక్‌లను హిట్ సినిమాలుగా మలచడంలో దర్శకుడు హరీష్‌శంకర్ దిట్ట. దీనికి 'గబ్బర్‌సింగ్', 'గద్దలకొండ గణేష్' చిత్ర విజయాలే ప్రత్యక్ష ఉదాహరణ. అయితే ఒరిజినల్ 'రైడ్' చిత్రంలోని లైన్ మాత్రమే తీసుకుని దర్శకుడు హరీష్‌శంకర్ తనదైన శైలిలో ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. నిజాయితీగల ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌గా రవితేజ తన మార్క్ యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసినప్పటికీ, కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అందాలు, హరీష్‌శంకర్ శైలి డైలాగ్స్, కళ్లు చెదిరే విజువల్స్, రిచ్ నిర్మాణాత్మక విలువలు, వినసొంపైన సంగీతం.. ఉన్నప్పటికీ కథలో బలమైన కంటెంట్ లేకపోవడం మైనస్ పాయింట్‌గా మారింది. మాతృకలోని ఆత్మ మిస్ కావడంతోపాటు 'పేలవంగా' 'పేర్చుకుంటూ' పోయిన సన్నివేశాలతో సినిమా అందర్నీ నిరాశపర్చింది. ఇక 'డబుల్ ఇస్మార్ట్' విషయంలోనూ ఇదే పంథా నడిచింది.

రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా విశేష ప్రేక్షకాదరణతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీనికి సీక్వెల్‌గా ఇదే కాంబోలో 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. అయితే ఈ సినిమా కూడా కథ విషయంలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. దీనికి కారణం ఒకటే..బలమైన కంటెంట్ లేకపోవడమే. 'ఇస్మార్ట్‌శంకర్'లో రామ్ నట విశ్వరూపాన్ని చూశాం. ఇందులోనూ ఆయన పాత్ర తీరుతెన్నులు అదే స్థాయిలో ఉన్నాయి. రామ్ తన నటనతో మరోమారు స్క్రీన్‌పై మ్యాజిక్ చేశాడు. ఇక ఇందులోనూ నాయిక కావ్యాథాపర్ అందాలు, పూరి మార్క్ డైలాగులు, సాంకేతిక నిపుణుల పని తీరు బాగున్నప్పటికీ కథలోని లోపం కారణంగా రంజింపజేయ లేకపోయింది. 'మిస్టర్ బచ్చన్', 'డబుల్ ఇస్మార్ట్' ఈ రెండు సినిమాల విషయంలో ఉన్న కామన్ పాయింట్ ఒకటే.. 'పేలవమైన కథ, కథనాలు'.

ఈ విషయంలో దర్శకులు పూరి జగన్నాథ్, హరీష్‌శంకర్ కథలపై పూర్తి కసరత్తు చేయకుండా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో సినిమాలను చేశారని ఫలితం తేల్చి చెప్పింది. దీంతో వీరి గత సినిమాల్లో కనిపించిన హిట్ మ్యాజిక్ వీటిల్లో అసలు కనిపించకుండా పోవడంతో అటు దర్శక, హీరోల అభిమానులకు, ఇటు ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.

- రెడ్డి హనుమంతరావు

నవచిత్రం

జీరోగా విజయ్ రాజా



శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా హీరోగా లక్ష్మీనారాయణ.సి దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామా రూపొందుతోంది. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాని విలా సినిమాస్ బ్యానర్ పై ఆర్.లక్ష్మణ్ రావు, ఆర్.శ్రీను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి 'జీరో' అనే ఆసక్తికర టైటిల్‌ని ఖరారు చేసిన మేకర్స్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. నటుడు, రచయిత తనికెళ్ల భరణి ఈ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'జీరో గ్లింప్స్ చూశాను. చాలా బావుంది. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ చాలా ఎమోషనల్‌గా తీశారు. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా నిర్మించారు' అని అన్నారు. 'జీరో గ్లింప్స్ నాకు చాలా నచ్చింది. సాయి కార్తిక్ చాలా మంచి పాటలు ఇచ్చారు. సినిమా చాలా బాగా వచ్చింది' అని శివాజీ రాజా చెప్పారు. హీరో విజయ్ రాజా మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం అందరం చాలా కష్టపడ్డాం' అని చెప్పారు. 'మన స్పోర్ట్స్‌లో ఉండే పాజిటివ్, నెగిటివ్‌ని బేస్ చేసుకుని ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమాని తీశాం' అని డైరెక్టర్ లక్ష్మీనారాయణ చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఇది మా ప్రొడక్షన్ నెంబర్ 2. ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉంది' అని తెలిపారు.

దేశభక్తి నేపథ్యంలో

జై జవాన్



సంతోష్ కల్వచెర్ల, పావని రామిశెట్టి జంటగా, తనికెళ్ల భరణి, సత్య ప్రకాష్, నాగినీడు, విజయ రంగరాజు, అప్పాజీ అంబరీష్, బిహెచ్ఇఎల్ ప్రసాద్, బలగం సంజయ్, బాల పరసార్, సంజన చౌదరి ముఖ్యతారలుగా రూపొందిన ఇండిపెండెంట్ ఫిల్మ్ 'జై జవాన్'. నాగబాబు పోటు దర్శకత్వంలో కేఎస్ క్రియేషన్స్ పతాకంపై ఈశ్వరీ కుమారి సమర్పణలో సందిరెడ్డి శ్రీనివాసరావు, పోసం మధుసూదన్ రెడ్డి, పోటు వెంకటేశ్వర్లు ఈ చిత్రాన్ని నిర్మించారు.

దేశభక్తి నేపథ్యంలో దేశ సరిహద్దుల రక్షణగా నిలుస్తున్న సైనికుడి గొప్పదనాన్ని తెలియజేసే కథాంశంతో రూపొందిన ఈ చిత్రం కాన్సెప్ట్ నచ్చి, ఈ చిత్ర ట్రైలర్‌ను ఇండిపెండెన్స్ డే సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, 'దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో సైనికుడి గొప్పతనం గురించి తెలియజేశాం. సంతోష్ కల్వచెర్ల హీరోగా చక్కని ప్రతిభను కనపరిచాడు' అని చెప్పారు.


వెంకట సాయి గుండ

సైకలాజికల్ హర్రర్ థ్రిల్లర్

వెంకట సాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం 'ది డిజర్వింగ్'. ఈ చిత్రం నుంచి అధికారిక పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రం ముఖ్యంగా విస్తరణంలో జరిగే పరిస్థితులు, గృహహింస, సైకలాజికల్ సమస్యల వంటి సమాజ సమస్యలపై విస్తృతంగా తెరకెక్కించిన సైకలాజికల్ హర్రర్ థ్రిల్లర్. కేవలం థ్రిల్లర్ మాత్రమే కాకుండా, మంచి సందేశాన్ని కలిగి ఉంది. ఈ చిత్రంలో లీడ్ రోల్ మూగవాడు కావడం ప్రత్యేక అంశం. దీంతో చిత్ర కథ, కథనం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది.

ఈ చిత్రం ఇప్పటికే ఫ్రాన్స్, టొరంటో, స్వీడన్, నేపాల్, లండన్, నైజీరియా, బెర్లిన్, స్పెయిన్, న్యూయార్క్, కేన్స్, రోమ్ వంటి దేశాల్లో అనేక అవార్డులను గెలుచుకుని అంతర్జాతీయ గుర్తింపును పొందింది. ఈ చిత్రంలో నటించిన వెంకట్ సాయి గుండ నటనకు మంచి ప్రశంసలతోపాటు అంతర్జాతీయ వేదికలపై అనేక బెస్ట్ యాక్టర్ అవార్డులను అందుకున్నారు. ఈ చిత్రం 14వ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని పొందింది. వెంకట్ సాయి గుండకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. కరీంనగర్ నుంచి హాలీవుడ్ స్థాయికి ఆయన ఎదగటం అభినందనీయం. ఆయన ఆలోచనలకు మద్దతు ఇస్తూ ఆయన స్నేహితులు విష్ణు కుమార్ కోటపల్లి, తిరుమలేశ్ గుండ్లత్ సహకారంతో ఈ హాలీవుడ్ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

బాలకార్మిక వ్యవస్థపై బ్రహ్మాస్త్రం..

శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్'. భీమగాని సుధాకర్ గౌడ్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్ర ట్రైలర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఫిల్మ్ ఛాంబర్‌లో రిలీజ్ చేశారు. ఈ వేడుకకు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, నిర్మాతల మండలి సెక్రెటరీ ప్రసన్న కుమార్, నిర్మాత దామోదర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ చిత్ర ట్రైలర్‌ను ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ విడుదల చేశారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, గంజాయి మాఫియాకు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు బలి కాకుండా, విద్యార్థి దశ నుండే ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొంది దేశ రక్షణలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలనేది ఈ చిత్ర కథ లక్ష్యం. ఈ చిత్రాన్ని సారథి స్టూడియో సహకారంతో పూర్తి చేశారు. సమ్మెట గాంధీ, మాఫియా డాన్‌గా సత్య ఎర్ర నటించిన ఈ చిత్రానికి కెమెరా - సామల భాస్కర్, సంగీతం - వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్ - నందమూరి హరి.


భీమగాని సుధాకర్ గౌడ్

అందరికీ కనెక్ట్ అయ్యే కథ


బండి సరోజ్ కుమార్, సందీప్ కిషన్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పరాక్రమం'. శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికెట్ పొంది, ఈ నెల 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ట్రైలర్ రిలీజ్ లాంచ్ వేడుకలో హీరో సందీప్ కిషన్, నిర్మాత ఎస్‌కెఎన్ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ, 'ప్రతి కాసుకు మ్యాగ్జిమమ్ కనెక్ట్ అయ్యే సినిమా. పోస్టర్‌లో మీకు సత్తి బాబు, లోవరాజు అనే రెండు క్యారెక్టర్స్ కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరిలో సత్తి బాబు ఉంటాడు, లోవరాజు ఉంటాడు. సత్తిబాబు నుంచి లోవరాజుగా జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమా. మిమ్మల్ని మీరు తెరపై చూసుకున్నట్టు ఈ సినిమా ఉంటుంది. నేను అభిమానించే చిరంజీవి పుట్టినరోజున ఈ సినిమాని రిలీజ్ చేయటం ఆనందంగా ఉంది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462. Printed and Published by Nandayala Narsimha Reddy